Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 66 Issue No :66 | బుధవారం Wednesday | ఫిబ్రవరి 4, 2026 4 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## అపవిత్రం..అధర్మం..

# అనాలోచితం..






(రామమోహన్ రెడ్డి)

**దేవుళ్ళకే తప్పడం లేదు దిక్కుమాలిన తిప్పలు**

- రాజకీయాల కోసం రోడ్డున పడుతున్న వైనం
- పేరుకే ప్రజా సేవ చేసేదంత పనికిరాని సేవే
- నీతి నిజాయితీ లేని రాజకీయాలెందుకో
- నిబద్ధత లేని నేతలతో నేడు ఒరిగేదేమిటి
- నేతల కూతలు నిస్సిగ్గుగా ఉంటుంటే
- న్యాయమన్నది నేతల నేతి మాటలకే పరిమితమవుతుంటే
- అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కుతుంటే
- అప్రజాస్వామిక విధానాలే అజెండాగా అవుతుంటే
- అణగారిన వర్గాల అభ్యున్నతికి అడుగులు పడేదెలా
- అంతా అవినీతి పరులే అయితే ఇక ఆటవిక రాజ్యం కాదా
- నీతి లేని నేతలతో నయా ప్రపంచంలో ప్రజలు ఉండాలా
- ఎవరి కోసం ఈ నీతి మాలిన పనులు
- ప్రజలెన్నుకున్నది ఇందుకేనా
- ప్రజాస్వామ్య మంటే ఇదేన
- ఓ ప్రజాప్రతినిధి ఇదేనా ప్రజలకు మీరిచ్చేది...!

2 లో..

అపవిత్రత అంటే సాధారణంగా శారీరక, ఆచార లేదా నైతికపరమైన అశుద్ధత . ఇది పవిత్రతను కోల్పోవడం, అగౌరవపరచడం లేదా దేవుని పట్ల లేదా ఇతరుల పట్ల పాపం చేయడం . ధార్మిక గ్రంథాలలో ఇది తరచుగా ఆధ్యాత్మిక అశుద్ధతను, పాపపు ప్రవర్తనను తెలియజేస్తుంది. మనసులో చెడు ఆలోచనలు, జారత్వం, వ్యభిచారం, విగ్రహారాధన మరియు ఈర్ష్య వంటి వాటిని అపవిత్రతగా పరిగణిస్తారు.అపవిత్రత అంటే దేనినైనా దాని పవిత్ర స్వభావాన్ని కోల్పోయే చర్య , లేదా ఒక సమూహం లేదా వ్యక్తి పవిత్రమైనదిగా లేదా పవిత్రమైనదిగా భావించే దానిని అగౌరవంగా, ధిక్కారంగా లేదా విధ్వంసకరంగా ప్రవర్తించడం.

అధర్మం అంటే ధర్మానికి అంటే న్యాయం, నైతికత, సత్యంకు విరుద్ధమైన ప్రవర్తన, అన్యాయం, పాపం, లేదా చెడు మార్గం. ఇది సామాజిక, నైతిక విలువల పతనానికి, ఇతరులకు హాని కలిగించే పనులకు అంటే హింస, మోసం, దోపిడ

దారితీస్తుంది. సనాతన ధర్మానికి, వేద నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించడమే అధర్మమంటారు ఆధ్యాత్మిక వేత్తలు. "అనాలోచితంగా" అంటే ముందస్తు ప్రణాళిక, ఉద్దేశ్యం లేదా ఆలోచన లేకుండా, అనుకోకుండా,



## ఆంధ్రప్రదేశ్లో రాజకీయ మంటలు...

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి
(ముత్యాల పవన్ కుమార్)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వ్యక్తిగత విమర్శలు, అసభ్య వ్యాఖ్యలు, ఆపై పార్టీ నేతల ఇళ్లపై దాడుల వరకు పరిస్థితి వెళ్లడం రాష్ట్రంలో రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చింది.ఈ పరిణామాల నడుమ మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడి ఘటనపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేయడం ఈ వ్యవహారాన్ని మరింత గంభీరంగా మార్చింది. హింస, రాజకీయ ఆరోపణలు మాత్రమే కాదు... శాంతిభద్రతల నిర్వహణలో పోలీసుల పాత్రపై కూడా ఇప్పుడు ప్రశ్నలు మొదలయ్యాయి.

⏭ వివరాలు 2లో..

## అధిక ధరలకు మద్యం విక్రయాలు తగవు

» ఉప ముఖ్యమంత్రి పవన్



ప్రజా భూమి ప్రతినిధి, అమరావతి : అధిక ధరలకు మద్యం విక్రయిం చడం నిబంధనలకు విరుద్ధమని ఉప ముఖ్యమంత్రి కె పవన్‌కల్యాణ్ తెలిపారు. కాకినాడ జిల్లాతోపాలు రాష్ట్రం నలుమూలల నుంచి మద్యం దుకాణాల్లో ఎంఆర్‌పి కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నా యని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తోందని తెలిపారు. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు.

2 పేజీలో..

## ప్రధాని మోడీ రాజీపడ్డారు

» లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విషయంపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన అమెరికాతో రాజీపడ్డారని, అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ద్వారా దేశాన్ని అమ్మేస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'మోడీ గారు కంగారుపడ్డారు. గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన (అమెరికా - భారతదేశం) వాణిజ్య ఒప్పందంపై నరేంద్ర మోడీ నిన్న రాత్రే సంతకం చేశారు. ఈ ఒప్పందం గురించి ఆయనపై తీవ్ర ఒత్తిడి ఉంది.




- మిగతా 2లో..

» పంచాయతీ అధికారుల 'నిశ్శబ్ద' మరణమృదంగం

## గ్రామ సేవకుడా..? లేక వెట్టిచాకిరీ బానిసనా..?

ప్రజాభూమి ప్రత్యేక కథనం
- తురక.అమర్నాథ్ - తిరుపతి

నేటి పరిపాలనా వ్యవస్థలో 'గ్రామ స్వరాజ్యం' అనే మాట వినిపించడానికి బాగుంటుంది కానీ ఆ స్వరాజ్యాన్ని భుజాల మీద మోస్తున్న పంచాయతీ అభివృద్ధి అధికారులు పి.డిఓ, కార్యదర్శుల పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా మారింది. ఇటీవల ప్రకాశం జిల్లాలో పన్నుల వసూలు సాకుతో జరిగిన "సస్పెన్షన్" ఉదంతం కేవలం ఒక అధికారి పై జరిగిన చర్య కాదు, అది క్షేత్ర స్థాయిలో రక్తం ధారపోస్తున్న వేలాది మంది అధికారుల ఆత్మగౌరవం పై జరిగిన దాడి.

**చట్టాన్ని హేళన చేస్తున్న ఉన్నతాధికారుల అత్యుత్సాహం**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 61 ప్రకారం.. ఇంటి పన్నును ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో విధిస్తారు. చట్టబద్ధంగా యజమానికి పన్ను చెల్లించడానికి ఏప్రిల్ 30 వరకు సమయం ఉంటుంది. కానీ ఉన్నతాధికారులు తమ ర్యాంకులు పెంచుకోవడానికి ప్రభుత్వం ముందు తాము గొప్పగా కనబడటానికి చట్టంలోని గడువులను తుంగలో తొక్కుతున్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లోనే వంద శాతం వసూళ్లు కావాలని హుకుం జారీ చేయడం అధికారుల 'అధికార దర్పానికి' పరాకాష్ట.

2 పేజీలో..




## తిరుమల శ్రీవారి భక్తులకు మరింత వేగంగా స్వామివారి దర్శనం

**తగ్గనున్న వెయిటింగ్..**

» శ్రీవారి భక్తులకు టీటీడీ మరో శుభవార్త అందించింది



అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : కలియుగ దైవము వెంకటేశ్వర స్వామివారి దర్శనం భక్తులకు వేగంగా జరిగేం దుకు అనేక చర్యలు టీటీడీ చేపడుతోంది. ఇందులో భాగంగా అత్యాధునిక ఏఐ టెక్నాలజీని మరింతగా ఉపయోగిం చుకునేందుకు సిద్ధమవు తోంది.తిరుమలలో అన్నీ చోట్ల ఈ ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేసి దర్శనం వేగంగా జరిగేలా చేయనున్నారు.ఏఐ టెక్నాలజీతో నడిచే ఈ ఫేష్ రికగ్నేషన్ సీసీ కెమెరాల ద్వారా భక్తుల రద్దీని అధికారులు ఎప్పటికప్పుడు వేగంగా అంచనా వేయవచ్చు. భక్తుల రద్దీ ఎక్కడ ఎలా ఉందనే విషయాన్ని తెలుసుకోవడం వల్ల వేగంగా శ్రీవారి దర్శనం వేగంగా జరిగేలా ఏర్పాట్లు చేయనున్నారు.

2 పేజీలో..

ప్రజాభూమి
బుధవారం, ఫిబ్రవరి 4, 2026


# సంపాదకీయం

## ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరైన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

# అపవిత్రం..అధర్మం..అనాలోచితం..

లేదా తెలియకుండా జరిగే పని అని అర్థం. ఇలా చెప్పు కుంటూ పోతే ఈ రాష్ట్రంలో నే కాదు ఇరుగు పొరుగు రాష్ట్రాలలో అపవిత్రమైన, అధర్మమైన,అనాలోచిత నిర్ణయాలు ,అసంబద్ధ నిర్ణయాలు,
ఆధిపత్య పోకడపు నిర్ణయాలు ఇలా ఒకటి కాదు రెండు కాదు ప్రతినిత్యం, అనునిత్యం అదే మార్గంలో ఉన్నాయి నేటి రాజకీయ పార్టీలు. అందువల్లనే ఒకప్పుడు ప్రజలకే కష్టాలు అనుకుంటే ఆ ప్రజలను సృష్టించిన సృష్టికర్త లకు, అనుక్షణం అందరిని కాపాడతాడు అని నమ్మిన దేవుళ్ళకు కూడా అప్రతిష్ఠ పాలు చేస్తున్నారు నేటి నీతిలేని నేతలు.ఇది ప్రత్యేకంగా ఒక నేతనో ఒక పార్టీకి అపాదించడం కూడా నేటి పరిస్థితులలో అంత సమంజసం కాదనేది మెజార్టీ ప్రజల అభిప్రాయం. కారణం "లచ్చులో లచ్చన్నా ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బ్రతుకులలయే ఈ బిచ్చగాళ్ల రాజ్యం లో అ ఏకనోడు పీకనోడు జనం మొఖం దేఖనోడు ఎలక్షన్ల జీబులొచ్చి లెక్చరు మీద లెక్చరిచ్చి కాలవి గట్టిచ్చినమని కానూను బలుకుతున్న కోళ్లగూడు కొంపగట్టి కోట్లు మింగి కూర్చున్రు దసరా పండగొచ్చిందని రాక రాక అల్లుడొస్తే ఆలుమగలు ఇద్దరింట మసలరాదు మెసలరాదు ఉచ్చబొయ్యబోదమంటే పంచ పొంటిదాగుండదు ప్రజలవద్ద పాలనని ఊరూరుకి తిరుగుతున్రు ఎన్నడు రానాఫీసరు గుడిసె ముందుకొచ్చిన్రు కడుపులో సల్ల కదలకుండ కారు మీద వచ్చిన్రు శ్రమదానం పేరుతోటి పలుగు పార పట్టిన్రు అంగిస్తరి చెడకుండా తట్ట నెత్తికెత్తుతున్రు పేపర్లో ఫొటోలకీ ఫోజులిచ్చి దిగుతున్రు అరె చచ్చినోడి లగ్గానికి వచ్చిందే కట్నమని సందట్లో సడేమియా సందులోకి జారుతున్రు సూటు బూటులేసుకున్న సూటికేసు దొంగలు అందరు శకాహారులే రొయ్యల ముల్లేడబాయే తప్పుతాగి నా మొగుడు తన్నుడు గుద్దుడువెడితే సంసారం ఈదలేక రోజు చచ్చి పుడుతుంటే అమ్మలక్క లంత గలిసి వాడ వాడ లొల్లి జేసి వాడ వాడ లొల్లి జేసి సర్కారుల గళ్ళవట్టి సార బందు పెట్టిస్తే ఖజానాలు ఖాళీ అని జీతమివ్వలేమని జీతమివ్వలేమని శ్వేతపత్రమట్టుకోని గల్లి గల్లి తిరిగుతన్రు లచ్చులో లచ్చులో లచ్చులో లచ్చన్నా ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే లచ్చులో లచ్చన్నా ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే ఒరేయ్ లచ్చులో అన్నో లచ్చులో లచ్చన్నా"అని 1997లో దాసరి నారాయణ రావు ఒసేయ్ రాములమ్మ సినిమాలో చెప్పిన చందాన నాడు ఆ ముఖ్యమంత్రి కావచ్చు నేడు ఈ ముఖ్యమంత్రి కావచ్చు... ఆపార్టీ, ఈ పార్టీ ఏదయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే నష్టపోవాల్సి రావడం ఈ అణగారిన, అట్టడుగు ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పకనే చెప్పాల్సి వస్తుంది. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నికలు, పార్లమెంటరి విధానాలు,అధికార వ్యవస్థలతో విసిగి వేసారి పోయిన ప్రజలు ఒకనాటి ఆంగ్లేయుల పాలనను గుర్తుతెచ్చుకుంటారని స్వాతంత్రపు పూర్వమే చక్రవర్తుల రాజగోపాలాచారి చెప్పిన విదంగా నేటి రాజకీయ నాయకుల తీరు కూడా అలాగే ఉండబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయని మేధావి వర్గాలు తమ భావనను వ్యక్తపరుస్తున్నారు. శతాబ్దం పై బడి రాజకీయ నాయకులు తమ ఏలుబడి సాగిస్తున్నా తరం మరే కొలది జనం తలరాతలు మాత్రం మారక పోగా ప్రజల తలలపై అప్పుల రాతలు రాస్తూనే రాజకీయ క్రీడ కోసం రాక్షసతత్త్వం ప్రదర్శిస్తారని ప్రజల్లోకి బాగా చొచ్చుకు పోయింది. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రచారం చేస్తూ కుర్చీ ఎక్కిన తరువాత సమాజం గురించి కానీ సమాజంలో ఉన్న ప్రజల బాగోగుల కంటే వ్యక్తి పూజా ,స్వలాభం, మితిమీరిన స్వార్థం, విచ్చలవిడి తనం, అంతులేని అవినీతి,అడ్డు అదుపూ లేని అక్రమాలకు నిలయంగా మారి చట్టం మన్నది చుట్టం చేసుకుని న్యాయాన్ని అంగడివీధిలో సరుకును చేసి ధర్మాన్ని పూర్తిగా దారి తప్పించి ప్రజలను దగా చేస్తూ దారిదోపిడి గాళ్ల కంటే ఎక్కువగా దోచుకు తింటూ తన్నుకు చస్తున్న ఈ రాజకీయ నాయకులను చూస్తే ప్రజాస్వామ్యం ఫక్కున నవ్వుతోందని ప్రజాస్వామిక వాదులు పెదవి విరుస్తున్నారు. ఇక ఇలాంటి దౌర్భాగ్యకర పరిస్థితి లో ప్రజాప్రతినిధులు ఉంటుంటే ప్రజా సంక్షేమమన్నది అందని ద్రాక్షలాగా ఎందుకు అవ్వదో నన్న ప్రశ్న సామాన్య ప్రజల నుంచి బహిర్గతమవుతోంది. నేడునవ్యాంధ్ర ప్రదేశ్ లో చోటుచేసుకుంటున్న ఉద్రిక్తత పరిస్థితులు చూస్తుంటే ఎవరి కించపరిచాలి...ఇంకేవరని గౌరవించాలన్న కొత్త ఆలోచనలు పుట్టుకొస్తున్నా యి.ఇదేనా సగటు మనిషి కోరుకున్న ప్రజాస్వామ్యం,ఇదేనా ప్రజలు ఎంచుకున్న ప్రజాప్రతినిధుల వ్యవస్థ అని ఆవేదన చెందుతోంది అట్టడగు వర్గాల బడుగు జీవులు. ఇక ఏ నేత మారుస్తాడు నీ నీతి లేని నేతల విదానాన్ని అన్న ఆలోచన వస్తోంది అందరి నోట.చూడాలి మరి ఈ నేతల తీరు ఎప్పుడు మారుతోందని.

# గ్రామ సేవకుడా..?
# లేక వెట్టిచాకిరీ బానిసనా..?

**రాజకీయ చక్రబంధం – గ్రామస్థుల నిరాకరణ**

పన్ను వసూలు అనేది కేవలం కాగితాల మీద లెక్క కాదు, అది మనుషులతో కూడుకున్న వ్యవహారం. క్షేత్ర స్థాయిలో కార్యదర్శులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు రాజకీయ జోక్యం.

రాజకీయ ఒత్తిడి పన్నులు వసూలు చేయడానికి వెళ్తే స్థానిక నాయకులు "మా ఓటర్లను ఇబ్బంది పెట్టవద్దు" అని అడ్డుకుంటారు. పన్ను చెల్లించని వారి పై చర్యలు తీసుకోవాలని ప్రయత్నిస్తే..పై స్థాయి నుండి ఫోన్లతో ఒత్తిడి తెచ్చి అధికారుల చేతులు కట్టేస్తారు.

**ప్రజల నిరాకరణ:** గ్రామీణ ప్రాంతాల్లో పంట నష్టాలు, ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రజలు పన్ను చెల్లించడానికి నిరాకరిస్తుంటారు. "అసలు మాకు గ్రామంలో ఏం సౌకర్యాలు కల్పించారని పన్ను కట్టాలి?" అని అధికారులను నిలదీస్తారు. ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్య నలిగిపోయేది కేవలం పంచాయతీ అధికారే. రాజకీయ అండదండలు ఉన్న వారిని ఏమీ చేయలేక సామాన్యులను ఇబ్బంది పెట్టలేక కార్యదర్శులు సతమతమవుతున్నారు.

మేజర్ జం మైనర్: అన్యాయమైన సమానత్వం మేజర్ పంచాయతీలలో బిల్ కలెక్టర్లు, సిబ్బంది ఉంటారు. కానీ మైనర్ పంచాయతీలలో ఉన్నది కేవలం ఒకే ఒక్క అధికారి. ఆయనే 'వన్ మ్యాన్ ఆర్మీ'. వీధి దీపాలు, డ్రైనేజీ పూడికలు, సచివాలయ పర్యవేక్షణ, నిత్యం ఏదో ఒక కొత్త యాప్ సర్వే.. ఇన్ని బాధ్యతల మధ్య ఎటువంటి సిబ్బందీ లేని మైనర్ పంచాయతీ కార్యదర్శికి మేజర్ పంచాయతీలతో సమానంగా టార్గెట్లు విధించడం "చేతులు కట్టేసి సముద్రంలో **ఈదమన్నట్టు"** కాదా..?

బలిపీఠం పై అధికారుల ప్రాణాలు ఈ అశాస్త్రీయమైన ఒత్తిడి అధికారుల ప్రాణాలు తీస్తోంది.




**హార్ట్ ఎటాక్‌లు :**

నిరంతర జూమ్ మీటింగ్‌లు, 'సస్పెండ్ చేస్తాం' అనే బెదిరింపుల భయం మధ్య పని చేస్తూ ఎంతో మంది చిన్న వయసులోనే గుండెపోటుకు గురవుతున్నారు.

**రోడ్డు ప్రమాదాలు :** టార్గెట్లు రీచ్ అవ్వాలనే కంగారులో నిద్రలేని రాత్రుల వల్ల మైండ్ మొద్దుబారి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.

**కుటుంబానికి దూరం :** ఆదివారాలు, పండుగలు లేవు. కనీసం భార్యా పిల్లలతో గంట సమయం గడపలేక అధికారులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు.

**బానిసలుగా చూస్తున్న ఉన్నతాధికారులు**

ఏసీ గదుల్లో కూర్చుని డాష్ బోర్డులు చూసే అధికారులకు క్షేత్ర స్థాయిలోని మట్టి మనుషుల కష్టాలు అర్థం కావు. కింది స్థాయి అధికారులను మనుషులుగా కాకుండా..కేవలం టార్గెట్లు పూర్తి చేసే బానిసలుగా చూడటం విచారకరం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 ప్రకారం ఎవరినైనా శిక్షించే ముందు వివరణ కోరాలి. కానీ నేడు "టార్గెట్ కాలేదా..? సస్పెండ్ చెయ్!" అనే నియంతృత్వ ధోరణి రాజ్యమేలుతోంది. అధికారులారా..మీ ర్యాంకుల వేటలో క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రాణాలను బలి తీసుకోకండి. రాజకీయ ఒత్తిళ్ల నుండి అధికారులకు రక్షణ కల్పించాలి. చట్ట ప్రకారం పన్నుల వసూలుకు తగిన సమయం ఇవ్వాలి. మైనర్ పంచాయతీలకు ప్రత్యేక వెసులు బాటు కల్పించాలి.

**గుర్తుంచుకోండి :** ఒక అధికారి ఆత్మగౌరవం దెబ్బతింటే అది మొత్తం పరిపాలనా వ్యవస్థకే పట్టిన గ్రహణం!..

## అధిక ధరలకు మద్యం విక్రయాలు తగవు

సంబంధితశాఖ అధికారులు మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఏర్పాటుచేసి అధిక ధరలకు విక్రయించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రధాని మోడీ రాజీపడ్డారు

ఈ ఒప్పందం వల్ల నరేంద్ర మోడీ ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉంది. ఇక్కడ ప్రధాన విషయం ఏమిటంటే.. మన ప్రధానమంత్రి రాజీ పడ్డారు. దీనిపై ప్రజానీకం ఆలోచించాలి' అని అన్నారు. అలాగే సభలో మొదటిసారి.. లోక్‌సభ ప్రతిపక్షనేతని రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడటానికి అనుమతించలేదు. నరేంద్రమోడీ ఈ వాణిజ్య ఒప్పందంలో మీ కష్టాన్ని అమ్మేశారు. ఎందుకంటే ఆయన రాజీపడ్డారు. ఆయన దేశాన్ని కూడా అమ్మేశాడు. ఇప్పుడు నరేంద్రమోడీజీ భయపడుతున్నాడు. ఎందుకంటే ఆయన ఇమేజ్‌ని రూపొందించినవారే.. ఇప్పుడు ఆ ఇమేజ్‌ను బద్దలు కొడుతున్నారు అని రాహుల్ మీడియాతో అన్నారు. ఈ విషయంపై మీడియా.. 'మోడీ ఎందుకు రాజీపడ్డారని' మీరు భావిస్తున్నారు అని మీడియా రాహుల్‌ని ప్రశ్నించగా.. అమెరికాలో అదానీజీపై ఓ కేసు ఉంది. నిజానికి అది మోడీ జీ మీద కూడా ఉంది. ఎపిస్టిన్ ఫైల్స్ అమెరికా ఇంకా విడుదల చేయని మరిన్ని విషయాలు ఉన్నాయి. దానివల్ల కూడా మోడీపై ఒత్తిడి ఉంటుంది. ఈ రెండు విషయాల వల్ల మోడీ ఒత్తిడికి గురై రాజీపడ్డారని నా అభిప్రాయం. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని రాహుల్ అన్నారు.

### తిరుమల శ్రీవారి భక్తులకు
## మరింత వేగంగా స్వామివారి దర్శనం

**వేగంగా స్వామివారి దర్శనం**



ఆలయ పరిసర ప్రాంతాలు, మాడ వీధుల్లో ఈ ఏఐ ఆధారిత కెమెరాలను టీటీడీ ఏర్పాటు చేసింది. వీటి ద్వారా భక్తుల కదలికలను తెలుసుకోనున్నారు. ఈ సీసీ కెమెరాలను వైకుంఠం క్యూకాంప్లెక్స్–1లోని ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌కు అనుసంధానిస్తారు. దీంతో డ్యూటీలో ఉన్న అధికారులు నిరంతరం భక్తుల రద్దీ ఎలా ఉందనే విషయాలను గమనించవచ్చు. అలాగే భద్రత కోసం కూడా ఇవి ఉపయోగపడనున్నాయి. ఎక్కడైనా తొక్కిసలాట జరిగినా అధికారులకు క్షణాల్లో తెలిసిపోతుంది. ఈ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసిన తర్వాత తిరుమలలో దర్శనాల వేగం బాగా పెరిగింది. ఇటీవల వైకుంఠ ఏకాదశి సందర్భంగా రికార్డు స్థాయిలో భక్తులకు దర్శనాలు వేగంగా కల్పించారు. ఈ సెంటర్ ద్వారా భక్తుల అంచనాను ముందుగానే తెలుసుకోవడం వల్ల దర్శనాల వేగం పెరిగిందని అధికారులు చెబుతున్నారు.

**భక్తులకు భద్రత**

ఈ ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో డిసెంబర్, జనవరిలో భక్తులకు వేగంగా శ్రీవారి దర్శనం జరిగింది. వేగంగా దర్శనాలు జరుగుతుండటంతో భక్తులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇటీవల రథసప్తమి సందర్భంగా కూడా మాఢవీధుల్లో ఈ ఏఐ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షించారు. రానున్న రోజుల్లో ఈ టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవడం వల్ల భక్తులు గంటల పాటు దర్శనం కోసం క్యూలైన్లు, కాంప్లెక్సుల్లో వేచి ఉండాల్సిన అవసరం ఉండదు. ఈ ఏఐ ఆధారిత కెమెరాల సహాయంతో వాహన సేవలను కూడా పర్యవేక్షించనున్నారు. వాహన సేవలను ఎంతమంది భక్తులు దర్శించుకుంటున్నారనే వివరాలు కూడా ఈజీగా తెలుసుకోనున్నారు.

# ఆంధ్రప్రదేశ్లో రాజకీయ మంటలు...

**హైకోర్టు ఆదేశాలు:** "ఇంటికి భద్రత కల్పించాలి... దాడులు జరిగితే పోలీసులే బాధ్యత"

జోగి రమేష్ ఇంటిపై దాడి ఘటన నేపథ్యంలో ఏపీ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. జోగి రమేష్ కుమారుడు భద్రత కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం... జోగి రమేష్ ఇంటికి భద్రత కల్పించాలని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి దాడులు జరిగినా పోలీసులదే పూర్తి బాధ్యత అని హైకోర్టు స్పష్టం చేసింది.ఈ ఆదేశాలు రాజకీయ ఘర్షణలు హద్దులు దాటుతున్నాయనే సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

**పోలీసులపై ఆరోపణలు:**

**"డమ్మీ కేసులు... అరెస్టు చేసి వెంటనే స్టేషన్ బెయిల్?"** ఈ ఘటనలో మరో వివాదాస్పద అంశం పోలీసుల వ్యవహారం. జోగి రమేష్ ఇంటిపై దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్టు చేశారు. అయితే...అరెస్టు చేసిన వెంటనే స్టేషన్ బెయిల్ ఇచ్చి వారిని విడుదల చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.

విడుదలైన వారిలో టీడీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారని సమాచారం. వీరంతా విజయవాడ నుంచి దాడికి వెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామాలతో "చట్టం అమలు" కంటే "రాజకీయ ఒత్తిళ్లు" ఎక్కువగా పనిచేస్తున్నాయా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి.

**టీడీపీ వాదన:** "వైసీపీ ఉద్దేశపూర్వకంగా హింసను ప్రేరేపిస్తోంది" ఈ పరిణామాలపై సీఎం చంద్రబాబు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారం కోల్పోయిన అసహనంతో వైసీపీ నేతలు రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో ప్రజల విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో దారిమళ్లించేందుకే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు.

**అలాగే కార్యకర్తలకు హెచ్చరిక కూడా చేశారు:** "వైసీపీ ట్రాప్‌లో పడొద్దు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే మనకీ వారికీ తేడా ఉండదు." టీడీపీ నేతల అభిప్రాయం ప్రకారం, వైసీపీ నేతలు కావాలనే మాటల స్థాయిని దిగజార్చి, ఆపై స్పందనను



రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు.

**గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యలు:** **"పార్టీ గుర్తింపు రద్దు చేయాలి"**

వైసీపీ నేతల అసభ్య వ్యాఖ్యలపై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా తీవ్రంగా స్పందించారు.వైసీపీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్నికల సంఘానికి లేఖ రాయనున్నట్లు ప్రకటించారు.

**జోగి రమేష్ ఘటన:** మాటల నుంచి దాడుల వరకు ఈ రాజకీయ ఘర్షణలో కీలక మలుపు జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడి ఘటన. చంద్రబాబు, లోకేశ్‌పై జోగి రమేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారన్న కారణంతో టీడీపీ శ్రేణులు ఆయన ఇంటిని ముట్టడించి ఆందోళనకు దిగారు. ఆపై దాడి జరిగినట్లు సమాచారం.

**వైసీపీ వాదన: "ఇది ప్రజాస్వామ్యంపై దాడి... ప్లాన్ ప్రకారమే జరిగింది"**

జోగి రమేష్ స్పందిస్తూ టీడీపీ శ్రేణుల దాడిని తీవ్రంగా ఖండించారు.ఇది ప్రజాస్వామ్యంపై దాడి. బడుగు బలహీన వర్గాలపై దాడిగా చూడాలి. ప్లాన్ ప్రకారమే నా ఇంటిపై దాడి జరిగింది" అని ఆయన ఆరోపించారు.తనను మట్టుబెట్టే కుట్ర చేశారని, తప్పుడు కేసులతో వేధిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు.

**రోజా ఆరోపణలు:**

**" టీడీపీ హయాంలో వరుస దాడులు"**

వైసీపీ నేత ఆర్కే రోజా కూడా టీడీపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ నేతల ఇళ్లపై, ఆఫీసులపై వరుస దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ ఘటనలతో పాటు ఇతర నేతల నివాసాలపై జరిగిన దాడులను ఆమె ప్రస్తావించారు.

**"చంద్రబాబు చెబుతున్న రూల్ ఆఫ్ లా అంటే ఇదేనా?" అని రోజా ప్రశ్నించారు.**

**రాజకీయ ట్రాప్ ఎక్కడ?**

ఈ పరిణామాలన్నింటిలో ఒక అంశం స్పష్టంగా కనిపిస్తోంది.

**టీడీపీ ప్రకారం:** వైసీపీ మాటలతో రెచ్చగొట్టి హింసకు దారి తీస్తోంది

**వైసీపీ ప్రకారం:** టీడీపీ అధికార బలంతో ప్రతిపక్షంపై దాడులు చేస్తోంది రెండు పార్టీల వాదనలు పరస్పరం విరుద్ధంగా ఉన్నా, ఫలితం మాత్రం ఒకటే– రాష్ట్ర రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారుతోంది. "ఇది రాజకీయ పోరాటం కాదు... ప్రజాస్వామ్య పతనానికి సంకేతం" అంటున్న విశ్లేషకులు రాజకీయ విశ్లేషకులు ఈ పరిణామాలను తీవ్ర ఆందోళనతో చూస్తున్నారు. బూతులు రాజకీయ ఆయుధాలుగా మారడం... దాడులు ప్రతిస్పందనగా మారడం... పోలీసుల చర్యలపై సందేహాలు తలెత్తడం... ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర సంకేతాలని వారు హెచ్చరిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలు కూడా ఇదే విషయాన్ని గుర్తు చేస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి మాట్లాడే హక్కు ఉండాలి. ప్రభుత్వానికి చట్టాన్ని అమలు చేసే బాధ్యత ఉండాలి. కానీ రాజకీయాలు బూతుల స్థాయికి దిగజారితే, స్పందనలు హింసగా మారితే, **ప్రజల ముందున్న ప్రశ్న ఒక్కటే:** **ఇది ప్రజాస్వామ్యమా? లేక రాజకీయ అరాచకానికి కొత్త రూపమా?"**

ఈ ఉద్రిక్తతను ఆపకపోతే నష్టపోయేది పార్టీలు కాదు...నష్టపోయేది ప్రజల భద్రత, వ్యవస్థపై నమ్మకం, రాష్ట్ర భవిష్యత్ అని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
బుధవారం, ఫిబ్రవరి 04, 2026


# అమెరికా పన్నుల తగ్గింపు దేశ ఆర్థిక వ్యవస్థకు 'గేమ్ ఛేంజర్'

**-ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ మరో చారిత్రాత్మక ఆర్థిక విజయం : ఎంపీ సానా సతీష్ బాబు**



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

అమెరికాకు ఎగుమతి అయ్యే భారతీయ ఉత్పత్తులపై పన్నులు 50 శాతం నుంచి కేవలం 18 శాతానికి తగ్గడం దేశ ఆర్థిక వ్యవస్థకు నిజమైన 'గేమ్ ఛేంజర్' గా నిలుస్తుందని ఎంపీ సానా సతీష్ బాబు అన్నారు.తాజాగా కుదిరిన భారత్–అమెరికా ట్రేడ్ డీల్ ద్వారా ఈ కీలక నిర్ణయం అమలులోకి వచ్చిందని పేర్కొన్న ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టి గల నాయకత్వంలో భారత్ మరో చారిత్రాత్మక అంతర్జాతీయ ఆర్థిక విజయాన్ని సాధించింద న్నారు.ఆసియా దేశాల్లోనే అత్యల్ప పన్ను శాతం భారత్‌కు వర్తించడం విశేషమని, దీని వల్ల 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో మరింత పోటీ సామర్థ్యాన్ని సాధించ నున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ముఖ్యంగా తీరప్రాంతాలకు గణనీయమైన లాభాన్ని చేకూరుస్తుందని తెలిపారు. కాకినాడ తదితర ప్రాంతాల నుంచి ఎగుమతి అయ్యే ఆక్వా మరియు సముద్ర ఆహార ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు మరింత సులభంగా చేరనున్నాయని అన్నారు. దీని ద్వారా వేలాది మంది మత్స్యకారులు, రొయ్యల రైతులు, ఎగుమతిదారులు మరియు వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతతో పాటు కొత్త ఆశలు కలుగుతాయని ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు..ఈ ట్రేడ్ డీల్ భారత్–అమెరికా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, భారతదేశాన్ని గ్లోబల్ ట్రేడ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఇంతటి దేశహితమైన, దూరదృష్టి గల నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.





# మొబైల్ కల్చర్ ను తగ్గించాలంటే బుక్ రీడింగ్ ఒక్కటే మార్గం

**విద్యాలయాల్లోనూ బుక్ రీడింగ్ ఒక సెషన్ ఏర్పాటు చేస్తాం**
**మార్కుల కోసం పాఠ్యాంశ పుస్తకాలు చదివినా విజ్ఞానం కోసం ఇతర విలువైన గ్రంథాలు చదవాలి**
**పిల్లల్ని గ్రంథాలయాలకు చేరువ చేసే ప్రయత్నాలు వేగవంతం కావాలి**
**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ**

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

వారానికి ఒక్కరోజు విద్యాసంస్థలన్నింటిలోనూ ఒక సెషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు బుక్ రీడింగ్ అలవాటు చేసేలా ఉ పాధ్యాయులం దర్నీ మోటివేట్ చేస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. 'మరో గ్రంథాలయ ఉద్యమం' చేపట్టిన హైదరాబాద్ నుండి అమరావతికి పుస్తకంతో బస్సుయాత్ర విజయవాడ మజిలీలో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటలకు విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. ఆ బస్సుయాత్రకు కలెక్టర్ లక్ష్మీశ స్వాగతం పలికారు. బస్సుయాత్ర చేస్తున్న పుస్తక ప్రేమికుల్ని, రచయితల్ని, ఉద్యమకారుల్ని ఆత్మీయంగా పలకరించారు. బస్సుయాత్ర విశేషాలను ఉద్యమ సారథి మంచికంటిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ- విద్యార్థుల్లో పెరిగిపోయిన మొబైల్ కల్చర్ ను తగ్గించాలంటే బుక్ రీడింగ్ ఒక్కటే మార్గమన్నారు. మొబైల్ నిర్మాణ టెక్నాలజీ కూడా పుస్తకం చదవడం ద్వారానే వచ్చిందన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పిల్లల్లో పుస్తకాలు చదివే అలవాటు బాగా పెంచాలన్నారు. వాళ్ళను గ్రంథాలయాలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం వుందన్నారు. ఆ దిశగా ఉద్యమిస్తున్న మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులందర్నీ అభినందించారు. ఈ ఉద్యమ స్ఫూర్తితో ఎన్టీఆర్ జిల్లాలోనూ విద్యాలయాల్లో వారానికి ఒక్కరోజు పాఠ్యాంశేతర పుస్తకాలను చదివే విధంగా ఒక సెషన్ ఏర్పాటు చేసేలా ఉపాధ్యాయుల్ని మోటివేట్ చేస్తామన్నారు. అవకాశమున్న పార్కుల్లో మినీ మొబైల్ గ్రంథాలయాల ఏర్పాటు గురించి పరిశీలించి నిర్ణయం తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా 'జయహో పుస్తకం' పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, యేమినేని వెంకటరమణ సారథ్యం వహించారు. కార్యక్రమంలో మంచికంటి, బండారు విజయ, కాసుల రవికుమార్, సిఏ ప్రసాద్ కాంతి నల్లూరి, పైడిమర్రి విజయ, కందుకూరు రాము, కస్తూరి ప్రభాకర్, కాసుల శోభరాణి పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారంపై ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదు: మంత్రి కందుల దుర్గేష్

**రాజానగరం సమీపంలో సంచరిస్తున్న పెద్దపులిని పట్టుకునేందుకు అటవీ శాఖ ముమ్మరంగా గాలింపు ప్రయత్నాలు చేస్తోందని వెల్లడి**
**బోనులు, ట్రాప్ కెమెరాలు, డ్రోన్లతో అటవీశాఖ అప్రమత్తంగా ఉందని, ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి దుర్గేష్ సూచన**
**ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని మంత్రి దుర్గేష్ వెల్లడి**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సమీపంలో పెద్ద పులి సంచారంపై ఆందోళన అక్కర్లేదని, పులిని బంధించేందుకు అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ట్రాప్, డ్రోన్ కెమెరాలు, బోనులు ఏర్పాటు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు సూచించారు. మంగళవారం కేబినెట్ అనంతరం మంత్రి దుర్గేష్ ఈ విషయమై జిల్లా అటవీ శాఖ అధికారితో ఫోన్ లో మాట్లాడారు. పులి సంచారానికి సంబంధించిన తాజా సమాచారాన్ని అడిగి తెలుసుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా తొర్రేడు, సీతానగరం సమీపంలో పులి సంచరిస్తుందని, దాని ఆనవాళ్లు గుర్తించామని, త్వరలోనే పట్టుకుంటామని అధికారి చెప్పారన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఒకసారి పులి సంచారం చేసిందని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వెంటనే సంబంధిత ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అటవీ శాఖ పులిని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సందర్భంగా పెద్దపులి పట్టుబడేంత వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లొద్దని, రాత్రి సమయాల్లో పశువుల పాక చుట్టూ ఎక్కువ కాంతినిచ్చే దీపాలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని మంత్రి దుర్గేష్ తెలిపారు.



త్వరితగతిన పులిని పట్టుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు మంత్రి దుర్గేష్ ప్రజలకు భరోసానిచ్చారు.

# ఏప్రిల్ నుండి చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాలపై ప్రకటన**
**మా -ఏపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపి షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ -2026 పోటీల్లో గెలుపొందిన విజేతలకు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు..ఘనంగా సత్కారం**

మంత్రి కందుల దుర్గేష్

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏప్రిల్ నుండి ఇందుకోసం అవసరమైన కార్యాచరణను ప్రారంభిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్ లోని ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2026 పోటీల్లో గెలుపొందిన విజేతలను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక స్పృహతో లఘు చిత్రాలు రూపొందించిన యువ దర్శకులు, సాంకేతిక నిపుణులు, నటీనటులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా జనవరి 11న రాష్ట్రస్థాయిలో ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా ప్రతిష్టాత్మకంగా 'మా-ఏపి' ఆధ్వర్యంలో తెనాలిలో ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2026 ను విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల నిర్వాహకుడు,మా-ఏపీ వ్యవస్థాపకులు, సినీదర్శకులు దిలీప్ రాజా కృషిని కొనియాడారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల నిర్వహణపై ప్రకటన చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిని సినిమా రంగానికి కేంద్రబిందువుగా మార్చాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. సామాజిక చైతన్యంతో కూడినటువంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన దర్శకులు దిలీప్ రాజా ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చేయాలని నిరంతరం తపిస్తున్నారని అన్నారు. సినిమా రంగం అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కేవలం ఆంధ్ర ప్రదేశ్ లోని ఔత్సాహిక కళాకారులను మాత్రమే ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 203 షార్ట్ ఫిల్మ్ ఎంట్రీలురాగా 2 వేల మంది నటీనటులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నానికి చెందిన చంద్రశేఖర్ శకునాల తీసిన 'మహావృక్షం' ప్రథమ బహుమతిని పొందగా శ్రీకాకుళంకు చెందిన శ్రీనివాసరావు 'సింహాద్రి అప్పన్న' ద్వితీయ బహుతిని, పాలకొల్లుకు చెందిన నవీన్ కుమార్ 'అబద్ధం వర్సెస్ నిజం' తృతీయ బహుమతిని పొందింది. ఈ సందర్భంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు లక్ష రూపాయల నగదును అందించారు. ఉత్తమ నటిగా సుజిత( మనం), ఉత్తమ కేరెక్టర్ నటిగా సాయి ప్రకర్ష ( అబద్ధం వర్సెస్ నిజం) నటుడు పవన్ శర్మ( మన్ను-మిన్ను) బాలనటి హర్షతున్నీసా,యంగ్ టాలెంట్ రిత్విక్ రెడ్డి (అస్త్ర) త్రివిక్రమ్ (డెబ్యూ డైరెక్టరు ) విలన్ మీసాల భాస్కర్,తెలుగు స్క్రిప్ట్ పరిశీలకులు మంజులూరి లక్ష్మీపతి మాస్టర్, జగదీష్,దర్శకత్వం నరేష్ దోనె తదితరులను సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా దర్శకులు దిలీప్ రాజా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే ఏపీ యువత అద్భుతాలు సృష్టించగలరని, ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. మరింత ప్రోత్సాహం అందిస్తే ఎవరెస్ట్ నైనా ఎక్కగలమనే దృఢ సంకల్పాన్ని విజేతల్లో నింపామని దిలీప్ రాజా పేర్కొన్నారు.





## రాష్ట్రంలో కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు అరాచకాలపై తగు చర్యలు తీసుకోవాలి

**జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

జగ్గయ్యపేట, ప్రజా భూమి ప్రతినిధి

రాష్ట్రంలో కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు అరాచకాలపై చర్యలు తీసుకోవాలంటూ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు వైసీపీ నేతలతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు జగ్గయ్యపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైసీపీ నాయకులపై జరుగుతున్న దాడులు మరియు తిరుమల లడ్డు అసత్య ప్రచారం మీద స్థానిక నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పట్టణ స్టేషన్ అధికారికి ఫిర్యాదు చేసి చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దౌర్జన్యాలు నేతలఇళ్లపై దాడి చేసి తగలబెట్టటాలు చేస్తున్న కూటమిన్ నేతలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నేతల ఇళ్లపై దాడులు చేయటం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగరావు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ఓర్స్ రాజు, నాయ కులు లాహోరీ బద్దు నాయక్, మున్సిపల్ వింగ్ అన్నెపాక మురళి, పట్టణ యువజన విభాగ కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుడి కందుల సత్యనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, పట్టణ సోషల్ మీడియా సయ్యద్ ఆలీ, పట్టణ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు దారెల్లి మహేష్, మండల స్టూడెంట్ వింగ్ బరిగెల వినోద్, దారెల్లి రాజు, షేక్ బాబు, పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఎస్కే సైదాబివలి



**చిన కర్మ కార్యక్రమానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన వలి..**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో 150 నెంబర్ బ్లాక్ లో నివాసం ఉంటున్న దేవుళ్ళ తిరుపతిరావు కొద్దిరోజుల క్రితం ఆరోగ్యంతో స్వర్గస్తులైయ్యారు. నిరుపేద కుటుంబమైన మృతుడు తిరుపతి రావు చిన్న కర్మ కార్యక్రమానికి పదవ సెగ్మెంట్ వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ ఎస్కే సైదాబి వలి నిత్యవసర సరుకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నిసహాయస్థితిలో ఉన్న కుటుంబం పట్ల మానవత్వం చాటుకున్న హిమావలి కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు*కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకయ్య సత్తు ముమ్మర ప్రచారం

**న్యాయవాదుల హక్కుల కోసం పోరాడే అభ్యర్థిని గెలిపించండి:నర్రా శ్రీనివాసరావు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విలువలతో కూడిన న్యాయవాద వృత్తికి, నిబద్ధతకు మారుపేరుగా నిలిచే ఆలిండియా లాయర్స్ యూనియన్ అభ్యర్థి అంకయ్య సత్తుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఐలు జాతీయ కార్యదర్శి, హైకోర్టు సీనియర్ న్యాయవాది నర్రా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం హిందూపురం బార్ అసోసియేషన్ ప్రాంగణంలో ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి న్యాయవాదిని వ్యక్తిగతంగా కలిసి అంకయ్య సత్తుకు మద్దతు తెలపాలని కోరారు. స్వార్థ రాజకీయాలకు తావులేకుండా, కేవలం న్యాయవాదుల సంక్షేమం మరియు న్యాయ వ్యవస్థ బలోపేతం కోసం కృషి చేస్తున్న వ్యక్తి అంకయ్య సత్తు అని కొనియాడారు.

న్యాయవాదుల హక్కుల పరిరక్షణలోనూ, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం లోనూ ఆయన ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు.అభ్యర్థి అంకయ్య సత్తు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మద్దతు తెలుపుతున్న హిందూపురం న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాద వర్గానికి నూతన ఆశావాహ దిశను అందించడమే తన లక్ష్యమని, జిల్లాలోని న్యాయవాదులు, మేధావులు స్పందించి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఐలు అనంతపురం జిల్లా కమిటీ సభ్యులు, హిందూపురం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



మండలంలోని బుట్టాయగూడెం శివారు అల్లికాలవ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం కొమ్ముగూడెంకు చెందిన ఒక యువకుడు మంగళవారం అల్లి కాలువ సమీపంలో బైక్ పై ప్రయాణిస్తూ, ముందు వెళుతున్న లారీని ఢీకొట్టాడు. ఈప్రమాదంలో యువకుని కాలికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయానికి అటుగా వెళుతున్న ఐటీడీఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సురేష్, బుట్టాయగూడెం హెడ్ కానిస్టేబుల్ కృష్ణంరాజు తక్షణమే స్పందించి క్షతగాత్రున్ని ఆటోలో బుట్టాయిగూడెం సామాజిక ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ సురేష్ ను, హెచ్ సి కృష్ణంరాజును పలువురు అభినందించారు. ఆసుపత్రిలో వైద్యులు క్షతగాత్రునికి చికిత్స అందించారు.

## మామిడి పంటకు హాని కలిగించే పురుగులు, తెగుళ్లపై అవగాహన సదస్సు




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

మామిడి పరిశోధన స్థానం, నూజివీడు ఆధ్వర్యంలో గ్రామీణ ఉద్యాన అనుభవ కార్యక్రమంలో భాగంగా వడ్లమాను గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ బి.కె.ఎం. లక్ష్మి హాజరై మామిడి పంటకు హాని కలిగించే పురుగులు, తెగుళ్ల నియంత్రణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కీటక శాస్త్రవేత్త శాలి రాజు తేనెమంచి పురుగు, తామర పురుగు, పండు ఈగ తదితర తెగుళ్లపై వివరించారు. ఉద్యాన అధికారి ఆర్. హేమ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ సబ్సిడీలను వివరించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ఉద్యాన ప్రదర్శనతో పాటు సేంద్రియ వ్యవసాయంపై ప్రదర్శించిన నాటకం రైతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. శేఖర్, గ్రామ నాయకులు వంశీ మరియు వడ్లమాను, ఆగిరిపల్లి, చొప్పరమెట్ల గ్రామాల రైతులు మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామినాయుడు సేవలు అభినందనీయం

-సీఐ రాజనీకుమార్



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలమూరు గ్రామ సర్పంచ్ గా, కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ గా పంచదార వెంకట లక్ష్మి స్వామి నాయుడును అందిస్తున్న సేవలు అభినందనీయం అని పాలకొల్లు పట్టణ సీఐ కోలా రాజనీ కుమార్ అన్నారు.పాలకొల్లు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్వర్యంలో జిన్నూర్ ఐడియల్ స్కూల్లో ఆటల పోటీలు నిర్వహించినారు. దీనిలో భాగంగా పంచదార వెంకట లక్ష్మి స్వామి నాయుడు ను గ్రామ సర్పంచ్ హోదాలో సత్కరించారు.ముఖ్య అతిథులు తహసిల్దార్ -వై . దుర్గా కిశోర్,పట్టణ సీఐ రజని కుమార్ . ఎం ఈ ఓ : జి . వీరస్వామి పాలకొల్లు,ఏ శ్రీవాణి ఎలమంచిలి ఏం ఈ ఓ జి . విజయ కుమార్ పోడూరు ఎం ఈ ఓ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అసోసియేషన్ప్రెసిడెంట్:మహ్మద్ షాజాహన్ సెక్రటరీ:ఎం శ్రీరామ్ ట్రెజరేర్:ఏ . భాను ప్రకాష్ అసోసియేషన్ పెద్దలు: మద్దాల రాంప్రసాదు, రావూరి అప్పారావు ఐడియల్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి-అగిరిపల్లి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అగిరిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న దృష్టి లోపం కలిగిన 13 మంది బాల బాలికలకు ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు పాలడగు వెంకట శ్రీనివాసరావు, అగిరిపల్లి మండల విద్యాశాఖాధికారి శిలారపు హేబేలు చేతుల మీదుగా విలువైన కళ్లజోళ్లను అందించారు. అలాగే విద్యా ప్రతిభలో మెరుగైన ప్రతిభ కనబరిచిన 28 మంది విద్యార్థులకు రాయడానికి అవసరమైన ప్యాడ్లను బహుకరించి వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇంకా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భాగ్యలక్ష్మి ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మరింత సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు నాగరాజు లయన్స్ క్లబ్ సభ్యులను, వెంకట శ్రీనివాసరావును వారి సేవలను ప్రశంసించారు.

## ఉచిత ఆదాయపన్ను గణన కార్యక్రమం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆగిరిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆదాయపన్ను గణన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంఘ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తాడి నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ, ఆగిరిపల్లి మండలంలోని ఉపాధ్యాయులతో పాటు ఇతర మండలాల ఉపాధ్యాయులు కూడా ఈ ఉచిత ఆదాయపన్ను గణన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఉమ్మడి కృష్ణా జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి చవటపల్లి సురేష్ కుమార్, ఆగిరిపల్లి మండల అధ్యక్షుడు అంకం వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రామెళ్ళ సాంబశివరావు, మండల నాయకులు తోట కిషోర్, నిమ్మకూరి సుగుణరావులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



మండలంలోని దొరమామిడి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మికంగా పరిశీలించారు. ఎమ్మెల్యే బాలరాజు మంగళవారం బుట్టాయగూడెం మండలంలో పర్యటించి, రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. దీనిలో భాగంగా దొరమామిడి ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే బాలరాజు స్వయంగా వంటశాలను సందర్శించి, భోజనం తయారు చేసే విధానం, ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను నేరుగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన పథక పట్టిక ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదా లేదా అన్న విషయాన్ని విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు అందుతున్న భోజనంపై వారు సంతృప్తిగా ఉన్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, విద్యార్థుల వసతి సౌకర్యాలు, విద్యా నాణ్యత, అభివృద్ధికి అవసరమైన వివిధ అంశాలపై ఉపాధ్యాయులు, నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "గిరిజన విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యంగా, సమయానికి అందించాల్సిన సిబ్బందిపై ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జీలుగు మిల్లి సొసైటీ అధ్యక్షుడు సరిపల్లి సత్యనారాయణ రాజు, తీగల గోపాలకృష్ణ, జి.ఎస్. నాయుడు, మనోహర్, పూనెం రాజా, ఏలేటి ఏడుకొండలు, దాసరి మాణిక్యాలరావు, గురజాల వెంకటేశ్వరరావు, తుష్టి చిన వెంకటేశ్వరరావు, కైగాల సూరిబాబు, మడివి నాగ దుర్గారావు, జోడే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండో విడత పాస్ పుస్తకాలు పంపిణీ

- ఎటువంటి పొరపాట్లు జరగకుండా పంపిణీ చేయాలి.
- జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లాలో రెండవ విడత పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని పక్కాగా చేపట్టామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మికి చెప్పారు. రాష్ట్రంలో రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల రెండవ విడత పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ తో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డిఆర్ఓ లు, ఆర్డీఓ లతో రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. రైతులకు ఎక్కడా ఏ సమస్య రాకుండా పాస్ పుస్తకాల పంపిణీని పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రీ సర్వే అనంతరం సవరించిన భూమీ వివరాలు, క్యూ ఆర్ కోడ్, రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు. ఎక్కడా ఎటువంటి సమస్యలు లేకుండా మండల, గ్రామ స్థాయిలోని రెవిన్యూ సిబ్బందిని పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి ప్రత్యేకంగా విధులు కేటాయించామన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.



### పంట నమోదు ప్రక్రియపై జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని చిన్న ఆగిరిపల్లి గ్రామంలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా పంట నమోదు ప్రక్రియను తనిఖీ చేసి, పంట వేసిన సర్వే నెంబర్లతో పాటు పంట వేయకుండా ఖాళీగా ఉన్న భూముల వివరాలను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న ఫార్మర్ యాప్‌ను రైతులు తమ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆ యాప్ ద్వారా పంట వివరాలు, మార్కెట్ ధరలు, ముందస్తు చీడపీడల సమాచారం, వ్యవసాయ నోటిఫికేషన్లు, పంట నష్టాల వివరాలు, ప్రభుత్వ ప్రయోజనాలు తెలుసుకోవడంతో పాటు తమ అభిప్రాయాలను కూడా నమోదు చేయవచ్చని తెలిపారు. అలాగే మండలంలోని అన్ని సహకార సంఘాల్లో రైతులకు అవసరమైన యూరియా సరిపడా నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్న ఆగిరిపల్లి వీఏఏటీ సుమల రాణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి నుంచే వేడి!...దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి

### రాయలసీమ, దక్షిణ కోస్తాలో సాధారణంగానే రాత్రి ఉష్ణోగ్రతలు



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

దాదాపు రెండునెలల పాటు ప్రజలను వణికించిన చలి..ఫిబ్రవరి నెలలో తగ్గుముఖం పట్టింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదుకానున్నాయి. అయితే తమిళనాడు, రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణంగానే నమోదవుతాయి. ఇదే సమయంలో వాయవ్యభారతంలో చలిగాలులు నమోదయ్యే రోజుల సంఖ్య తగ్గనుంది. మధ్యభారతంలో, కేరళలోని కొన్ని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణంగా, దేశంలో మిగిలిన ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువగా నమోదుకానున్నాయి. ఫిబ్రవరిలో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు, వర్షపాతంపై భారత వాతావరణ శాఖ బులెటిన్ విడుదల చేసింది. దీని ప్రకారం ఈ నెలలో సగటు కంటే తక్కువగా వర్షపాతం నమోదుకానుంది. వర్షాలపై ఆధారపడి పంటలు సాగుచేసే వాయవ్య, దానికి ఆనుకొని మధ్య, తూర్పుభారతంలో ఎక్కువరోజులు పొడి వాతావరణం కొనసాగుతుంది. దీర్ఘకాల సగటు వర్షపాతం లెక్కల మేరకు వాయవ్య భారతంలో ఈనెలలో 65 మి.మీ.లు, దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో 22.7 మి.మీ.ల వర్షపాతం నమోదుకావాలి. అయితే దీర్ఘకాల సగటులో 81 శాతం వర్షపాతం కురిసే అవకాశం ఉందని తాజాగా పేర్కొన్నారు.

**ఈ నెలంతా వేడి...**

రాష్ట్రంలో ఫిబ్రవరి నెలలో వేసవి తీవ్రత ఛాయలు కనిపించే అవకాశం ఉందని తాజా బులెటిన్ బట్టి అంచనా వేయవచ్చని వాతావరణ నిపుణులు విశ్లేషించారు. ఈ నెలలో రాయలసీమ, దక్షిణ కోస్తాలో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణంగా, ఉత్తరకోస్తాలో సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయి. పగటి ఉష్ణోగ్రతలు మాత్రం రాయలసీమ,కోస్తాలోని అన్ని ప్రాంతాల్లోనూ సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయ అంచనావేస్తున్నారు.

## ఆగిరిపల్లిలో 17వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ డ్రిల్ టెస్ట్ జయప్రదం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 17వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ డ్రిల్ టెస్ట్‌ను కమాండర్ జి.సి. పాండే ఆధ్వర్యంలో జయప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఆగిరిపల్లి, బిస్ స్కూల్, హ్యాపీ వేలి స్కూల్‌కు చెందిన సీనియర్ ఎన్‌సీసీ విద్యార్థులకు డ్రిల్, శారీరక నైపుణ్యాలపై స్కిల్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండర్ జి.సి. పాండే మాట్లాడుతూ, ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు. ఎన్‌సీసీ శిక్షణ భవిష్యత్తులో సైన్యం, పోలీస్, ఇతర ప్రభుత్వ సేవల్లో అవకాశాలకు మార్గం చూపుతుందని అన్నారు. విద్యార్థులు క్రమబద్ధంగా డ్రిల్ ప్రదర్శన ఇవ్వడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.

### ప్రియమైన శత్రువు షూటింగ్ ప్రారంభోత్సవానికి హాజరైన ప్రముఖులు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

మంగళవారం నాడు స్థానిక శ్రీరామ్ నగర్ 10వ రోడ్డు శ్రీ శ్రీ విద్యాసంస్థల అధినేత శ్రీ శ్రీ శర్మ ఆధ్వర్యంలో తేరాకెక్కుతున్నటువంటి "ప్రియమైన శత్రువు" అను చిత్ర షూటింగ్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి , మాజీ శాసనసభ్యులు,సినీ నిర్మాత అంబికా కృష్ణ, కరాటం రాంబాబు, కె.వి.సత్యనారాయణ, నారా శేషు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి నిర్మాణ పనులలో

## అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలి

- అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేసినట్టయితే నాణ్యతతో పాటు వేగవంతంగా జరుగుతాయి.
- గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగు పరచి, ఆరోగ్య కరమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి.
- జిల్లా స్థాయి సంఘ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ




ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

ఉభయ జిల్లాలో అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించి, ఆదర్శ జిల్లా పరిషత్తుగా తీర్చిదిద్ద వలసిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఛాంబర్లో జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగింది. జిల్లా పరిషత్తు సిఇవో, ఉభయ జిల్లాల అధికారులు, జిల్లా పరిషత్తు సభ్యులతో కలసి 1,2,4,7 వ స్థాయి సంఘ సమావేశాలలో శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. 3వ స్థాయి సంఘ సమావేశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరియు జడ్పీటీసీ సభ్యులు పోసిన శ్రీలేఖ, 5వ స్థాయి సంఘం చైర్మన్ జడ్పీటీసీ సభ్యులు మొడియం రామతులసి, 6వ స్థాయి సంఘం చైర్మన్ ఒ జడ్పీటీసీ సభ్యులు పెనుమాల విజయబాబు ఈ మూడు స్థాయి సంఘములు జిల్లా జెడ్పీ సిఈవో ఛాంబర్లో ఆయా అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంతో అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లా ముందుకు పరుగులు పెడుతుందని అన్నారు. ఇచ్చిన హామీలను దశలువారీగా నెరవేర్చుచున్నామని అన్నారు. జిల్లాను అభివృద్ధి పదంలో నడిపించుటకు అందరి సహకారంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అధికారులు పాత్ర చాలా కీలకం అని మనస్సుపెట్టి పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. జిల్లాలో త్రాగునీరు, సాగునీరుకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. మార్చి, ఏప్రిల్ మాసంలో గోదావరిలో నీటిమట్టం తగ్గుతుందని, ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఇప్పటి నుండే మొదలు పెట్టాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించామని తెలిపారు. పరీక్షా సమయంలో విద్యార్థులు చెయ్యి ఎత్తిన చోట బస్సులు ఆపు చెయ్యాలని, ఒక్క నిమిషం లేటుఅయినా పరీక్ష రాసేందుకు అనుమతి ఉండదు కనుక ఆర్టీసీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని, విద్యార్థులకు మంచి మార్క్లు వచ్చేలా ప్రత్యేక తరగతులను నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించామని అన్నారు. పారిశుధ్య పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపట్టాలని, తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు సంపద సృష్టించే కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించామని తెలిపారు. మండలాలలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ తప్పక పాటించాలని, అలా పాటించని అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు పనితీరు మరింత మెరుగు పరచుకుని, సమయపాలన పాటించి ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో మంజూరైన కొన్ని పనులు పెండింగులో ఉన్నాయని, వాటిని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్తు సమావేశాలకు ముఖ్యంగా ఆయా జిల్లాల నుండి అధికారులు హాజరు కాకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తూ, హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్పీ సిఈవో ను ఆదేశించామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, డిప్యూటీ సిఇవో కె.భీమేశ్వర్, ఉభయ జిల్లాల వివిధ శాఖలు అధికారులు, పలువురు జెడ్పిటిసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

బుధవారం 4, ఫిబ్రవరి 2026

# ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షపాతి

- పేద,మధ్య తరగతి వర్గాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్.
- ఎమ్మెల్యే బండారు కృషితో నియోజవర్గానికి సీఎం రిలీఫ్ ఫండ్ అధికంగా వస్తుంది.
- తెదేపా యువనాయకులు బండారు సంజీవ్.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షపాతి అని, అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని యువ నాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) యువనాయకుడు బండారు సంజీవ్ మంగళ వారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులందరికీ సీఎం సహాయ నిధి అందేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 14 మందికి రూ.6,33,032ల విలువైన చెక్కులు, రావులపాలెం మండలానికి చెందిన 19మందికి రూ.7,48,365ల విలువైన చెక్కులు, కొత్తపేటకు చెందిన 11మందికి రూ.5,79,508ల విలువైన చెక్కులు, ఆలమూరుకు చెందిన 13మందికి రూ.10,37,024ల విలువైన చెక్కులు అందించారు. ఇందులో రీయింబర్స్మెంట్ చెక్కులు 55, ఎల్వోసీలు 2 కాగా మొత్తం 57మందికి విలువైన చెక్కులు అందజేశారు.

## కోడి పందాలు స్థావరంపై డ్రోన్ సహాయంతో మెరుపు దాడి ఎస్ఐ.

ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని కరక గూడెం పంచాయతీ పరిధిలో గల పాలగుడెం గ్రామం అడవి ప్రాంతంలోని కోడిపందాలు ఆడుతున్నారని సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బొడ్డు రామ కృష్ణ డ్రోన్ కెమెరాల వారి సిబ్బంది సహకారంతో మెరుపు దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి మూడు కోడి పుంజులు మూడు వేల రెండు వందల రూపాయలు నగదును స్వాధీనపరచుకొనుట జరిగింది ఈ నలుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలియజేశారు.

## టిడిపి ప్రభుత్వంలో కాపులపై అధిక దాడులు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

కాపులంతా ఐక్యతగా ఉండి, టీడీపీ ప్రభుత్వం కాపులపై చేస్తున్న దాడులను ఐక్యంగా ఎదుర్కోవాలని కాపు జెఏసి మెంబర్, పేద్దెవం ఉప సర్పంచ్ తోట రామకృష్ణ పిలుపు నిచ్చారు. ఆ నాటి రంగ హత్య, మొన్న ముద్రగడ కుటుంభం పై దాడి, నిన్నటి అంబటి పై దాడి వరుస గా రాష్ట్రం లో కమ్మ, కాపు సామాజిక వర్గాల మధ్య ఎప్పుడూ రాజకీయ వైరుధ్యం నడుస్తూనే, దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. మాజీ మంత్రి అంబటి పై దాడి ని ఖండిస్తున్నామని అన్నారు. కాపులంతా ఏక దాటి పై ఉండి, మరో కాపు ఉద్యమానికి సన్నద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో వైకాపా లోని వివిధ పదవుల్లో ఉన్న కాపు ప్రతినిధులు పాల్గొన్నారు.

# వీఆర్వో యార్లగడ్డ ఏలియాకు ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో సోమవారం పదవీ విరమణ చేసిన వీఆర్వో యార్లగడ్డ ఏలియాకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆజూస్ డైరెక్టర్ డాక్టర్ యారగడ్డ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ ఏలియా మాట్లాడుతూ, వీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఎటువంటి మచ్చ లేకుండా విధులు నిర్వర్తించానని, నిధుల నిర్వహణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించానని తెలిపారు. పేదలు సహాయం కోరితే ఎప్పుడూ ఆశించకుండా సేవలు అందించానని, ఉద్యోగ విరమణ అనంతరం కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆజూస్ ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ సురేష్ కుమార్, ప్రెసిడెంట్ పలివెల సాల్మన్ రాజు, జాయింట్ సెక్రెటరీ అయినవిల్లి విజయబాబు, దయాకర్ కొమ్మర, లక్ష్మణరావు, పనసయ్య, కొమ్మర రాజు, ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడెల్లి సురేష్, కోనసీమ జిల్లా కోశాధికారి చంద్రమల్ల సుధాకర్ బాబు, యూటీఎఫ్ నాయకులు విజయభాస్కర్, వైఎస్ఆర్‌పీ నాయకులు నేకూరి రాజేష్ కుమార్, చదలవాడ మసేన్, ఆజూస్ స్వచ్ఛంద సంస్థ సలహాదారులు కొల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారు కృషితో 7 ఆలయాల నిర్మాణానికి శ్రీవాణి ట్రస్ట్ నిధులు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో కొత్తపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శ్రీరామాలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నిధులు మంజూరయ్యాయి. మూడు మండలాల్లో మొత్తం 7 ఆలయాల నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరైనట్లు వెల్లడైంది. ఆత్రేయపురం మండలంలో వద్దిపర్రులో శ్రీ రామాలయ నిర్మాణానికి రూ.10 లక్షలు, మెర్లపాలెంలో శ్రీ కోదండ రామాలయానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. రావులపాలెం మండలంలో గోపాలపురం శ్రీ రామాలయానికి రూ.10 లక్షలు, దేవరపల్లి (గెడ్డం వారిపాలెం)లో శ్రీ రామాలయానికి రూ.10 లక్షలు, లక్ష్మీపోలవరం బీసీ కాలనీలో శ్రీ కోదండ రామాలయానికి రూ.15 లక్షలు కేటాయించారు. అలాగే కొత్తపేట మండలంలో గంటిలో శ్రీ రామాలయ నిర్మాణానికి రూ.10 లక్షలు, మద్దెల మెరక గ్రామం ఎస్సీ కాలనీలో శ్రీ రామాలయానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామాల్లో ఆలయాల నిర్మాణం పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అవకాశం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రభుత్వం, టీటీడీ సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ముద్రగడ వ్యాఖ్యలు ద్వేషంతోనే...

-కొత్తపేట టీడీపీ నేతల విమర్శ



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ద్వేషంతోనే ముద్రగడ పద్మనాభం లేఖలు రాస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతి అంశాన్ని కులం కోణంలో చిత్రీకరించడం ద్వారా కులవైషమ్యాలను రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు దేశవ్యాప్తంగా సంపాదిస్తున్న ప్రతిష్టను చూసి అసూయతో ఆయన ఇమేజ్‌ను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ముద్రగడ పదేపదే లేఖలు రాస్తున్నారని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ కుటుంబంపై అవమానకర వ్యాఖ్యలు జరిగినప్పుడు కులం గుర్తుకు రాని ముద్రగడ, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలపై వైసీపీ విమర్శలు చేసినప్పుడు కూడా స్పందించలేదని అన్నారు. రాజకీయ విమర్శలు రాజకీయాల వరకే పరిమితం చేయాలని, కులాన్ని అడ్డం పెట్టుకుని మాట్లాడటం మానుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కొత్తపేట నియోజకవర్గ టీడీపీ నేతలు కంఠంశెట్టి శ్రీనివాసరావు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు, బూత్ కన్వీనర్ ముద్రగడ ఫణి, నిమ్మకాయల చిన్నయ్య నాయుడు పాల్గొన్నారు.

## జీ రామ్ జి ఉపాధి పథకంపై విష ప్రచారం నమ్మొద్దు : బిజెపి



ప్రజాభూమి ప్రతినిధి–చింతూరు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి జీ రాంజీ గా ప్రకటించిందని ఇది హర్షణీయమని దీనిపై కొన్ని రాజకీయ పార్టీలు విష ప్రచారం చేస్తున్నాయని వాటిని ప్రజలు నమ్మొద్దని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య, బిజెపి చింతూరు మండల మాజీ అధ్యక్షులు దాసరి వెంకట సూర్య రమణారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. వందరోజుల పనిని 125 రోజులకు ప్రభుత్వం పెంచి రోజుకు ఇస్తున్న కూలికి అదనంగా 50 రూపాయలు పెంచిందని ఇది ఎంతగానో ప్రజలకు ఉపయోగమని పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్లో కాకుండా వ్యవసాయం లేని రోజుల్లో 125 రోజుల పని 125 రోజులు పని కల్పిస్తున్నారని, అలాగే ప్రతి 15 రోజులకు ఇస్తున్న వేతనాన్ని, ఏడు రోజులకే ఇచ్చే విధంగా మార్పులు చేస్తూ ప్రతి సంవత్సరం రెండుసార్లు, ఆరు నెలలకు ఒకసారి సోషల్ ఆడిట్ జరిగే విధంగా ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఈ విధమైన మంచి పనిని చెడుగా చేసి ప్రజల్లో మెప్పు పొందాలంటే కుదరదని, అలా విష ప్రచారం చేసే వారికి ప్రజలే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారథ్యంలోఎన్డీఏ కూటమి విజయ డంకా మోగిస్తుందని, దీనికి తిరుగులేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కోట్ల వెంకన్న, మహిళా నాయకురాలు జారే బోజ్జమ్మ, శ్యామల లక్ష్మణరావు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మహమ్మారి నుండి భావి భారత పౌరులను కాపాడుకుందాం

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపి మూర్తి

ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు.

భారతదేశంలో భావి భారత పౌరులను గంజాయి మహమ్మారి నుండి కాపాడుకోవాలని గంజాయి రహిత భారతదేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని టీచర్స్ ఎమ్మెల్సీ గోపి మూర్తి మంగళవారం చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా గోపి మూర్తి మాట్లాడుతూ గంజాయి దురలవాట్లకు బానిసలైన విద్యార్థులు పౌరులు తీవ్ర అనారోగ్య పాలై ఆర్థికంగా ఆరోగ్యపరంగా కూడా నష్టపోతున్నారని భయంకరమైన ఈ దూరాలవాటు నుండి దూరంగా ఉండాలన్నారు. గంజాయి వ్యసనం వలన మనిషి తన మనుగడను మర్చిపోయి విచక్షణ రహితంగా ప్రవర్తిస్తాడని, గంజాయి పేరేపిత వ్యక్తులు ఎటువంటి దుర్మార్గాలకైనా వెనుకాడారని గంజాయి మత్తుకు బానిసలైన వారు దానిని పొందుటకై ఎంతటి భయంకరమైన పనులైన చేయడానికి వెనుకాడాలని అన్నారు. దేశ భవిష్యత్తు యువత మీదే ఆధారపడిందని యువత మత్తు పానీయాలకు బానిసైతే దేశ మనుగడే దెబ్బ తింటుందని యువకులు భావి భారతానికి ఎంతో అవసరమని అందుకే మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం గంజాయి అలవాటు వల్ల జరిగే విపత్కర పరిణామాలతో కూడిన కరపత్రాన్ని విద్యార్థులకు అందజేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పండ కృష్ణయ్య, ఎస్ నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు పి పెంటమ్మ, ఎస్ సుబ్బయ్య, కే నాగరాజు, భద్రయ్య, సుజాత, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

రాష్ట్రం లో ఎన్డీయే ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామం లో సీసీ.రోడ్ల అవసరతను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు గుర్తించి 31 లక్షల రూపాయల పనులకు అవకాశం కల్పించారని టీడీపీ నాయకులు కైగాల శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామంలో 6 చోట్ల సీసీ రోడ్లకు ప్రతిపాదనలు, నిధులు మంజూరు కు ఎమ్మెల్యే కృషి చేశారని, గ్రామం లో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలతో దాదాపుగా గ్రామం లో రోడ్ల నిర్మాణం అవసరం పూర్తిగా తీరినట్లే నని, అభివృద్ధి జరిగినట్లేనని శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామం లో పనులు అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న తీరు నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.

## సర్పంచులు మద్దత్తు కోరుతూ వారధి సాధన కమిటీ వినతి పత్రాలు.

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు



రామచంద్రపురం నియోజకవర్గం వారధి సాధన కమిటీ ఆధ్వర్యంలో కోటిపల్లి ముక్తీశ్వరం రోడ్ మార్గ వంతెన నిర్మాణ సాధన కోసం పార్టీలకతీతంగా అందరీ మద్దతును కోరుతూ పంచాయి తీలో తీర్మానం చేయాలని పలు పంచాయితీ గ్రామ సర్పంచ్ లను కలిసి వినతి పత్రం అందజే శారు. ఈమేరకు మంగళవారం ఇందులో భాగంగా హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,అన్నాయిపేట సర్పంచ్ పెమ్మిరెడ్డి రామకృష్ణ, పెనుమళ్ల సర్పంచ్ సూరంపూడి సుబ్బలక్ష్మి, అంద్రంగి సర్పంచ్ తదితర పంచాయితీ సర్పంచ్ లను కలవడం కోటిపల్లి – ముక్తేశ్వరం రోడ్ బ్రిడ్జి నిర్మాణం కోసం వివరించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు స్పందించి వారి పూర్తి మద్దతును తెలియజేస్తూ పంచాయితీల్లో తీర్మానం చేస్తామని హామీ ఇచ్చినట్లు సాధన కమిటీ సభ్యులు ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారధి సాధన సమితి అధ్యక్షుడు సలాది సతీష్ నాయుడు,ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి సతీష్ రావు, కార్యదర్శి ఆకేటి శ్రీకృష్ణ, సభ్యులు వాద్రేవు వెంకటరావు,అమ్మాజీ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చెంతనే రవాణా సేవలు: డీ.టీ.ఓ.

- అవగాహన అనంతరం లెర్నింగ్ లైసెన్స్ లు అందజేత
- జిల్లాలో ప్రథమంగా రామచంద్రపురంలో శ్రీకారం.
- దశలవారీగా అన్ని కళాశాలల్లో ఏర్పాటు.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రహదారి భద్రత నేపథ్యంలో 18 సం:లు నిండిన విద్యార్థుల సౌలభ్యం కోసం వారు చదువుతున్న కళాశాలలోనే లెర్నింగ్ లైసెన్స్ కోసం స్లాట్ ఏర్పాటు చేసి, అవగాహనా తరగతులు నిర్వహించి టెస్ట్ ద్వారా లెర్నింగ్ లైసెన్స్ ఇచ్చే వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం వి.ఎస్.ఎమ్ డిగ్రీ కళాశాలలో రవాణాశాఖ శ్రీకారం చుట్టింది. చాలామంది విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ బైక్ నడుపుతున్నారని, లెర్నింగ్ లైసెన్స్ టెస్ట్ నిమిత్తం కార్యాలయానికి వచ్చినపుడు విద్యార్థులు తరగతులకు హాజరుకాలేక పోతున్నారన్న విషయాన్ని గ్రహించి రవాణాశాఖ కాలేజీ యాజమాన్యం సంయుక్తంగా విద్యార్థులు తల్లితండ్రుల సహకారంతో విద్యార్థుల చెంతనే ఆయా కళాశాలలో రవాణాశాఖ ఈ సౌలభ్యం కల్పించిందని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు.కాలేజీ యాజమాన్యం సహకారం, స్థానిక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ నేత్రుత్వంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని మొదటిరోజు 50 మంది విద్యార్థులకు లెర్నింగ్ లైసెన్స్ లు స్లాట్ బుక్ చేసి, టెస్ట్ ద్వారా లెర్నింగ్ లైసెన్స్ లు అందజేశామని డీ.టీ.ఓ తెలియచేశారు. త్వరలోనే జిల్లాలో అన్ని డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు ఈ సౌలభ్యం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి తల్లితండ్రులు మంచి స్పందన వచ్చిందనిఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.



# ఉద్యోగుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది

### సి.ఐ.టి.యు

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.



కార్మికుల, ఉద్యోగుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, సి.ఐ.టి.యు జిల్లా నాయకురాలు రాజేశ్వరి, మండల కన్వీనర్ గొర్రె రాజు కేంద్ర ప్రభుత్వన్నీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల ఫిబ్రవరి 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో మంగళవారం వి.ఆర్. పురం మండలంలో సమ్మె నోటీసులు అందజేశారు. రేకపల్లిలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎం.ఈ.ఓ కు, అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు నాయకులు ఈ నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా నాయకురాలు రాజేశ్వరి మండల కన్వీనర్ గొర్రె రాజు మాట్లాడుతూ ప్రధానంగా ఈ క్రింది డిమాండ్ల సాధన కోసం సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కనీస వేతనం నెలకు కనీస వేతనం 26,000 గా నిర్ణయించాలనీ, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనీ, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలనీ, ప్రైవేటీకరణ నిలిపివేత, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలనీ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనీ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలనీ,"మిడ్ డే మిల్స్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి, ఉద్యోగుల హక్కుల రక్షణకు ఈ సమ్మె అత్యంత కీలకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సి.ఐ.టి.యు నాయకులు నూతన, ముత్తమ్మ, సురేఖ జ్యోతి, సురేఖ, శైలు, ఆశ వర్కర్స్, మిడ్ డే మీల్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు

మండల కేంద్రమైన కుక్కునూరులో మండల అభివృద్ధి కార్యాలయం నందు తోపుడు బండ్లను సోమవారం నాడు ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తడి చెత్త ,పొడి చెత్త తోపుడుబండ్లను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వాటి గురించి అవగాహన కల్పించి స్వచ్ఛందంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులే ముందు వరుస వీరులని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుకునూర్ ఎంపీపీ గీతావాణి టిడిపి మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు జనసేన మండల అధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్ ఉపసర్పంచ్ పిచుక రాజు చుంచు సత్యనారాయణ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ ఎం వెంకన్న బ కార్మికుల పాల్గొన్నారు

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 04 ఫిబ్రవరి 2025


## పదవీ విరమణ పొందిన త్రీటౌన్ ఎస్సై వెంకటేశ్వర్లుకు సన్మానం: జిల్లా ఎస్పీ



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం
జిల్లా ఎస్పీ పి.జగదీష్ అనంతపురం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన సి. వెంకటేశ్వర్లును (రమణ) మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. జూలై 1989 న పోలీస్ శాఖలో సేవలు ప్రారంభించిన వెంకటేశ్వర్లు 2010 లో హెడ్ కానిస్టేబుల్‌గా 2014లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా 2020లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతులు పొందుతూ దాదాపు 35 సంవత్సరాల పాటు క్రమశిక్షణ, అంకితభావంతో పోలీస్ శాఖకు విశిష్ట సేవలు అందించారు. తన సేవా కాలంలో ఉత్తమ పనితీరుకు గాను 20 +ూజులు, 10 నగదు బహుమతులు పొందారు. ఆయన సేవలను ఈసందర్భంగా గుర్తు చేసుకుని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. డిపిఓ లోని తన ఛేంబర్లో జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఎస్సై వెంకటేశ్వర్లను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఆయన భవిష్యత్ జీవితం ఆరోగ్యం, ఆనందం, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి, త్రీటౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ , ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్ , జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిమాను ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుందాం ఎమ్మెల్యే



ప్రజా భూమి ఎన్ పి కుంట
ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగా వైభవంగా జరిపి ప్రపంచంలో గుర్తుండి పోయేలా ఈ ఏడాది నిర్వహించాలని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మండలంలోని గూటిబైలు గ్రామం అతిథి గృహం మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామస్తులతో ఉత్సవ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇప్పటివరకు ఈ ఉత్సవానికి ఎంతమంది హాజరవుతారు ఈ ఉత్సవాలు ఎలా జరుగుతాయి ఇన్ని రోజులు జరుగుతాయి అనే అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అధికారులను సమన్వయం చేసుకొని ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఘనంగా జరుపుకోవాలని మీరందరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి నోట తిమ్మమర్రిమానుని అభివృద్ధి చేయాలని ఆయన సంకల్పంతోనే ఈ ఏడాది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రపంచంలోనే గుర్తుంది పోయేలా చేయాలన్నారు. గతంలో లాగా రహదారి ఇరువైపుల దుకాణాలు ఏర్పాటు చేయడం వసతులు కల్పించడంలో మంచి గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇక్కడ విచ్చేసిన భక్తులకు ఎలాంటి అన్నదాన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తానే హాజరైన భక్తులకు, పర్యాటకులకు అన్నదాన ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి, ఆర్డీవో వివిఎస్ శర్మ, కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ , డి ఎల్ డి వో వెంకటరత్నం, తాసిల్దార్ దేవేందర్ నాయక్, ఎంపీడీవో పార్థసారథి, డిపో మేనేజర్ మైనుద్దీన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగేంద్ర నాయక్, సిడిపిఓ రాధిక, డివిజన్ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నేడే శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలు.. అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ శర్మ.



ప్రజా భూమి, ధర్మవరం
ధర్మవరం పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శివాలయం వీధి వద్ద గల శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానంలో బుధవారం సాయంత్రం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ్ శర్మ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భక్తాదులు, పట్టణ ప్రజలు, శివ దీక్ష మాల ధారణ భక్తులు తమ సహాయ సహకారాలను అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇదే రోజు సాయంత్రం గ్రామోత్సవ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. కల్యాణోత్సవ ఉభయ దాతలకు ప్రత్యేక పూజలతో పాటు ఘనంగా సత్కరణ కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. కావున పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## టిడిపి నుండి వైకాపాలోకి చేరిక

### -కండువాలు వేసి ఆహ్వానించిన దీపిక



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో మంగళవారం లేపాక్షి మండలానికి చెందిన పలువురు టిడిపి వీడి వైకాపా లోకి చేరారు. లేపాక్షి మండలం ఓబులాపురం హరి, కల్లూరు రవి తదితరులు వైకాపాలోకి చేరగా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి ఆయా నాయకులకు పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం అసెంబ్లీ పరిశీలకులు ఫయాజ్ భాష, లేపాక్షి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి కట్ల భాష, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్, మ్యుటేషన్లు, రీ సర్వే, స్పెషల్ సిఎస్ సమీక్ష



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం
విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), ఐవిఆర్ఎస్, మ్యుటేషన్లు, రీ సర్వే, ఫిబ్రవరిలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డిఆర్ఓలు, ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీఎల్ఏ, స్పెషల్ సిఎస్ జయలక్ష్మితో కలిసి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ (రెవెన్యూ) సాయిప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాంచజన్య భారతి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
భారతి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి పాంచజన్య భారతి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు మంగళవారం పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక కానుకలు పంపిణీ చేశారు. పాఠశాల ఏఓ భాస్కర్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కొట్లూరులో ఉన్న అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదే సందర్భంగా పాఠశాలలో సువర్ణ భారతి కళాశాల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, ఏఓ రాము, వరుణ్ తదితరులు భారతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సందీప్, అకాడమిక్ డైరెక్టర్లు స్మిత, నందిత, కరస్పాండెంట్ నందకుమార్, హెచ్ఎం గాయత్రి, ఏహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, అబ్దుల్ రజాక్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంటిచూపుపై జాగ్రత్తలు వహించాలి

### -విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
విద్యార్థులు కంటి జబ్బులు, కంటి చూపు పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. మంగళవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు చేసి అవసరమైన విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా అంబేద్కర్ పాఠశాలలో కూడా ఆరేళ్ల నుంచి 18 ఏళ్లలోపు చదివే విద్యార్థులకు గత ఏడాది జులై నుంచి నవంబరు వరకు పారా మెడికల్ ఆప్తమాలిక్ అధికారులు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాలలో ఉన్న 629 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా అందులో 72 మందికి కంటిచూపు సమస్యలతో బాధపడుతున్నారని, వారికి కంటి అద్దాలు అవసరమైనట్టు నిర్ధారించారు. ఈ మేరకు ఆయా విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. చదివేటప్పుడు అక్షరాలు సరిగా కనిపించకపోవడం, దూరంగా ఉన్న వస్తువులు సరిగ్గా కనిపించకపోవడం, దగ్గరి వస్తువులు అస్పష్టంగా కనిపించడం, చూపు మసకబారడం, ఒక కంటి చూపు మందగించడం, కళ్ళు ఎర్రబడటం, దురద, నీరు కారడం తదితర సమస్యలు ఈ కంటి అద్దాలు పెట్టుకోవడం వలన తొలగిపోయి, స్పష్టంగా దృష్టి కనిపిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి, ఆఫ్తాలిమిక్ ఆఫీసర్ వెంకటసుబ్బారావు, స్టాఫ్ నర్స్ పద్మజ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

### -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రజోపయోగ కార్యక్రమాల నిర్వహణలో రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం సేవా కార్యక్రమాల్లో భాగంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్యమే మహాభాగ్యమన్న నినాదంతో మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో పాదచారులకు వైద్య, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రక్త పరీక్ష, రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. సుమారు 142 మందికి ఈ సేవలు అందించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సైతం వైద్య సేవలు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు వైద్య, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి మరిన్ని సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత వైద్యులు దివాకర్, డా. డి. సి. వెంకటరమణ, గోవర్ధన్ రెడ్డి, సుబ్బారావు, వెంకటరమణ,రోటరీ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ కార్యదర్శి శ్రీధర్ గౌడ్, శ్రీ సత్య సాయి జిల్లా సహాయ గవర్నర్ నంబూరి సుమంత్, రోటరీ సభ్యులు వరదరాజులు, శ్రీనివాసులు, అరుణ్ కుమార్, నారాయణ, పవిత్ర, రమేష్, గోపాల కృష్ణ, జగదీష్, విద్యా, విజయ్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

### -సమ్మె నోటీసు అందజేసిన ఆశా వర్కర్లు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియూ నాయకులు కోరారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు చేపడుతున్న సమ్మెలో భాగంగా మంగళవారం ఆశా వర్కర్లు వైద్యాధికారులు కిరణ్మయి, ఉషారాణిలకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రాము మాట్లాడుతూ, ప్రభుత్వం ఆశా కార్యకర్తలను కార్మికులకు గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అలాగే కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశలుగా మార్పు చేయాలనే ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, నియమాకాలు ప్రభుత్వమే చేపట్టాలని కోరారు. అదే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆశా వర్కర్స్ గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి కార్మికులుగా పరిగణిస్తూ అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో ఆశా వర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు కల్పన, జిబీనా, బీబీజాన్, తనూజ, అనిత, నాగమణి, హసీనా, అలివేలమ్మ, రూపా దేవి, శైలజ, అయిషా, యశోదమ్మ, జ్యోతి, గాయత్రి, సావిత్రమ్మ, శాంతమ్మ, దేవి, ఉష, భారతిల త్రివేణి, నళినాక్షి తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ నాగభూషణం మృతి వైకాపాకు తీరని లోటు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి



ప్రజాభూమి, ధర్మవరం
ధర్మవరం పట్టణం 17వ వార్డు సంజయ్ నగర్ కు చెందిన వైసీపీ నాయకుడు బుగ్గ నాగభూషణం (55) అనారోగ్య కారణంగా మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నాగభూషణం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాగభూషణం కుటుంబ సభ్యుల్ని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పరామర్శించారు. వైయస్ఆర్సీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మాసపల్లి సాయికుమార్, నీలురు ప్రకాష్, గద్దం కుల్లాయప్ప, చౌడప్ప, దేవరకొండ రమేష్, మహేష్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిగ్నల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తాం

### -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని ప్రధాన కూడలిలో సిగ్నల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసే ఏజెన్సీ ప్రతినిధులతో కలిసి మున్సిపల్ చైర్మన్ ప్రధాన కూడళ్లను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో ప్రథమ ప్రాధాన్యతగా రహమత్ పురం సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మూడు సర్కిల్ లలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీంతో పట్టణ ట్రాఫిక్ ను నియంత్రణ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. పట్టణవాసులకు సిగ్నల్ వ్యవస్థ పై పూర్తిస్థాయిలో అవగాహన ఉండదని, దీనికోసం సిగ్నల్ వ్యవస్థపై అవగాహన కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే నిబంధనల మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. పట్టణ వాసులందరూ ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన పెంచుకొని, నిబంధనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజేంద్ర, టిడిపి నాయకులు డైమండ్ బాబా, పోలీస్ శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్‌కు పోటీలకు ఆరుగురు రిషి విద్యాలయ విద్యార్థులు ఎంపిక



ప్రజా భూమి, ధర్మవరం
ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర కాలేజ్ గ్రౌండ్‌లో సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 80 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ధర్మవరంలోని రిషి విద్యాలయ డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్‌కు పోటీలకు ఎంపికల్లో రిషి విద్యాలయ నుంచి 7వ తరగతికి చెందిన కె. ధర్మేంద్ర రెడ్డి, పి. షణ్ముఖ్ కుమార్ రెడ్డి, ఎం. ధరణేష్ రెడ్డి, ఎస్.వి సిరి, ఎల్.దక్షా, ఏ. హర్షిత రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యినశీదుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి విజయాలు రిషి విద్యాలయ మరెన్నో సాధిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సి ఏ ఓ రవీంద్ర మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, చదువుతో పాటు ఆటల్లోనూ విద్యార్థులు రాణించేలా రిషి విద్యాలయ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ... క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం పెరుగుతుందని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రమశిక్షణతో, పట్టుదలతో సాధన చేస్తే రాష్ట్ర స్థాయిలో మంచి విజయాలు సాధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ రంగారెడ్డి, ఉపాధ్యాయులు, పి ఇ టి గణేశ్ ను ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని "ఆల్ ది బెస్ట్" తెలిపారు.

## నేడు ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో మెగా జాబ్ మేళా

### -హాజరుకానున్న బహుళ జాతి కంపెనీలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్. కళాశాలలో బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు ఈ జాబ్ మేళాను నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సుమారు 12 బహుళ జాతీయ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు చెప్పారు. కళాశాల ఆవరణలోని ఎంబీఏ విభాగంలో 9 గంటలకు జాబ్ మేళా ప్రారంభం అవుతుంది అని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెగా జాబ్ మేళాలో ఎఫ్ఈఎంఎంవిఈఈ గ్రూప్, అనుదీప్ ఫౌండేషన్, సైన్ టెక్, భారత్ సుముఖి, అపోలో ఫార్మసీ, క్యాడ్ మ్యాక్స్, బిగ్ బాస్కెట్, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్ కాన్, ఏసిపి, ఎల్ఎంఎస్ లాంటి 12 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నట్టు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, బి. ఫార్మసీ /ఎం.ఫార్మసీ, నర్సింగ్/ ఏదైనా డిగ్రీ , బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈమెగా జాబ్ మేళా లో ఎంపికైన అభ్యర్థులకు నెలకి రూ.10 వేల నుండి రూ. 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలతో హాజరు కావాలన్నారు.

## ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం
ఆత్మకూరు మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) అర్జీలను ఎలా పరిష్కరిస్తున్నారు, ఇంటిగ్రేటెడ్ క్యాస్ట్ సర్టిఫికెట్ల మంజూరు, రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ఏ విధంగా చేపడుతున్నారు, తదితర అంశాలపై తహసీల్దార్, డిటి, తదితరులతో జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారాన్ని మరింత మెరుగుపరచాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ క్యాస్ట్ సర్టిఫికెట్ల మంజూరుకు సంబంధించి వీఆర్వో లాగిన్, ఆర్ఐ, తహసిల్దార్ లాగిన్ మంజూరు, రిజెక్టెడ్ పై దృష్టిసారించాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సజావుగా చేపట్టాలని, ఆయా గ్రామాల్లో ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా రీసర్వే వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనాయక్, డిప్యూటీ తహసీల్దార్ బాలమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీహరి, వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## లేపాక్షి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

### ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్.



ప్రజా భూమి, లేపాక్షి:
వీరభద్రాలయంలో ఈనెల 14 నుండి నిర్వహించనున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. మంగళవారం వీరభద్రాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి అధ్యక్షతన ఉత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, గత ఏడాది కంటే ఈ ఏడాది ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామన్నారు. గ్రామస్తుల సహకారంతోనే ఉత్సవాలు చేద్దామన్నారు. ముందస్తు ప్రణాళికను సిద్ధం చేద్దామన్నారు. లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ,వీరభద్ర అన్నదాన సత్రం కమిటీ సభ్యులు రాంప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ లు ఐకమత్యంగా ఉత్సవాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ,బిజెపి మండల అధ్యక్షులు నరసింహామూర్తి, జనసేన మండల అధ్యక్షులు బాలాజీ, ఈడిగ రమేష్, సురేష్, మంజు పురావస్తు శాఖ అధికారి రాము, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం నా అదృష్టం

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాయచోటి పట్టణంలో ఆవిష్కరించడం నా అదృష్టమని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటిలో ప్రజా సంఘాలు రాయచోటి తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఉదయం ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త అయిన అంబేద్కర్ గారి ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని ఇలాంటి విగ్రహాలు ఎన్ని పెట్టిన తక్కువేనని అంబేద్కర్ తన కుటుంబ బాగోగులు కూడా చూసుకోకుండా దేశం కోసం సర్వం త్యాగం చేశారని ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడిచి ఒక మంచి సమాజాన్ని మనం నిర్మించుకోవాలని ఆయన అన్నారు. మనుషుల మధ్య జాతుల మధ్య మతాల మధ్య ఏర్పడే ఏ సమస్యకైనా పరిష్కారాన్ని చూపే విధంగా మనుషులందరూ సమాన హక్కుల అనుభవించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారని ఆయన అన్నారు. అంటరానితనం అమానుషమని అలుపెరగని పోరాటం అంబేద్కర్ చేశారని, దేశంలోనూ రాష్ట్రాలలోనూ కార్యనిర్వాహక వ్యవస్థలు ఎలా నడవాలి ఆ వ్యవస్థలు తప్పులు చేస్తే న్యాయవ్యవస్థ ఎలాంటి చర్యలు తీసుకోవాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా నడవాలి ఇలాంటి విషయాలన్నీ కూడా ప్రపంచంలో ఏ రాజ్యాంగంలో లేని విధంగా భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని ఆయన కొనియాడారు. అమెరికా పార్లమెంటులో సైతం అంబేద్కర్ విగ్రహాన్ని పెడుతుంటే రాయచోటిలో ప్రజా సంఘాలు తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పెట్టుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని గత ప్రభుత్వం దాచిపెట్టి ఎక్కడ ఉందో కూడా చెప్పకుండా వారిని సతాయించారని భారతరత్న విగ్రహాన్ని ఎమ్మార్వో ఆఫీస్ లో దాచిపెట్టి అవమానపరిచారని ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శించారు. గత ప్రభుత్వం ఎక్కడ నుండి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారో అదే స్థలములో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. అంతకుముందు సభా అధ్యక్షత వహించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు టి. ఈశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పుడు కూడా రాయచోటికి ఎమ్మెల్యేలు గా ఎన్నికైన ఎవ్వరూ కూడా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు డిమాండ్ తీర్చలేకపోయారని మండపల్లి రాంప్రసాద్ రెడ్డి కే దక్కిందని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎక్కడైతే అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారు అదే స్థానంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తన హామీలు నిలబెట్టుకున్నందుకు మంత్రి మండిపల్లికి ప్రజాసంఘాలు రుణపడి ఉంటాయని ఈశ్వర్ అన్నాడు. ఈ కార్యక్రమంలో విగ్రహ ఆవిష్కరణ కమిటీ నాయకులు రామాంజనేయులు ఏజీఎం రమణయ్య జీవానందం గిరిబాబు యాదవ్ టిడిపి నాయకులు విశ్వనాథ నాయక్ న్యాయవాది రెడ్డయ్య నాగ ముని చల్లారెడ్డయ్య బీవీ రమణ మల్లికార్జున ఏ పీ ఎఫ్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి అబ్బవరం హరిబాబు, ఇలియాస్ భాష శ్రీనివాసులు రమేష్ భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య రెడ్డప్ప మారుతి జగన్మోహన్ హరిబాబు ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ రామచంద్ర రోశయ్య ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు

# గోని గుంట్ల కోటేశ్వరరావు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అంబటి రాంబాబు కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## -వైస్సార్సీపీ పులివెందుల నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ డిమాండ్



ప్రజాభూమి, వేముల

మాజీ మంత్రి అంబటి రాంబాబు పై మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మాజీ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని. దీనిపై బహిరంగ క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ డిమాండ్ చేశారు. కొన్ని పదాలు చెప్పడానికి కూడా వీలు కానీ పదాలను కోటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను చాలా దారుణంగా ఉన్నాయి అన్నారు. ఆయన వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అంబటి రాంబాబుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని చాగలేటి భాస్కర్ డిమాండ్ చేశారు. నిజంగా దివ్యాంగుల పట్ల కోటేశ్వరరావుకు ప్రేమ ఉంటే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు ఎందుకు భర్తీ కావడం లేదని ప్రశ్నించారు. దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు ఎందుకు మంజూర కావడం లేదనిఅన్నారు. త్రీ వీలర్ స్కూటీలు ఎందుకు మంజూరు చేయలేదని అన్నారు. సీపీసీ వెంటనే తెరిపించి దివ్యంగుల కు ఉపకరణా వెంటనే అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దివ్యాంగులను నిందిస్తే సెక్షన్ 92 ఎక్కడ ఏ పోలీస్ స్టేషన్లో కూడా కేసు నమోదు చేయలేదన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలు దివ్యాంగులకు ఉన్నాయని గుర్తు చేశారు. వాటినిఎ పరిష్కరించే విధంగా ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. ఆయన చెప్పుకునే విధంగా దివ్యాంగులకు పెంచిన పింఛన్ కూటమి ప్రభుత్వం ది కాదన్నారు. కేవలం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే అన్నారు. కోటేశ్వరరావు వెంటనే క్షమాపణ చెప్పి దివ్యాంగుల సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు.కోటేశ్వరరావు ఇలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఇష్టాను రీతిలో మాట్లాడితే తామే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో దివ్యాంగుల హక్కుల సాధన దిశగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వంపై రాజీలేని పోరాటం సాగిస్తుందని తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని తహాశీల్దార్ కు కాలనీవాసులు వినతి

## ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తాం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోనీ రాజారెడ్డి కాలనీలో నూతన దేవాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని రాజారెడ్డి కాలనీవా సులుమాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి మంగళవారం కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ రాజారెడ్డి కాలనీ వాసులతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నజీర్ అహ్మద్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయం నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించాలని ఆయనను కోరారు. దేవాలయానికి స్థలాన్ని కేటాయిస్తేఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు అవసరమైన సహాయ సహకారా లు అందిస్తానని అయినా హామీ ఇచ్చారు. ఆలయ స్థలం ఇప్పించేందుకు,నిర్మాణానికి సహకరించేందు కు చొరవ చూపుతున్న తూగుట్ల మధుకు ఆలయ కమిటీ సభ్యులు, ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, లోక్ నాథ్ రెడ్డి, త్రిలోకనాథ్ రెడ్డి, కుమారు, రంగస్వామి, శివ,సూరి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి పుష్పయాగం

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకట రమణ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం వెంకటరమణ స్వామికి పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి ఉత్సవ విగ్రహాలకు ముందుగా అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించి అనంతరం పుష్పయాగాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుష్పయాగాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వరదాచార్యులు మాట్లాడు తూ బ్రహ్మోత్సవాలలో భాగంగా తెలిసి తెలియని తప్పుల దోష నివారణకు, ప్రకృతి వైపరీత్యాల నుండి లోకాన్ని రక్షించడానికి ఈ పుష్ప యాగం చేస్తారు అని ఆయన తెలిపారు.

# నేడు జరగబోయే వెంకట రమణుని కళ్యాణం చూద్దాం రారండి-భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం

## పిలుపునిచ్చిన బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత సుబ్బారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ పద్మావతి వెంకట రమణ ఆలయంలో గత వారం రోజులుగా జరుగుతున్నటువంటి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు బుధవారం పద్మావతి వెంకటరమణ ని కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర దక్షిణ ద్వారం దాత , అన్నదాత బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి బ్రదర్స్ ఆహ్వానం పలికా రు. ఈ సందర్భంగా బి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘ మాసంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో కలియుగ దైవం మా ఇంటి ఇలవేల్పు శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో స్వామి వారిపై భక్తి భావంతో సొంత నిధులతో స్వామివారి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు అదేవిధంగా శ్రీవారి కళ్యాణం కమనీయంగా వేద పండితులచే నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పులివెందుల నియోజకవర్గం ప్రజలు స్వామివారి కళ్యాణం తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# సెల్ ఫోన్ వద్దు.. పుస్తకాలే ముద్దు

## -సీఐ సీతారామిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



విద్యార్థుల చేతిలో సెల్ఫోన్ వద్దు, పుస్తకాలే ముద్దు అని అర్బన్ సీఐ సీతారామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విద్యాధరి పాఠశాలలోని విద్యార్థులకు సెల్ఫోన్ వాడకం పై కలిగే నష్టాలు, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు తదితర వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ వాడటం వలన చదువుపై దృష్టి సారించ లేకపోతున్నారన్నారు. సెల్ ఫోన్ వాడడంతో కంటి సమస్యలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కొందరు ఘరానా మోసగాళ్లు మొబైల్ ఫోన్లకు నకిలీ లింకులు పంపుతారని అలాంటి లింకులను ఓపెన్ చేయాలని చూస్తే మన ఖాతాలో ఉన్న నగదును ఖాళీ చేస్తారన్నారు. అలాగే లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని అలా నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈవో భాను ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్ రెడ్డి, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో వచ్చిన అర్జీలను తాసిల్దార్ కు అందజేత



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలంలో ఇటీవల బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను రితేష్ రెడ్డి పి ఏ బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి రంగసముద్రం పంచాయతీ ఎంపిటిసి కల్వకూరి రమణ మంగళ వారం ఆయన లేఖతో కలిపి వచ్చిన అర్జీలను తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు.

# కులమతాలకు అతీతంగా పాలక మండలి ఏర్పాటు

## -మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా



కులమతాలకు అతీతంగా పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయ పాలకమండలి ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో వెలిసిన వీరభద్ర స్వామి దేవస్థానం నూతన చైర్మన్ బోర్డు మెంబర్లు ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ర్యాలీ తానా రోడ్డు,గాంధీ బజార్ నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి కూటమి నాయకులు, వ్యాపారస్తులు ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారస్తులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ మనోజ్ కుమార్, టిడిపి పట్టణాధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ భాష, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

ప్రజాభూమి, సిద్దవటం:



పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో రైతులు, ఎటువంటి రుసుము చెల్లించవద్దని డిఆర్ఓ, విశ్వేశ్వర నాయుడు తెలిపారు మండలంలోని, శాఖరాజు పల్లి రెవిన్యూ, మోహిద్దిన్ సాహెబ్ పల్లె గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మంగా తీసుకొని, రైతుల భూములు రీసర్వే చేపట్టి అర్హులైన రైతులకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ అర్హులైన రైతుల భూములు రీ సర్వే చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేపట్టామని రైతులు ఎలాంటి పైకం చెల్లించాల్సిన అవసరం లేదని రైతుల అపోహలు తొలగించి పుస్తకాలపై ఎవరి చిత్రం లేకుండా పంపిణీ చేపట్టామని తెలిపారు. ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల మీ భూమి, మీ హక్కు పేరుతో భూములు సర్వే చేయించి రాజముద్రతో కూడిన పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేపట్టడం జరుగుతుందని ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని రైతుల పట్ల ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొని భూముల హద్దులు ఏర్పాటు చేసి భూమి హక్కు నిర్ధారించి పుస్తకాలు పంపిణీ చేశామన్నారు, టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ గత పాలనలో మీ భూముల హక్కు పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి చిత్రం పెట్టి రైతుల భూముల హక్కులు కోల్పోయే విధంగా రైతులకు అన్యాయం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మీ భూమి మీ హక్కు అంటూ హద్దులను ఏర్పాటు చేసి రైతులకు భరోసా ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పాసు పుస్తకాలు పంపిణీ చేయడంపై రైతుల భూములపై హక్కులు కల్పించామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు, రాష్ట్ర దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ వీరభద్రుడు టిడిపి మండల అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు చలమయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు మండల సర్వేయర్ సోమశేఖర్, విఆర్వోలు, హరికృష్ణ, ప్రభాకర్ రెడ్డి, గౌస్ పీర్, రెవిన్యూ సిబ్బంది, మండల టిడిపి నేతలు, రైతులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ పై అసత్య ప్రచారాలు మానుకోండి

## వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి

ప్రజాభూమి, సిద్దవటం:



తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి అన్నారు. మండలంలోని భాకరాపేట గ్రామంలోని తన నివాసంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పవిత్రమైన తిరుమల, తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగినట్లు టిడిపి నేతలు పూటకో మాట మాట్లాడుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆమె మండిపడ్డారు. రాష్ట్ర మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టిడిపి అల్లరి మూకలు దాడి చేయడం సబబు కాదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు సక్రమంగా ప్రజలకు అందడం లేదని ఎద్దేవా చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తే ఉనికి కోల్పోతారని వైసీపీ పార్టీ నేతలపై తప్పుడు కేసులు బనాయించి బెదిరిస్తున్నారన్నారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేసిన బాగోతంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలాంటి చర్యలు చేపట్టలేదని మహిళల పట్ల గౌరం ఇదేనా అంటూ ప్రశ్నించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి పార్టీ విజయ ఢంకా మోగిస్తుందన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారినే కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు మండల కన్వీనర్ ఏకుల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాలు వెలిగించి, దిబ్బలు క్లీన్ చెయ్యండి సారూ...

ప్రజాభూమి, సిద్దవటం:



మండలంలోని మాధవరం-1 మేజర్ గ్రామ పంచాయతీలో వీధి దీపాలు వెలగడం లేదని సంవత్సర కాలంగా అడుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, చెత్త క్లీన్ చేసేవారు సరిగ్గా గ్రామంలో చెత్త శుభ్రం చేయడం లేదని బంగారు పేట, మాధవరం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను ఎన్నిసార్లు అడిగినా ఈరోజు చేస్తాం రేపు చేస్తాం అంటున్నారే తప్ప రిపేరు చేయించడం లేదని హరిత రాయ బారులు ఒకరోజు వస్తే వారం రోజులు రావడం లేదని దీంతో ప్రజలు ఏ వీధిలో చెత్త అక్కడ పడేస్తుండటంతో అపరిశుభ్రత ఏర్పడి దోమలు ఎక్కువై వృద్ధులకు, పిల్లలకు విష జ్వరాలు ప్రభలుతున్నాయన్నారు. వీధులలో లైట్లు వెలగకపోవడంతో రాత్రులు విష పురుగులు తిరుగుతున్నాయని కావున దయచేసి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దిబ్బలు తొలగించి, వీధి లైట్లు తయారు చేపించాలని ప్రజలు కోరుతున్నారు.

# వైకాపా నాయకులు రెచ్చగొడితే రెచ్చిపోవద్దు

## టిడిపి నాయకులు సంయమనం పాటించాలి

## మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, సంయమనం పాటించాలి అని వైకాపా నాయకులు రెచ్చగొడితే రెచ్చిపోకుండా ఉండాలని మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్టంలో జరుగుతున్న రాజకీయ అనుచిత వ్యాఖ్యలకు రెచ్చిపోవద్దు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగుదేశం నాయకులకు సూచించారన్నారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే శాంతి భద్రతలు ముఖ్యం అన్నారు. వైకాపా నాయకులు పనీపాట లేకుండా మాట్లాడు తున్నారని, వైకాపాలోని జోగి రమేష్, అంబటి రాంబాబు, పేర్ల నానిలు మంత్రులుగా పనిచేశారని, కానీ రాష్ట్రంలో కమ్మ,రెడ్డి సామాజిక వర్గాలవారు రాజకీయాలలో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారన్నారు. అయితే కమ్మ,రెడ్డి నాయకులు ప్రభుత్వం, రాజకీ యాల నాయకులపై అనుచిత వ్యాఖ్యలు అబాం డాలు వేయలేదన్నారు.కాని వైకాపా కాపు సామాజి క వర్గ నాయకులు అంబటి రాంబాబు,పేర్ల నాని ల తో పాటు జోగి రమేష్ లు రాష్ట్రంలో అలజడులు సృష్టించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసేది వైకాపా పార్టీ అని, అభివృద్ధి గురించి మాట్లాడేది తెలుగుదేశం పార్టీ అని ఆయన తెలిపారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నోరు కట్టేసుకుని పెద్దరికాన్ని నిలబెట్టుకుంటున్నారన్నారు. కాపు సంఘం నాయకులు మాత్రమే మాట్లాడుతున్నారని,ఇప్పటికైనాఅంబటి రాంబాబు, పేర్ల,నాని, జోగి రమేష్ లు అనుచిత వ్యాఖ్యలు చేయకుండా గౌరవంగా బ్రతకాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఐక్యత కోసం మాల మహానాడు

- తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల మాల మహానాడు నూతన కమిటీ
- తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల మాల మహానాడు అధ్యక్షులుగా మీజూరు.మల్లికార్జున రావు
- తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల మాల మహానాడు ఉపాధ్యక్షులుగా మ్రి.పాలయ్య
- తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల మాల మహానాడు ప్రధాన కార్యదర్శిగా బల్లి.మధు
- తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల మాల మహానాడు కార్యదర్శిగా మీజూరు.మురళి కృష్ణ
- గూడూరు నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులుగా దామవరపు.బాలసుబ్రహ్మణ్యం
- కమిటీని తిరుపతి ప్రెస్ క్లబ్ నందు ప్రకటించిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమల.సుదర్శనం, రాష్ట్ర కార్యదర్శి స్వర్ణ.వెంకయ్య

ప్రజాభూమి ప్రతినిధి – కోట



మాలల సామాజిక, రాజకీయ హక్కుల పరిరక్షణ, ఐక్యత కోసం ఏర్పడిన వేదికే మాల మహానాడు. దళితుల ఆత్మగౌరవం, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా.. మాలల సమస్యల పై పోరాటం చేస్తూ..ఈ మాల మహానాడు సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బలంగా పని చేస్తోంది.

**మాల మహానాడు ప్రధాన లక్ష్యాలు – మాలల ఐక్యత** మాల కులస్తులందరినీ ఏకం చేసి రాజకీయ పార్టీలకు అతీతంగా హక్కుల సాధన కోసం పోరాటం. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకత, ఎస్సీ వర్గీకరణ ఏ.బి.సి.డీ మాలలకు అన్యాయం చేస్తుందని భావిస్తూ..దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సామాజిక, రాజకీయ హక్కులు, దళితుల ఆత్మగౌరవం, విద్య, ఉద్యోగాల్లో సరైన ప్రాతినిధ్యం కోసం పోరాటం, మాలల పై జరుగుతున్న దాడులను నిరసిస్తూ..ఆత్మరక్షణకు, హక్కుల కోసం ఈ సంఘం ఉద్యమిస్తోంది.

**తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల మాల మహానాడు నూతన కమిటీ** ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతి పట్టణంలోని తిలక్ రోడ్డు ప్రెస్ క్లబ్ నందు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమల.సుదర్శనం, రాష్ట్ర కార్యదర్శి స్వర్ణ.వెంకయ్య, రాయలసీమ ప్రధాన కార్యదర్శి యమల.చంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతపర్తి శివయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మల్లెల. మోహన్, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు గుండా.మనోహర్ ల ఆధ్వర్యంలో మాల మహానాడు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల నూతన కమిటీని ప్రకటించారు. మాల మహానాడు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల అధ్యక్షులుగా మీజూరు మల్లికార్జునరావు నియమించడం జరిగింది. తిరుపతి జిల్లా పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులుగా మ్రి.పోలయ్య, తిరుపతి పార్లమెంటు ప్రధానకార్యదర్శిగా బల్లి.మధు, తిరుపతి పార్లమెంట్ కార్యదర్శిగా మీజూరు. మురళీకృష్ణ, నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నల్లగట్ల.ప్రభావతి, నియమించడం జరిగింది. గూడూరు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులుగా దామవరపు. బాల సుబ్రహ్మణ్యం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమల. సుదర్శనం, రాష్ట్ర కార్యదర్శి స్వర్ణ. వెంకయ్యలు శాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న యామల.సుదర్శనం మాట్లాడుతూ..రాష్ట్రంలోని ప్రతి మాలపల్లి నుండి అత్యంత అత్యధికమైన జనాభాతో రాబోయే అసెంబ్లీ సమావేశాలను అమరావతిలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మాల మహానాడు నాయకులు రాయపు. పోలయ్య, చింతల.ప్రేమ్ కుమార్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థి నాయకుల కిడ్నాప్ ను సవాల్ గా..తీసుకున్న జిల్లా యస్పీ - తిరుపతి జిల్లా ఎస్పీ- సుబ్బరాయుడు,

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



సంఘటన జరిగిన వెంటనే అడిషనల్ యస్పీ రవి మనోహర చారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు. గంట వ్యవధి లో కిడ్నాప్ కాబడిన విదార్థి సంఘం నాయకులు అక్బర్, వినోద్ లను రక్షించిన పోలీసులు. కిడ్నాప్ చేసిన వారి తో పాటు వాహనాలు కూడా అదుపులోకి తీసుకొన్న పోలీసులు. కిడ్నాప్ చేసిన వారితో పాటు చేయించిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సమగ్రమైన దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదు అని ఎస్పీ అన్నారు...

## నేడే రామచంద్రపురం లో ఎమ్మెల్యే పులివర్తి నాని "పల్లె బాట కార్యక్రమం".

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం




ప్రభుత్వసంక్షేమ పథకాలు, అభివృద్ధి, ప్రజాసేవ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మన ప్రియతమ శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని ) అన్ని శాఖల అధికారులతో కలిసి 4/2/2026 నుండి 12/2/2026 వ తేదీ వరకు "పల్లెబాట కార్యక్రమం" చేపడుతున్నారు. నేడు అనగా బుధవారం ఉదయం 9:00 గంటలకు రావిళ్ళవారిపల్లె పంచాయతీలో, మధ్యాహ్నం 12: 00 గంటలకు కమ్మపల్లి పంచాయతీలో మరియు సాయంత్రం 3:00 గంటలకు గణేశ్వర పురం పంచాయతీలో పర్యటించి ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో మమేకమై... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి,, "ఇది మంచి ప్రభుత్వం" పై విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. . కావున టిడిపి, జనసేన, బిజెపి, కార్యకర్తలు, నాయకులు మహిళలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, అభిమానులు అందరూ తప్పక హాజరై "పల్లె బాట కార్యక్రమాన్ని " విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము

## మహాశివరాత్రి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ నేతలు

ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట



రేణిగుంట మండలం, వేదల్ల చెరువు గ్రామం వద్ద గల శ్రీశ్రీశ్రీ ఓంకార జ్యోతిర్లింగేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లలో భాగంగా స్వామివారి ఆలయానికి రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్ ఆర్థిక సహాయంతో జరుగుతున్నటు వంటి పెయింటింగ్ ఇతర ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యవేక్షించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. ఆయన మాట్లాడుతూ ఈ క్షేత్రం చాలా మహిమగల క్షేత్రమని భక్తులెల్లరు దేవదేవుని దర్శించుకుని వారి కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని,మహాశివరాత్రి పర్వదినాన ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కృష్ణయ్య స్వామి,రేణిగుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆసిఫ్, మండల ప్రధాన కార్యదర్శి గుణశేఖర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## రెవిన్యూ క్లినిక్ వాయిదా



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ వాకాడు మండలంలో 03.02.2026 తేదీ మంగళవారం ఉదయం 9.00 గంటలకు ప్రారంభం కావలసిన రెవెన్యూ క్లినిక్ ప్రోగ్రాం కార్యాలయ అధికారుల, సిబ్బంది ప్రభుత్వ వీడియో కాన్ఫరెన్స్ మీటింగుల కారణాల వలన వాయిదా వేసి 04.02.2026 తేదీ బుధవారం మరుసటి రోజు కార్యక్రమ ప్రారంభానికి పునాది వేశారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు ముఖ్య అతిథులుగా..ఆర్డీవో కిరణ్ మై అధ్యక్షతన జరగబోవుచున్నదని సమాచారం. రెవెన్యూ క్లినిక్ ప్రోగ్రాం నందు అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, అర్జీదారులు సదస్సుకు విచ్చేసి తమ భూ సమస్యలను అధికారుల సమక్షంలో అర్జీల రూపంలో సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ప్రజలకు తెలియజేశారు. కానీ తాసిల్దార్ కార్యాలయం రెవెన్యూ సదస్సు 3వ తేదీ అనుకొని గ్రామ గ్రామాల నుంచి తమ పనులు మానుకొని తమకున్న భూ సమస్యల అర్జీలు తీసుకుని విచ్చేసి కార్యక్రమం తరువాత రోజు అని నిరాశపడుతూ..వెనుతిరిగి వెళ్ళిపోతున్నారు...

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ లోని మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ మరియు రేడియేషన్ ఆంకాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా.. 4వ తేది బుధవారం జరగునున్న కార్యక్రమాలు. స్విమ్స్ శ్రీపద్మావతి హాస్పిటల్, ఓ.పి.డి నుండి స్విమ్స్ మెయిన్ గేట్ వరకు ర్యాలీ, 10.45 గం॥లకు శ్రీపద్మావతి హాస్పిటల్ పక్కన వున్న నూతన ఆంకాలజీ బ్లాక్ వద్ద క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం మరియు కరపత్రాల ఆవిష్కరణ. మ.12.00 గంటలకు స్విమ్స్ కళాశాలల విద్యార్థులతో "భయం కాదు బాధ్యత ముఖ్యం" అనే అంశంపై స్కిట్, క్యాన్సర్‌ను జయించిన వారి అనుభవాలు మధ్యాహ్నం 1 గంట నుండి 4 గంటల వరకు ప్రజలందరూ వీక్షించేందుకు వీలుగా క్యాన్సర్ అవగాహన పోస్టర్స్ ప్రదర్శన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమల తిరుపతి దేవస్థానములు అదనపు ఈ.ఓ. సి.హెచ్. వెంకయ్య చౌదరి మరియు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ పాల్గొంటారు...

## మోహన్ బాబు యూనివర్సిటీ రౌడీల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి- చంద్రగిరి మండల కార్యదర్శి సిపిఐ

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లా చంద్రగిరి మండల సిపిఐ కార్యదర్శి ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ..విద్యార్థి నాయకులని కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ రౌడీల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి. విద్యార్థి నాయకుల పై దాడులు చేస్తే మోహన్ బాబు యూనివర్సిటీ మూసేంతవరకు పోరాటం కొనసాగిస్తాం. కిడ్నాప్ చేసిన నాయకులని తక్షణమే ఎస్పీ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ స్పందించి మోహన్ బాబు యూనివర్సిటీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. మోహన్ బాబు యూనివర్సిటీ అరాచకాలపై పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తాం అని అన్నారు...

# మహతి కళాక్షేత్రంలో ఘనంగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవం

- గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి.నాని, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి మురళీ మోహన్
- అతిథులకు ఘన స్వాగతం పలికిన గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం
- ఏకాగ్రతతో విద్యతో పాటు క్రీడలలో పాల్గొంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని
- 2024-2025 సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించిన అతిథులు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి






తిరుపతి పట్టణంలోని మహతి కళాక్షేత్రంలో గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి మురళీ మోహన్. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ..క్రమశిక్షణతో ఏకాగ్రతతో విద్యను అభ్యసిస్తే విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యం. క్రీడలు వారికి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పలువురు విద్యార్థులను సత్కరించి ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యా సంస్థల యాజమాన్యం, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు...

# మట్టి లారీల తాకిడి ట్రాఫిక్ చిక్కుల్లో సత్యవేడు

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు



ఇటు అటు..ఎటువైపు చూసినా మట్టి లారీల తాకిడి.. అసలే ఇరుకు రోడ్లు..ఆపై మట్టి లారీల తాకిడి ఉదయం 5 గంటల నుంచి ఈ ఇరుకు రోడ్లను కమ్మేస్తున్నాయి ఫలితంగా పాఠశాలలకు వెళ్లేవారు..కాలేజీలకు వెళ్లేవారు.. పాదాచార్లకు..ద్విచక్ర వాహన చదువుకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకునే దిక్కు లేదు. మీరు ఇచ్చేది ఇచ్చేయండి..మేము తీసుకుంటాం..సత్యవేడు జనం పాట్లు మాకు అనవసరం అనే విధంగా కొన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యంగా ఉండి పోవడంతో సమస్యలు రెట్టింపు అవుతున్నాయి. కన్నవరం మీదుగా..ఐదు నిమిషాలకు 8 మట్టి లారీల చొప్పున ఇటు సత్యవేడు మీదుగా..చెన్నైకు వెంకట్ రాజుల కండ్రిగ, మదనం బేడు మీదుగా..ఊతుకోట వైపుకు లారీలు పరుగులు పెడుతున్నాయి. ఈ లారీల తాకిడితో సత్యవేడు ప్రధాన రోడ్లు ఇప్పటికే అధ్వానంగా మారాయి. గాంధీ విగ్రహం చుట్టూ ట్రాఫిక్ చిక్కుల్లో ప్రజల అవస్థలు పడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే..మహాత్మా గాంధీ విగ్రహానికి, టవర్ క్లాక్ కు బీటలు పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు లేని విధంగా..ఈ మట్టి దోపిడీ రోజు రోజుకు ఊపొందుకొంటోంది. ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల వారు సత్యవేడు మీద చూపు పెట్టి..ఎర్ర బంగారం దోపిడీకి గురి పెట్టారని చెప్పాలి. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉంటే..అక్రమాలు జరగవని..వాటిని అధికార యంత్రాంగం ప్రోత్సహించదని ఓ నమ్మకం. ఆ దిశగా ఆచరణలో కూడా జరిగేది. ఆ నమ్మకాన్ని తూట్లు పొడిచి మట్టి దోపిడీకి అన్ని శాఖలు తలలు ఊపుతున్నాయి. ఇప్పటికే జనం శ్వాస కోస ఇబ్బందులతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. రోడ్లకు ఇరు వైపులా దుకాణం నడిపేవారు. దుమ్ము ధూళిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. కనికరించండి..మళ్లీ ప్రశాంత వాతావరణం ఇవ్వండి.. సత్యవేడును ట్రాఫిక్ చిక్కుల్లో నుంచి దూరం చేయండి అంటూ ప్రజలు వేడుకుంటున్నారు.

**ఆర్టీవో... జాడేది :** పరిమితికి మించి వేల టన్నుల్లో సత్యవేడు నుంచి మట్టి దోపిడీ జరుగుతోంది. ఒక్కొక్క లారీల్లో 50 నుంచి 70 టన్నుల వరకు మట్టి దోపిడీ జరుగుతోంది. అంతా కాకి లెక్కలు చూపిస్తున్నారు. ఏ ఒక్కరోజు పుత్తూరు ఆర్టీవో ఈ లారీలను తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. పివిపురం పంచాయతీ నుంచి ఉదయం నాలుగు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కంకర తరలిస్తున్న లారీల సంఖ్య ఎవరికి అంతుచిక్కడం లేదు. ఆ లారీల్లో కూడా పరిమితికి మించి ఎక్కువ టన్నుల్లో కంకర దోచేస్తున్నారు. పుత్తూరు ఆర్టీవో వారం రోజులు పాటు ఇక్కడే తిష్ట వేసి కూర్చుంటే లక్షలాది రూపాయలు అపరాధ రుసుముగా వసూలు చేసుకోవచ్చు. అలాంటి తనిఖీలు ఇక్కడ ఉండవు. ఏ రోజు లారీలను ఆపిన దాఖలాలు లేవు. తమిళనాడు నుంచి వచ్చే టిప్పర్ లారీలకు కనీసం ఇన్సూరెన్స్ కూడా ఉండవని కొందరు చెబుతున్నారు వాటిని కూడా పరిశీలించే దిక్కు లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు...

## పార్టీ పటిష్టత కోసం గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలి - వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



పార్టీ పటిష్టత కోసం ప్రతి పంచాయతీలోనూ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి కోరారు.వైఎస్ఆర్సిపి రాష్ట్ర హైకమాండ్ ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల ఏర్పాటుపై నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ 15 మందితో కూడిన గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే యువత, మహిళ, రైతు, విద్యార్థి, బిసి, ఎస్సీ, సోషల్ మీడియా తదితర 7 అనుబంధ విభాగాలను కూడా నియమించాలని ఆయన వివరించారు.ఒక్కో అనుబంధ విభాగానికి 9 మందిని నియమించుకోవాలన్నారు. దీంతోపాటు ప్రతి గ్రామ కమిటీకి ఒక వాట్సప్ గ్రూపును కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గ్రామ కమిటీ లోను, అనుబంధ విభాగాల్లో పార్టీ పరంగా సమర్థులై చురుకైన పాత్ర పోషించే వారికి ప్రాధాన్యత కల్పించాలని ఆయన నేతలకు సూచించారు. రాబోవు ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీని బొలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సాధ్యమైనంత వరకు ఏకాభిప్రాయంతోనే గ్రామ కమిటీలను నియమించాలని ఆయన కోరారు. గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు నిరంజన్ రెడ్డి, బుజ్జి రెడ్డి, గురుప్రసాద్, మస్తానమ్మ, ఆనంద రెడ్డి, రంజిత్, వెంకటేశులు, రాబర్ట్, సురేష్, శ్రీరాములు రెడ్డి, ఎంపీ రవి, చిన్నబ్బ, పూల పలని, జోసఫ్, సాహుల్ బాషా, ఆనందన్ నాగరాజు, ఈశ్వరయ్య, కుమార్, వైస్ ఎంపీపీ శరవణ, ఎంపీటీసీ బాలయ్య, సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పై దాడి చేస్తే ప్రజాస్వామ్యం పై దాడి చేసినట్లే

ప్రజాభూమి ప్రతినిధి – చిన్నగొట్టిగల్లు



రాష్ట్రంలో బీసీల పై దాడి చేస్తే ప్రజాస్వామ్యం పై దాడి చేసినట్లేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింహాల మోహన పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇళ్లపై టీడీపీ అల్లరి మూకలు దాడులు చేయడం దారుణం అన్నారు. అంబటి.రాంబాబు ఇంటి పైన దాడులు చేయడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 18 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా అనేక దాడులు చేసిందన్నారు. బీసీలకు చట్టసభల్లో అవకాశం కల్పిస్తామని అంటూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత బీసీలను నిర్వీర్యం చేసిందని బీసీల పై రాష్ట్రంలో అనేక చోట్ల దాడులు జరుగుతూనే ఉన్నారని కార్యకర్తలు మొదలుకొని నాయకుల వరకు దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను రోడ్డుపైకి తెచ్చిన ఘనత ఒక్క నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అంటూ ప్రచారాలు చేసిన వారే బీసీల పై దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ప్రశ్నిస్తా అంటూ ప్రగడ్బాలు పలికిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఇంత అన్యాయాలు, అక్రమాలు జరుగుతుంటే నువ్వు ఎక్కడ ప్రశ్నిస్తున్నావో చెప్పాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కక్షపూరిత వాతావరణం నెలకొందని కూటమి ప్రభుత్వంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మీరు అమలు చేస్తుంటే మాకు భారత రాజ్యాంగం అండగా ఉందని తెలియజేశారు. వైయస్ఆర్‌సీపీప్రభుత్వం తెచ్చిన పేదలకు ఉపయోగపడే వ్యవస్థలన్నింటినీ టీడీపీ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి పాలన కొనసాగించారని తెలియజేశారు. టీడీపీ ప్రభుత్వం పీపీపీతో మెడికల్ విద్యను ప్రైవేట్ పరం చేసేందుకు పన్నాగం పన్నిందన్నారు. చట్ట సభల్లో బీసీలకు అవకాశాలు కల్పించే దిశగా బీసీ హక్కులను కాపాడుకుంటామని సింహాల మోహన తెలిపారు. కక్షపూరితంగానే బీసీలపై కూటమి ప్రభుత్వం దాడులు చేస్తోందని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం రాష్ట్రంలో బీసీలపై అనేక దాడులు జరుగుతున్నాయని రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పాలు చేస్తున్నరన్నారు. పేదలకు ఉపయోగపడే వ్యవస్థలన్నీ కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు...

# ఉచిత భూహక్కు పత్రాలు పంపిణీ



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి తాసిల్దార్ కార్యాలయంలో రెడ్డివారి పల్లి గ్రామ రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరై రైతులకు అధికారిక రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ముందుగా చంద్రగిరి తహాశీల్దార్ కార్యాలయంలో రైతులకు రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి అధికారులు, కూటమి నాయకులు భారీ గజమాలతో, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే, అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ స్టేజి వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు, నాయకులు ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..వ్యక్తుల ఫోటోలు కాదు..ప్రభుత్వ ముద్ర ముఖ్యం అని అన్నారు. గత వైయస్సార్ పార్టీ ప్రభుత్వ కాలంలో పబ్లిసిటీ పిచ్చితో పాస్ పుస్తకాల పై రాజకీయ నేతల ఫోటోలు ముద్రించి, రైతుల ఆత్మగౌరవాన్ని కించపరిచారు. భూమి మీది, కష్టం మీది..మరి ఆ పత్రాల పై రాజకీయ నాయకుల ఫోటోలు ఎందుకు..? ఉండాలి అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అందుకే మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని తొలగించి అత్యంత పవిత్రమైన భారత రాజముద్రతో కూడిన పుస్తకాలను రైతులకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కొత్త పుస్తకాలు కేవలం కాగితాలు కావు. ఇందులో ఉన్న క్యూఆర్ కోడ్ మీ భూమికి రక్షణ కవచంలా ఉంటుందని ఎవరూ మీ రికార్డులను తారుమారు చేయలేరు. రెవెన్యూ అధికారుల డిజిటల్ సంతకంతో కూడిన ఈ పత్రాలు బ్యాంకు రుణాలు పొందేందుకు రైతులకు ఎంతో సులభతరం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చంద్రగిరి మండలంలో ఇప్పటి వరకు 5 గ్రామాల్లో రీ–సర్వే పూర్తి చేసి పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. నర్సింగాపురం – 112 మందికి ఇప్పటికే కలెక్టరేట్‌లో పంపిణీ చేసినట్లు, శేషాపురం – 291, చిన్నరామాపురం – 251, చింతగుంట – 69, రెడ్డివారిపల్లిలో నేడు 40 మందికి పంపిణీ చేయగా మిగిలిన 19 పుస్తకాల్లో సవరణలు పూర్తి చేసి 15 రోజుల్లో అందజేస్తారు. ఇక పై పాస్ పుస్తకాలను తహశీల్దార్ కార్యాలయం వరకు రాకుండా.. నేరుగా ఆయా గ్రామాల్లోనే రైతులకు అందజేసేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు తప్పుల్లేని పారదర్శకమైన హక్కు పత్రం అందించడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు రాష్ట్ర వ్యాప్తంగా రీ–సర్వే పూర్తైన గ్రామాల్లో మొదటగా వీటిని పంపిణీ చేస్తున్నట్లు అలాగే భూ రికార్డుల్లో లేదా రీ–సర్వేలో ఏవైనా చిన్నపాటి తప్పులు ఉన్నా రైతులు ఆందోళన చెందవద్దు. నేరుగా తహశీల్దార్‌ను సంప్రదించాలని ఎమ్మెల్యే కోరారు. రైతు సంక్షేమంలో నాడు ఎన్టీఆర్..నేడు చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయాల పై ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయులు నందమూరి.తారకరామారావు ఆశయాల బాటలోనే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలిస్తున్నారని కొనియాడారు. రైతుల హక్కుల రక్షణలో వీరిద్దరూ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. గతంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ..భూమి పై పెత్తనం చలాయించిన కర్ణం, మునసబు వ్యవస్థను సాహసోపేతంగా రద్దు చేసిన ఘనత ఎన్టీఆర్ దే..రైతుల పై భారాన్ని తగ్గించేందుకు ఆయన భూశిస్తును కూడా రద్దు చేసి సామాన్య రైతుకు భూమి పై స్వేచ్ఛను, గౌరవాన్ని కల్పించారు. నేడు చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి తిరిగి రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలను పునరుద్ధరించారు. గత ప్రభుత్వం మళ్లీ పాత వ్యవస్థను గుర్తుకు తెచ్చేలా 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను తీసుకువచ్చి, రైతుల భూముల పై హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించిందని నాని విమర్శించారు. పాస్ పుస్తకాల పై రాజకీయ నాయకుల ఫోటోలు ముద్రించి రైతుల్లో అభద్రతా భావాన్ని నింపిన ఆ వ్యవస్థను, చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే రద్దు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం, వివాదాస్పద చట్టాన్ని పక్కన పెట్టి, కేవలం ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తూ..తన గొప్పతనాన్ని చాటుకున్నారు. ఎన్టీఆర్ నాడు రైతులకు ఎలాగైతే అండగా నిలిచారో..నేడు చంద్రబాబు నాయుడు కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. రైతు బిడ్డగా రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టే, రాజకీయాలకు తావులేకుండా భూమి పై శాశ్వత హక్కును కల్పిస్తూ..రాజముద్రతో కూడిన పత్రాలను అందిస్తున్నారు. ఇది రైతుల భూమికి అసలైన రక్షణ కవచం," అని స్పష్టం చేశారు. చంద్రగిరి మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ..త్వరలోనే మూలపల్లి నుండి కళ్యాణి డ్యామ్ కాలువ ద్వారా సాగునీటిని తీసుకువస్తాం. కొటాల నుండి చుట్టుపక్కల ఉన్న చెరువులను అనుసంధానం చేసి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతాం. గత ప్రభుత్వం నిధులు ఆపేయడంతో పెండింగ్‌లో పడిన తహశీల్దార్ కార్యాలయ పనులను 40 లక్షల వ్యయంతో పూర్తి చేస్తున్నాం. తుది దశలో ఉన్న ఎంపీడీవో కార్యాలయాన్ని కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. చంద్రగిరి ప్రజలకు ఎంతో అవసరమైన 'కైలాస ధామం' శ్మశాన వాటిక పనులను దాతల సహకారంతో ప్రారంభించాం. ఇందులో 30% నా వంతుగా ప్రభుత్వం నిధులు ఇవ్వగా..మిగిలిన 60–70% పనులు దాతల ఆర్థిక సహాయంతో చురుగ్గా జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణ పనులు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందని ఎమ్మెల్యే పులివర్తి నాని గుర్తు చేశారు. రైతు పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తూ..రాజకీయ రంగులు, వ్యక్తుల ఫోటోలు లేకుండా..కేవలం అధికారిక రాజముద్రతో రైతులకు తమ భూమి పై పూర్తి భరోసా కల్పించేలా పట్టాదారు పాస్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. రైతులకు పెట్టుబడి సాయం కింద 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ఆర్థికంగా అండగా నిలవడమే కాకుండా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు భారం కలగకుండా ప్రభుత్వం ఉచిత పంట బీమా పథకాన్ని అమలు చేస్తూ రక్షణ కల్పిస్తోంది. సాగుతో పాటు రైతులు అనుబంధ రంగాల్లోనూ ఎదగాలనే ఉద్దేశంతో 'గోకులం' పథకం ద్వారా పశువుల షెడ్ల నిర్మాణానికి భారీగా సబ్సిడీ మరియు నిధులు మంజూరు చేస్తున్నామని ఇప్పటికే నియోజకవర్గంలో అనేక గోకులం షెడ్లను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేస్తూనే ఒక వైపు అమరావతి నిర్మాణం, మరో వైపు 'మహిళా శక్తి' పథకం ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం, మరియు యువతకు ఉద్యోగాల కల్పన వంటి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి రైతుకు రాజముద్ర కలిగిన హక్కు పత్రం అందే వరకు ప్రభుత్వం విశ్రమించదని స్పష్టం చేశారు. రైతుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ కార్యక్రమాన్ని ముగించారు.

**ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పాసుపుస్తకాలు చేతికి అందడంతో హర్షం వ్యక్తం చెసిన రైతులు**

కొత్త పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పాస్ పుస్తకం పై రాజకీయ నాయకుడి ఫోటో చూసినప్పుడు.. 'ఇది మా భూమి హక్కు పత్రమా లేక ఏదైనా పార్టీ కరపత్రమా..?' అనిపించేదని ఆ పత్రాలను బయటకు తీయాలన్నా అసంతృప్తిగా ఉండేదని వారు గుర్తుచేసుకున్నారు. కానీ నేడు, రాజకీయాలకు అతీతంగా కేవలం అధికారిక రాజముద్రతో ఉన్న ఈ కొత్త పాస్ పుస్తకాన్ని చూస్తుంటే ఒక రైతుగా తమకు ఎంతో గర్వంగా, గౌరవంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా..రీ–సర్వే ద్వారా గతంలో ఉన్న అనేక భూ తప్పులను సరిదిద్ది, ఎటువంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకమైన రికార్డులతో కూడిన పుస్తకాలను అందించడం తమకు పెద్ద ఊరటనిచ్చిందని కొనియాడారు. రైతుల భూములకు శాశ్వత భరోసా కల్పిస్తూ.. రాజముద్రతో కూడిన హక్కు పత్రాలను అందజేసినందుకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి మరియు తమ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి రెడ్డివారిపల్లి గ్రామ రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అనధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు...

# మ్యుటేషన్, రీ--సర్వే రెవెన్యూ, పిజిఆర్ఎస్, క్యాస్ట్ వెరిఫికేషన్ ఐవిఆర్ఎస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి - జిల్లా కలెక్టర్. డా ఎస్. వెంకటేశ్వర్




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

మ్యుటేషన్, రెవెన్యూ, రిసర్వే పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్, క్యాస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు లతో కలసి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి త్వరతగతిన పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్. డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మిని కాన్ఫిరెన్స్ హాలు నందు వర్చువల్ గా జిల్లా లోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు సంబంధిత అధికారులతో మ్యుటేషన్, రిసర్వే, రెవెన్యూ, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్, తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ బాధ్యతాయుతంగా అందరూ కలసి సమన్వయముతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో లబ్ధిదారులకు సంబంధించిన మ్యుటేషన్, రీ--సర్వే రెవెన్యూ, ఇతర రెవెన్యూ సేవలు, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో జిల్లాలోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు పూర్తిస్థాయిలో బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవ్వాలంటే రెవెన్యూ అధికారుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే అది ప్రభుత్వంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని భూముల మ్యుటేషన్, పట్టాదారు పాస్‌బుక్ సవరణ, రికార్డుల నవీకరణ అంశాల్లో నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపాలన్నారు. అలాగే పెండింగ్ మ్యుటేషన్ దరఖాస్తులను మండల స్థాయిలో ప్రత్యేక సమీక్షల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

**రీ--సర్వే రెవెన్యూ అంశాలపై స్పష్టత**

రీ--సర్వే కారణంగా ఏర్పడుతున్న భూసరిహద్దుల సమస్యలు, రికార్డుల వ్యత్యాసాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. రీ--సర్వే రెవెన్యూ కేసుల్లో ఫిర్యాదులు రాకుండా ముందస్తుగా పరిశీలన చేసి, రైతులు మరియు భూస్వాములకు న్యాయం చేయాలని ఆదేశించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలను సంబంధిత పట్టాదారులకే మాత్రమే అందించాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టాదారుల కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గానీ లేదా ఇతర వ్యక్తులకు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పాస్‌పుస్తకాలు ఇవ్వరాదని తెలిపారు. పాస్‌పుస్తకాల పంపిణీ సమయంలో సంబంధిత వ్యక్తి స్వయంగా హాజరుకావడం, గుర్తింపు పత్రాలు పరిశీలించడం, రికార్డుల సరిపోలిక నిర్ధారించుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. పాస్‌పుస్తకాల దుర్వినియోగం, అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతతో పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. ప్రతి నెల 2వ తేది నుండి 9 వ తేది వరకు ప్రతి ఒక్క పట్టాదారుని పాసు పుస్తకాల వివరాలను పూర్తిగా పరిశీలించి వాటిని ఇ కె వైసి చేయాలన్నారు. 10వ తేది నుండి 14 బా తేది వరకు లబ్ధిదారుల వ్యక్తిగత వివరాలను పరిశీలించలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారశీ చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రెవెన్యూ రికార్డులు, పూర్వ సర్టిఫికెట్లు సరిపోల్చాలి, అవసరమైతే క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం, అక్రమాలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఐవిఆర్ఎస్ ద్వారా వచ్చిన కాల్స్‌కు తక్షణ స్పందన ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజలు చేసిన కాల్స్‌కు సత్వర స్పందనతో పాటు సమస్య పరిష్కారం కనిపించాలన్నారు. కేవలం కాల్ నమోదు చేయడమే కాకుండా, సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లకు సూచించారు. ప్రతి ఆర్డీఓ, తహసీల్దార్ తమ పరిధిలోని రెవెన్యూ కార్యాలయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మర్యాదపూర్వక సేవలు అందించాలని, పారదర్శకతతో పని చేయాలని ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. అర్జీదారులు సమర్పించే ప్రతి దరఖాస్తు, ప్రతి ఫిర్యాదు మన సమస్యగా భావించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కూమర్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, వర్చువల్ గా తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి సినీ నటుడు నందమూరి కళ్యాణ్ రామ్

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్





శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం సినీ నటుడు నందమూరి కళ్యాణ్ రామ్ శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మీడియా అధికార ప్రతినిధి నాగమల్లి దుర్గాప్రసాద్,బాలాజీ రెడ్డీ, ఖాదర్ ఆధ్వర్యంలో కళ్యాణ్ రామ్ కీ స్వామివారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు వాయులింగేశ్వరుని తీర్థ ప్రసాదాలను అందజేయగా, వేద పండితుల. లిఆశీర్వచనాన్ని కూడా ఆయన పొందారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాపికను ఆలయ నిర్వాహకులు కళ్యాణ్ రామ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు యూనివర్సిటీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - యువజన సంఘం డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుల పై దారుణానికి పాల్పడ్డ మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని యువజన సంఘం నాయకుడు మురళి ఒ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతిలోని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుల పై దౌర్జన్యం చేసి కిడ్నాప్ కు పాల్పడిన మోహన్ బాబు యూనివర్సిటీ గూండాల పై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మోహన్ బాబు యూనివర్సిటీలో అధిక ఫీజులుకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు చేస్తున్న ఆందోళనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు వెళుతున్న సందర్భంగా..ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, వినోద్ లను మోహన్ బాబు యూనివర్సిటీ కి సంబంధించిన గూండాలతో, రౌడీలతో దౌర్జన్యంగా దాడులు చేయించి కిడ్నాప్ చేశారని ఆవేదన వేక్తం చేసారు. సినిమా రంగంలోనూ రాజకీయాల్లోనూ పేరు ప్రఖ్యాతులు సంపాదించిన మోహన్ బాబు ఇలా చట్ట వ్యతిరేకంగా వ్యవహరించడం న్యాయం కాదని విమర్శలు చేసారు. తక్షణమే జిల్లా పోలీస్ యంత్రాంగం బాధ్యుడైన సినీ నటుడు మోహన్ బాబు పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కిడ్నాప్ అయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాలతో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు...

# విబి జిరామ్ జి కార్మికుల వేతనాల పై స్పష్టత కోరిన తిరుపతి ఎంపీ గురుమూర్తి




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ విబి జిరామ్ జి పథకం కింద గ్రామీణ కార్మికులకు అందించే వేతనాలు, పథక అమలుకు సంబంధించిన పలు అంశాలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ సమాధానం ఇచ్చారు. విబి జి రామ్ జి చట్టం 2025లోని సెక్షన్ 10 ప్రకారం, ఈ పథకానికి సంబంధించిన వేతన రేట్లను కేంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ ద్వారా ప్రకటించే అధికారం కలిగి ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విధంగా ప్రకటించే వేతనాలు సంబంధిత రాష్ట్రాలు, జిల్లాల్లో అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఇస్తున్న వేతనాల కంటే తక్కువగా ఉండకూడదని చట్టంలోనే స్పష్టంగా పేర్కొనబడిందన్నారు. విబి జిరామ్ జి పథకం కింద ప్రత్యేకంగా వేతనాలు నోటి ఫై చేసే వరకు ప్రస్తుతం అమలులో ఉన్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వేతనాలే వర్తిస్తాయని తెలిపారు. గ్రామీణ కార్మికులకు వేతనాల చెల్లింపులో ఎలాంటి ఆలస్యం జరగకుండా వారానికి ఒకసారి లేదా ఎట్టి పరిస్థితుల్లోనూ 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలనే నిబంధనను చట్టం కల్పించిందన్నారు. మస్టర్ రోల్ పూర్తయిన తేదీ నుంచి 15 రోజుల్లో వేతనాలు చెల్లించకపోతే ఆలస్యానికి పరిహారం పొందే హక్కు కార్మికులకు ఉంటుందని కూడా చట్టంలో స్పష్టంగా పొందుపరచినట్లు మంత్రి వివరించారు. ఈ విధంగా విబి జి రామ్ జి పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు వేతన భద్రత, పారదర్శకత, సమయపాలన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన ఏర్పాట్లు చేసిందని ఆయన వెల్లడించారు...

# పనులు పరిశీలించిన మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్

## ఎలక్ట్రికల్ రెవెన్యూ కార్యాలయం పనులు పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి – ముత్తుకూరు

నెల్లూరు జిల్లా ముత్తుకూరు రోడ్డు మార్గంలో బ్రహ్మదేవి పంచాయతీ కేంద్రంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం కానున్న ఎలక్ట్రికల్ రెవెన్యూ కార్యాలయం భూమి పూజ పనులను మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడు నీలం.మల్లికార్జున యాదవ్ పరిశీలించారు. బుధవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈఆర్ఓ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సందర్భంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన పై టిడిపి అధ్యక్షుడు పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# హిందూ సంప్రదాయం గురించి వివరిస్తున్న పీఠాధిపతులు

## హిందూ సంప్రదాయాన్ని కాపాడుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి – ముత్తుకూరు

హిందూ సంప్రదాయాన్ని కాపాడుకోవాలని హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. మంగళవారం కృష్ణపట్నం శివాలయంలో అనుగ్రహ భాషణం, శ్రీసిద్దేశ్వర స్వామి తత్వం బోధించారు. హిందూ సంప్రదాయం పవిత్రమైందని పిల్లలను ఆ దిశగా ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు...

# మెంబర్షిప్ టు లీడర్షిప్ దిశగా మనమందరం కృషి చేయాలి-జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తొట్టంబేడు మండలంలోనీ నాయకులందరూ కలిసి పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేసి గ్రామ గ్రామాల్లో జనసేన పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లే విధంగా..ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులందరూ కూడా కలిసి మాట్లాడుకోవడం జరిగింది, నాయకులందరూ జనసేన పార్టీ అభివృద్ధి కోసం దృఢమైన సంకల్పంతో బాధ్యతగా పనిచేయడమే మా లక్ష్యం అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట.చంద్రశేఖర్, తేజ, గంధం.శీను, నాదెండ్ల.రాజేష్, మహేష్, లక్ష్మణ్, హరి, మనీ, ప్రదీప్ కుమార్, నవీన్, కల్లపూడి వెంకటేష్, శాంతి కుమార్, రమేష్ బాబు, సాయి, భాను, ముని చంద్ర, జానీ, నాగరాజు, చెంచయ్య, మరియు పేట చిరంజీవి, డాక్టర్ నక్క.ప్రసాద్, పసల.సురేష్, పసల.ఎలిసా, చందు, గోపి, వీర మహిళ దుర్గ పాల్గొన్నారు...

# గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసమే విద్యుత్ జన బాట-ఏఈ శశికళ



ప్రజాభూమి ప్రతినిధి – కోట

నెల్లూరు జిల్లా కోట మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన బాట కార్యక్రమం ద్వారా వారంలో మంగళవారం శుక్రవారం గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సమస్యల పై పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు ఏఈ.శశికళ తెలిపారు. కోట మండలంలోని లక్ష్మక్క కండ్రిగ గ్రామంలో జన బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి విద్యుత్ సమస్యల పై ఆర తీశారు. ఈ కార్యక్రమంలో ఫోర్త్ లైన్మెన్ ప్రసాద్, లైన్మెన్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 10

బుధవారం 04 ఫిబ్రవరి 2025


# భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై సమీక్షా - జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను వడమాల పేట ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తుల కేటాయించిన ఇళ్ల స్థలాలపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులు, వడమాల పేట ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై సమీక్షా సమీక్షా నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పి డి లు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, రైల్వే ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న పనులపై రేణిగుంట- పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట రేణిగుంట-పాకాల-తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, పీలేరు -కాలూరు, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యతతో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వడమాల పేట ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగరమాల పథకం కింద జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు యాదవ్




ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు జిల్లాలో సాగరమాల పథకం కింద నిర్మించిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనుల పూర్తి స్థితి, ప్రాజెక్టు వ్యయం, మత్స్యకారుల జీవనోపాధి పై ప్రభావం మరియు ఉపాధి సృష్టి అంశాల పై రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ రాజ్యసభలో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర పోర్టులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టుకు 18 మార్చి 2020న ఆమోదం లభించిందని మొత్తం వ్యయం ?288.80 కోట్లుగా నిర్ణయించబడిందని మంత్రి తెలిపారు. ఇందులో కేంద్ర మత్స్యశాఖ మరియు పోర్టులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖల నుండి చెరో ?69.145 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పథకం కింద ?150.51 కోట్లు నిధులు కేటాయించబడ్డాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు అమలు సంస్థగా ఇప్పటివరకు ?282.43 కోట్లు వ్యయం చేయగా..కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు పూర్తిగా విడుదలయ్యాయని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన అన్ని భాగాల పనులు పూర్తయ్యాయని మంత్రి స్పష్టం చేశారు. సాగరమాల పథకం కింద జాతీయ ఉత్పాదకత మండలి ఎన్.పి.సీ నిర్వహించిన తృతీయ పక్ష సామాజిక - ఆర్థిక ప్రభావ అంచనాలో మత్స్యకారుల వలసలు తగ్గడం, ఉపాధి అవకాశాలు మరియు వ్యాపార కార్యకలాపాలు పెరగడం వంటి సానుకూల ఫలితాలు నమోదు అయినట్లు తెలిపారు. ఈ ఫిషింగ్ హార్బర్ పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించిన అనంతరం సుమారు 6,100 మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి లభించనుండగా.. 1,250 పడవలను నిర్వహించే సామర్థ్యం, సంవత్సరానికి 41,250 మెట్రిక్ టన్నుల చేపల ల్యాండింగ్ సామర్థ్యం విలువ సుమారు ?282.60 కోట్లు కలగనుందని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ గారు మాట్లాడుతూ.. "జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ద్వారా నెల్లూరు జిల్లా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడటంతో పాటు, ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక కార్యకలాపాలు గణనీయంగా పెరుగుతాయి. ఈ ప్రాజెక్టు పూర్తిగా ప్రజలకు ఉపయోగపడేలా రాష్ట్రం, కేంద్రం సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలి" అని అన్నారు...

# గాంధీనగర్ లో ప్రభుత్వ స్థలాలు కొనుగోలు చేసిన ప్రభుత్వ ఉద్యోగుల



## - ప్రభుత్వ ఉద్యోగుల పై తగు చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు రూరల్



నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం గూడూరు గాంధీనగర్ లో ప్రభుత్వ స్థలాలు దాదాపు 20 ఇంటి స్థలాలు బినామీ పేర్లతో కొనుగోలు చేసి ఇల్లు నిర్మించి బాడుకలకు ఇచ్చిన ప్రభుత్వ టీచర్ల పై తగు చర్యలు. తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. నెల్లూరు జిల్లా గూడూరు రెండో పట్నం గాంధీనగర్ మీసేవ వీధిలో గవర్నమెంట్ టీచర్ భార్యా భర్తలిద్దరూ టీచర్లుగా పని చేస్తూ నిరుపేదలకి ప్రశాంతనగర్ లొ మంజూరు చేసిన ఇల్ల స్థలాలు బీనామీ పేర్లతో కొనుగోలు చేసి ఇతరులకు బాడుగలకి ఇచ్చి ఉన్నారు. మున్సిపల్ రెవెన్యూ శాఖ వారి వద్ద నుండీ ఎలాంటి అనుమతులు లేకుండా కాలవలు తీయించటం చుట్టు పక్కల నివాస ప్రజలను వారినీ ఇబ్బంది కలిగించటం దారినీ కూడా ఆక్రమించి తమ సొంత వాహనాలు కార్ షెడ్ కి బైక్లు పెట్టుకోవడానికి ప్రభుత్వ స్థలం కూడా ఆక్రమించిన వారు గవర్నమెంట్ ఎంప్లాయ్ ఉద్యోగం చేస్తూ ప్రభుత్వాలు స్థలాలు కొని బినామి పేర్లతో కొనుగోలు చేసిన వాటి పై గూడూర్ రెవిన్యూ శాఖ వారు విచారణ జరిపించాలని 7ఒక గవర్నమెంట్ టీచర్లుగా అయ్యుండి నిరుపేదల ప్రజలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పలు బినామీ పేర్లతో కొనుగోలు చేసిన ఈ ప్రభుత్వ ఉద్యోగిల పై తగు చర్యలు తీసుకొని బీనామీ పేర్లతో ప్రభుత్వ స్థలాలు కొని ఇల్లు నిర్మించిన వాటిని టీచర్లకు విక్రయించిన వారి పై కూడా విచారణజరిపించాలనీ గూడూరు రెవెన్యూ శాఖ తక్షణం ఖాళీ స్థలాలను ఇళ్లను అధికారులు స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ అధికారుల నుండి ఏలాంటి అనుమతి లేకుండా కాలువలు తీయించటం చుట్టు పక్కల నివాసం ఉండే ప్రజలను ఇబ్బంది కలిగేలా కాలవలు తీయించటం పలువురు నడిచే దారిని ఆక్రమించి కారు బైక్లు పెట్టుకున్నందుకు రోడ్డు ఆక్రమించిన ఈ ప్రభుత్వ టీచర్ల పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపాలిటీ అధికారులను రెవిన్యూ శాఖ వారిని స్థానిక ప్రజలు కోరుతున్నారు...

# రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## - సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## - భూ సమస్యలను తప్పక పరిష్కరిస్తాం

## - అర్హులైన లబ్ధిదారులందరికీ ఇంటి పట్టాలు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేస్తూ వారి పక్షపాతిగా వ్యవహరిస్తుందని సత్యవేడు ఎమ్మెల్యేకోనేటి ఆది మూలం పేర్కొన్నారు.మంగళవారం ఉదయం నారాయణవనం మండలం భీముని చెరువు గ్రామంలోని సచివాలయం రైతు సేవా కేంద్రం లో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పట్టా దారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలంతో పాటు జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ రైతులకు సంబంధించి ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా పీఎం కిసాన్ అందించడంతోపాటు యూరియా రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ధాన్యాలను కొనుగోలు చేస్తున్నట్టు గుర్తు చేశారు.అలాగే రైతులకు సంబంధించి ఏదైనా భూ సమస్యలు ఉంటే రెవిన్యూశాఖ తప్పక వారికి సహకరించి ఆ సమస్యను పరిష్కరించే విధంగా సహకరించాలని తాసిల్దార్ రోజారాణిని కోరారు.అలాగే మరణించిన వారిపై పట్టాదారు పాస్ పుస్తకాలు ఉంటే కుటుంబం సంబంధించిన వారికి పట్టాలు మంజూరు చేయాలని అన్నారు.

**అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు**

అర్హులైన ప్రతి ఒక్కరికి రెవిన్యూ శాఖ తరపున ప్రభుత్వం మంజూరు చేసే 1.5 సెంట్ల ఇంటి పట్టాలను అందించాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రెవెన్యూ శాఖను ఆదేశించారు.ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకెళ్లడంతో తప్పక న్యాయం చేస్తామని చెప్పినట్లు తెలిపారు.సత్యవేడు నియోజకవర్గంలోని నారాయణవనం మండలం భీముని చెరువు కశిం మిట్ట గ్రామాలకు చెందిన అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలను అందించి సహకరించాలని కోరారు.అంతకుముందు ఎమ్మెల్యే ఆదిమూలంను దుశ్శాలువ పూలమాలవేసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కోనేటి సుమన్ కుమార్, తాసిల్దార్ రాజా రాణి, ఎంపీడీవో అరుణ,ఆర్ ఐ అంజనమ్మ, వీఆర్వోలు, సర్పంచ్ ఆరుముగం స్థానిక నాయకులు రవీంద్ర సుబ్రహ్మణ్యం కే నాగయ్య ఎన్ రమేష్ ఎస్ రాజేష్ కే మణి సచివాలయం ఉద్యోగులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించండి

## -ప్రభుత్వ ఉద్యోగ సంఘం నేతలు పలువురు ఎమ్మెల్యేకు వినతి

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ప్రభుత్వ ఉద్యోగ సంఘం నేతలు పలువురు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు వినతి సమర్పించారు.మంగళవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పలువురు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను కలసి సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు అందాల్సిన బకాయిల చెల్లింపు కోసం రోడ్డు మ్యాప్ ను ప్రకటించాలన్నారు.ఇందుకు తగ్గట్టు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని కోరారు. ఒకవేళ నగదు రూపంలో బకాయల చెల్లింపుకు వీలుకాని పక్షంలో ప్రత్యామ్నాయ అవకాశాలను పరిశీలించాలన్నారు. విశ్రాంత న్యాయమూర్తితో ముగ్గురు సభ్యులతో వేతన సవరణ కమిటీ ఏర్పాటు చేసి మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. అలాగే సిపిఎస్, జిపిఎస్ పెన్షన్ విధానం స్థానంలో సామాజిక భద్రత ఉండేలా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని తీసుకురావాలన్నారు. ఇటువంటి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం నుంచి సానుకూలంగా పరిష్కారం అయ్యేటట్టు చూడాలని ఉద్యోగ సంఘం నేతలు కోనేటి ఆదిమూలంకు విన్నవించారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పందిస్తూ జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యల తో పాటు ఉద్యోగ సమస్యలు కూడా ప్రస్తావిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీజిఈఏ జిల్లా నేత కిరణ్ కుమార్, పురుషోత్తం రెడ్డి,ఏపీ రెవెన్యూ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలాజీ రెడ్డి, మహిళా సెక్రటరీ చిట్టెమ్మ, త్రివిక్రమ రావు,ఈశ్వరయ్య,బలరాం, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.



# మోహన్ బాబు యూనివర్సిటీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండీ అరుణాచలం

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుల పై దారుణానికి పాల్పడ్డ మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలి అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండీ అరు ణాచలం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలోని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులపై దౌర్జన్యం చేసి కిడ్నాప్ కుపాల్పడిన మోహన్ బాబు యూనివర్సిటీ గుండాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మోహన్ బాబు యూనివర్సిటీలో అధిక ఫీజులు కు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు చేస్తున్న ఆందోళనలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు వెళుతున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, వినోద్ లను మోహన్ బాబు యూనివర్సిటీ కి సంబంధించిన గుండాలతో, రౌడీలతో దౌర్జన్యంగా దాడులు చేయించి కిడ్నాప్ చేశారని ఆవేదన వేక్తం చేసారు. సినిమా రంగంలోనూ రాజకీయాల్లోనూ పేరు ప్రఖ్యాతులు సంపాదించిన మోహన్ బాబు గారు ఇలా చట్ట వ్యతిరేకంగా వ్యవహరించడం న్యాయం కాదని విమర్శలు చేసారు. తక్షణమే జిల్లా పోలీస్ యంత్రాంగం బాధ్యుడైన సినీ నటుడు మోహన్ బాబు పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కిడ్నాప్ అయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల మాల మహానాడు ప్రధాన కార్యదర్శిగా బల్లి మధు

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట




తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల మాల మహానాడు ప్రధాన కార్యదర్శిగా బల్లి.మధు నియమితులయ్యారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన మాల మహానాడు సమావేశంలో మాల మహా నాడు రాష్ట్ర అధ్యక్షులు యామల. సుదర్శనం, రాష్ట్ర కార్యదర్శి స్వర్ణ.వెం కయ్యలు నాయుడుపేట పట్టణానికి చెందిన బల్లి.మధును తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అనంతరం వారు బల్లి.మధుకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బల్లి మధు మాట్లాడుతూ..తన పై నమ్మకంతో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. దళితుల ఆత్మగౌరవం కాపాడుతూ మాలల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మాల మహానాడు సంస్థను బలేపేతం చేసేందుకు పని చేస్తానని తెలియజేశారు...

# కోలా ఆనంద్ ని సన్మానించిన జనసేన జనసేన థామస్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ని కె. వి.బి. పురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ కార్యదర్శి సతీష్,సంయుక్త కార్యదర్శి నరేష్, కిరణ్,మునేంద్ర,విజయ్ కుమార్,రాజేష్, విజయ్, సిద్దు,పాపయ్య మరియు కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. 1983 పూర్వ విద్యార్థుల కలయిక కొరకు, విచ్చేసిన కోల ఆనంద్ జనసేన నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ, కాత్రపల్లి నుంచి కాశి వరకు ఎదిగిన కొలా ఆనంద్,ప్రస్తావనం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కోలా ఆనంద్ మండల స్థాయి నుంచి ఢిల్లీ స్థాయికి వెళ్లడం మండల వాసిగా మాకందరికీ గర్వకారణమని థామస్ తెలిపారు.

# ఇరుగుళం గ్రామానికి గర్వకారణంగా నిలిచిన కరాటే క్రీడాకారులు

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



ఇరుగుళం గ్రామానికి చెందిన బందిలి రంగారావు (హెడ్ కానిస్టేబుల్ -- ఏఆర్) కుమారులు జనవరి 30, 31 మరియు ఫిబ్రవరి 1 తేదీలలో విశాఖపట్నం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 9వ అంతర్జాతీయ కరాటే పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి మెడల్స్ కైవసం చేసుకున్నారు. 13 సంవత్సరాల విభాగంలో పాల్గొన్న ఆర్. జోగేష్, కరాటే కట్ట విభాగంలో లిప్రథమ స్థానం (గోల్డ్ మెడల్)లితో పాటు, కరాటే కుమితే విభాగంలో కూడా ప్రథమ స్థానం (గోల్డ్ మెడల్) సాధించి రెండు బంగారు పతకాలు అందుకున్నారు. అదేవిధంగా 7 సంవత్సరాల విభాగంలో పోటీపడిన ఆర్. శశి ప్రీతమ్, కరాటే కట్ట విభాగంలో ప్రథమ స్థానం (గోల్డ్ మెడల్), కరాటే కుమితే విభాగంలో ద్వితీయ స్థానం (సిల్వర్ మెడల్) సాధించి ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయంతో బందిలి కుటుంబంతో పాటు ఇరుగుళం గ్రామ ప్రజలు గర్వం వ్యక్తం చేస్తూ, చిన్నారులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

# శ్రీవారీభక్తుల మనోభావాలును కాపాడట మన అందరి భాధ్యత జనసేన థామస్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



దేవాలయాల పవిత్రాతను కాపాడుటమె మన అందరి భాధ్యత అని,శ్రీవారి భక్తులా విశ్వాసలతో ముడిపడిన ఈ అంశలను ప్రజలకు వివరిస్తామని,కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ రిపోర్టర్ల సమావేశాలో స్పష్టం చేశారు.గత పాలకులు భక్తుల మనోభావాలతో ఆగవరంగా, నడుచుకొన్నాయిుని, జరిగినా తప్పులను,ఎత్తిచూపుతుంటే వైసీపీ నేతలు యెదురుదాడి చెయ్యడం సరికాదు.మేము వాస్తవాలు గురించే తాము మాట్లాడుతాము అని,అపచారానికి పాల్పడినవారిని,వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి.

# అక్షర ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలి

- యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించాలి
- పి3 విధానాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
అక్షర ఆంధ్ర, లియూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను, పి3, తదితర అంశాలపై పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, మునిసిపల్ కమీషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా అక్షర ఆంధ్ర, లియూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను, పి3, తదితర అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అక్షర ఆంధ్ర" అక్షరాస్యత కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అక్షరాస్యత లేని ప్రతి వ్యక్తిని గుర్తించి, వారికి చదువు--వ్రాయడం నేర్పే బాధ్యతను క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలోలబ్ధిదారుల ఖచ్చితమైన గుర్తింపు,తరగతుల నిరంతర నిర్వహణ,అభ్యాస పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. "అక్షర ఆంధ్ర" ద్వారా ప్రతి పౌరుడికి చదువు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమాన్ని సామూహిక బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక--ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలి,డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలి,ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి అని సూచించారు. సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం, తప్పుడు నమోదు జరిగితే సంబంధిత సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదని, దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి3 విధానాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో మరింత బలంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి,స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి, పారదర్శకత, బాధ్యతతో పనులు నిర్వహించాలి అని తెలిపారు. పి3 ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని, ప్రజల నమ్మకం పెరుగుతుందని పేర్కొంటూ, అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ విధానాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోస్మాండ్, డి ఎల్ డి ఓ నారాయణ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, ఇరిగేషన్ డి ఈ రాధాకృష్ణ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ జగదీష్, డిప్యూటీ రవాణా కమీషనర్ మురళి మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ జె డి ప్రసాద రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల నేతల కిడ్నాప్ హేయమైన చర్య

- మోహన్ బాబు, మంచు.విష్ణు లను తక్షణం అరెస్టు చేయాలి
- మోహన్ బాబుకు ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలి
- సిపిఐ.ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి
శ్రీవిద్యానికేతన్ లో అనేక సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలకు సిద్దమైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్ లను శ్రీవిద్యానికేతన్ చెందిన కొందరు వారి పై దాడి చేసి దౌర్జన్యంగా కిడ్నాప్ చేసి తమ వాహనాల్లో తీసుకువెళ్లడం హేయమైన చర్యని సిపిఐ.ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ తెలిపారు. విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసి తమ పబ్బం గడుపుకోవాలని చూడటం హేయమైన చర్య అన్నారు. గతంలోను విద్యానికేతన్ లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లి తండ్రులు ఆందోళన చేశారని పేర్కొన్నారు. కిడ్నాప్ చేసిన వారిని మోహన్ బాబుకు చెందిన నారావారిపల్లె వద్ద ఫామ్ హౌస్ లో బాధిత విద్యార్థి సంఘాల నేతను అలాగే నిందితులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ప్రకటించడం హర్షణీయమని తెలిపారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇందులో శ్రీవిద్యానికేతన్ వ్యవస్థాపకుడు మోహన్ బాబు ప్రమేయం ఉందనే ఆరోపణల పై లోతైన విచారణ జరిపించి అదే నిజమైతే ఆయనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటుగా విద్యానికేతన్ లో విద్యార్థుల సమస్యల పై ప్రభుత్వం విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు...

# కళాశాలలలో బౌన్సర్లు ఎందుకు..?

- విద్యా సంస్థలు నడిపే నైతిక హక్కు మోహన్ బాబుకు లేదు
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు.మురళి
- మోహన్ బాబు విశ్వ విద్యాలయం గుర్తింపును రద్దు చేయాలి
- సిపిఐ రాష్ట్ర రైతు సంఘం నాయకులు రామానాయుడు
- కిడ్నాప్ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా ఎస్పీ, కలెక్టర్లకు కృతజ్ఞతలు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి
కిడ్నాప్ ఘటనను నిరసిస్తూ మంగళవారం తిరుచానూరు పోలీస్ స్టేషన్ వద్ద విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మోహన్ బాబును తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా అనంతరం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రాంగణంలో విద్యార్థులను అదుపు చేయడానికి బౌన్సర్లను ఏర్పాటు చేయడం ఏమిటని ఇది పూర్తిగా ఉన్నత విద్యా మండలి నిబంధనలకు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి తీవ్రంగా విమర్శించారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం. ప్రశ్నించిన వారిని బెదిరించడం, విద్యార్థి సంఘాల నాయకులను కిడ్నాప్ చేయడం వంటి ఘటనలు చూస్తుంటే మోహన్ బాబుకు విద్యా సంస్థలు నడిపే హక్కు లేదని స్పష్టమవుతోందని అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కందారపు.మురళి మాట్లాడుతూ.. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో చదువుకున్న బీటెక్ విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొనాలంటే ఒక్కో విద్యార్థి నుంచి రూ.40,000 వసూలు చేస్తున్నారని విశ్వ విద్యాలయం ప్రాంగణంలో ఉన్న అద్దె గదుల్లో నివసించే విద్యార్థుల నుంచి ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇది పూర్తిగా విద్యా రంగంలో దోపిడీ విధానమని ఆరోపించారు. ఈ అక్రమాల పై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఫీజు రెగ్యులేటింగ్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం త్రీ మెన్ కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆ కమిటీ దర్యాప్తులో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేసిన విషయం వాస్తవమేనని తేల్చి, అపరాధ రుసుముగా రూ.26 కోట్లను ప్రభుత్వానికి చెల్లించాలని స్పష్టం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో మోహన్ బాబు యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకుని ఆ విషయాన్ని బహిరంగపరచకుండా ఉండాలని విద్యార్థి సంఘాల నాయకులతో ఒప్పందాలకు ప్రయత్నించిందని విశ్వ విద్యాలయం పీఆర్‌ఓ సతీష్ ద్వారా మంతనాలు జరిపి ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లిస్తామని చెప్పిందన్నారు. విద్యార్థి సంఘాలు న్యాయపోరాటం, ప్రజాస్వామ్య నిరసన మార్గాలను కొనసాగించాయని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్‌లను మోహన్ బాబు విశ్వవిద్యాలయానికి చెందిన బౌన్సర్లు మూడు కార్లలో వచ్చి తిరుపతి కలెక్టరేట్ వద్ద జాతీయ రహదారి పై దాడి చేసి బలవంతంగా వాహనాల్లో ఎక్కించి కిడ్నాప్ చేయడం తీవ్ర ప్రజాస్వామ్య విఘాతమని అన్నారు. కిడ్నాప్ విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌లకు సమాచారం అందించడంతో వారు యుద్ధప్రాతిపదికన స్పందించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నారావారిపల్లిలోని మోహన్ బాబు ఫామ్ హౌస్ వద్ద విద్యార్థులను గుర్తించి సురక్షితంగా విడిపించారని తెలిపారు. అప్పటికే విద్యార్థుల పై తీవ్రంగా దాడులు చేయడంతో వారు గాయాల పాలయ్యారని పేర్కొన్నారు. సినిమాల్లో విలన్ పాత్రలు పోషించిన మోహన్ బాబు, నిజ జీవితంలో కూడా విద్యార్థుల ప్రజాస్వామ్య పోరాటాలను అణిచి వేయడానికి ఇంత దుర్మార్గానికి పాల్పడడం దారుణమని నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులకు విద్యా సంస్థలు నడిపే హక్కు ఏ మాత్రం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటన పై స్పందించి తిరుపతిలో ఎన్నడూ జరగని విధంగా జాతీయ విద్యార్థి సంఘాల నాయకుల కిడ్నాప్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మోహన్ బాబు విశ్వ విద్యాలయం పై సమగ్ర దర్యాప్తు జరిపి ఆ సంస్థ గుర్తింపును రద్దు చేయాలని అవసరమైతే ప్రభుత్వమే స్వాధీన పరచుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విద్యార్థుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ ఘటన పై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి చెల్లించాల్సిన అపరాధ రుసుమును వసూలు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి లక్ష్మి డిమాండ్ చేశారు. కిడ్నాప్ ఘటన పై తక్షణమే స్పందించి విద్యార్థులను సురక్షితంగా విడిపించిన జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఏఎస్పీ రవి మనోహరాచారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఘటనలు తిరుపతిలో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వేణుగోపాల్, జయచంద్ర, జి.బాలసుబ్రమణ్యం, మాధవ్, బుజ్జి, సిపిఐ నాయకులు చిన్నం పెంచలయ్య, కేతారి.రాధాకృష్ణ, జల్లి.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు...




## జీ రాంజీ వద్దు - ఉపాధి హామీ ముద్దు



ప్రజా భూమి ప్రతినిధి - ఏర్పేడు
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికులు, పేద రైతుల ఆకలి చావులు, వలసలు తగ్గించడానికి బాసటగా ఉన్న ఉపాధి హామీ పథకం పేరు మార్చి,125 రోజుల పని దినాలంటూ వ్యవసాయ కార్మికులను కేంద్ర ప్రభుత్వం మభ్యపెడుతున్నదని దీనికి తోడుగా రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలకు కూడా వత్తాసు రావడం హేయమైన చర్యని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రంగయ్య, నాయకులు హేమాద్రి మండిపడ్డారు. ఈ నేపథ్యంలో సిపిఎం నాయకులుమంగళవారం ఏర్పేడు మండలంలోని ముసలిపేడు, కందాడు పంచాయతీలలోని ఉపాధి కూలీలతో సమావేశమయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు మేలు చేకూర్చేందుకు ఏ విధంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు మొండి చెయ్యి చూపిస్తున్నదోనని పని ప్రదేశం వద్ద ఉపాధి కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం స్థానిక సచివాలయాల్లో అధికారులకు కరపత్రాలను అందజేసి ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు, కనీస వేతనం రూ.600 ఉండి యధావిదంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు...

## ఘనంగా మాజీ సైనికుల వెటరన్స్ డే ఉత్సవాలు




ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:
మాజీ సైనికుల వెటరన్స్ డే ఉత్సవాలను మంగళవారం స్థానిక ఏపీ ఎన్జీ, జీవో జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఫీల్డ్ మార్షల్ జనరల్ కరియప్ప సేవలకు గుర్తింపుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 3 వ తేదీన మాజీ సైనికుల వెటర్నన్స్ డే వేడుకలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్సీసీ కమాండింగ్ ఆఫీసర్ వివేక్ మోనిష్, లెఫ్టినెంట్ కల్నల్ లోకనాథం, గ్రూప్ కమాండర్ ( ఈ హెచ్ఎస్ ) కృష్ణ హాజరయ్యారు. ఈ క్రమంలో హాజరైన త్రివిధ దళాలలో 70 సంవత్సరాలకు పైబడిన 62 మంది మాజీ సైనికులను జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి కెవి రాఘవులు ఉమ్మడి చిత్తూరు జిల్లా తరఫున ఆహ్వానించి దుస్సాలువలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ రాష్ట్ర సైనిక సంక్షేమశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు, తిరుపతి జిల్లాల మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, చిత్తూరు జిల్లా సైనిక సంక్షేమశాఖ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది మాజీ సైనికులు పాల్గొన్నారు.

## శ్రీనివాస మంగాపురం బ్రిడ్జి వద్ద రోడ్డు గుంతలు పడి నెలలు గడుస్తున్న పట్టించుకొని అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి - చంద్రగిరి
తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురం బ్రిడ్జి వద్ద రోడ్డు గుంతలు పడి నెలలు గడుస్తున్న పట్టించుకొని అధికారులు. ఇదే రోడ్డులో నిత్యం శ్రీనివాసమంగాపురంకు భక్తులు గుంతల రోడ్డు వద్ద పడి ప్రమాదానికి గురై గాయాలు పాలవుతున్న పరిస్థితి. కొన్ని రోజులలో శ్రీనివాస మంగాపురం బ్రహ్మోత్సవాలు జరుగుతున్న క్రమంలో ఇప్పుడైనా గుంతలు పుడుస్తారా..? లేదా..? ఇదే మంగాపురంలో టిప్పర్ లారీలు గ్రావెల్ హైవే రోడ్డు పనులు కోసం రవాణా చేస్తున్నారు. కనీసం వారు కూడా గుంతకు మట్టి పోయలేని పరిస్థితి. టీటీడీ అధికారులు లేదా ఆర్ అండ్ బి అధికారులు ఎవరైనా పట్టించుకుంటారా లేదా చూడాల్సిన పరిస్థితి. చంద్రగిరి ఎంతో ప్రతిష్ఠాత్మక అభివృద్ధి పనులలో దూసుకుపోతుంది. ఈ రోడ్డు గుంత వద్ద ప్రజలు, భక్తులు ప్రమాదాలు బారిన పడుతున్న ఎందుకు బాగు చేయలేక పోతునారు..? ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు, భక్తులు, కోరుతున్నారు...

## 2026-2027 బడ్జెట్ పై హర్షం

**వికసిత ఆంధ్ర ప్రదేశ్- వికసిత భరత్ లక్ష్యం గా ముందుకు వెళ్తున్న బీజేపీ**

**9వ కేంద్ర బడ్జెట్ -- భారత ఆత్మవిశ్వాసానికి ప్రతిబింబం**

**కేవీబీ పురం మండల అధ్యక్షులు నాలి బాబు యాదవ్**




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం
కరోనా కల్లోలం తర్వాత కూడా, ప్రపంచం తడబడిన వేళల్లోనూ భారత్ మాత్రం తన దారి తప్పలేదు. స్థిరత్వంతో ముందుకు నడిచింది. అంకెల్లో కాదు ఆలోచనల్లో మార్పు భయంతో కాదు భరోసాతో తీసుకున్న నిర్ణయాలు. ఆర్థిక క్రమశిక్షణతో బలమైన పునాది, వృద్ధికి ఊపునిచ్చే విధానాలు, సంస్కరణలతో భవిష్యత్‌కు సిద్ధమైన ఆర్థిక వ్యవస్థ. ఇది ఒక బడ్జెట్ కాదు దేశాన్ని నడిపిస్తున్న మహిళా సంకల్పం. నిశ్శబ్దంగా, దృఢంగా, ఫలితాల మీద దృష్టితో. నారీ శక్తి అంటే ఇదే. భారత్ ఎదుగుదల అంటే ఇదే. ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా. ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు కేటాయిస్తూ, ఏపీ, ఒడిశా, తమిళనాడు, కేరళలో మైనింగ్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా మూడు కెమికల్ రీసెర్చ్ పార్కులు, రెండు హైటెక్ టెక్నాలజీ హబ్స్, మూడు డెడికేటెడ్ కెమికల్ పార్కుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సెమీకండక్టర్ మిషన్‌కు రూ.40 వేల కోట్లు, కంటైనర్ తయారీ రంగానికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. జౌళి రంగానికి ప్రోత్సాహం కల్పిస్తూ మెగా టెక్స్‌టైల్ పార్కులు, ఖాదీ, హ్యాండ్లూమ్, హస్తకళలకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు, ఎస్ ఎం ఈ రంగానికి రూ.10 వేల కోట్లు, మైక్రో సెక్టార్‌కు రూ.2 వేల కోట్లు కేటాయిస్తూ బడ్జెట్ ద్వారా సమగ్ర ఆర్థిక బలోపేతమే లక్ష్యమని కేంద్రం స్పష్టంచేసింది.

## లేబర్ కోడ్లు ప్రమాదం - సిఐటియు ఆశా వర్కర్ యూనియన్



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:
లేబర్ కోడ్ తో కార్మికులకు చాలా అన్యాయం జరుగుతుంది అని సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి రమేష్ మండిపడ్డారు. మంగళవారం దాసుకుప్పం గ్రామంలోని పి హెచ్ సి లో ఆశా వర్కర్లతో సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి రమేష్ కలిసి వినతి పత్రాని మెడికల్ ఆఫీసర్ కి అందించడం జరిగినది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటి రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగినదన్నారు. ప్రమాదకరం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ప్రయోజనం కోసమే లేబర్ కోర్టును చర్చి పనిగంటలు ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచి ఓవర్ టైం కు ఆదరణకు జీతం చెల్లించబడుతుందన్నారు. కనీసం వేతనం కోసం కార్మికులు బేర సారాలు ఆడే హక్కు హరించిదన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ కార్మిక వాటా నిధులు ఎగ్గొట్టిన యజమానులు కాంట్రాక్టర్లు పై ఏ విధమైన శిక్షలు ఉండవన్నారు. యూనియన్ రిజిస్ట్రేషన్లను ఏకపక్షంగా రద్దు చేయబడతాయన్నారు. కనీస వేతనం ఈఎస్ఐ బోనస్ పెన్షన్ అమలు కావన్నారు. ఒకే దేశం ఒకే వేతనం పేరుతో జాతీయ కనీస వేతనం రోజుకు 178 రూపాయలు ప్రకారం కార్మికులు వేతనాలు తగ్గుతాయన్నారు. కావున ప్రతి ఒక్క కార్మికుడు ఈ చట్టాలగురించి తెలుసుకొని పోరాటాలకు సిద్దం గా వుండాలన్నారు.

## విద్యార్థి సంఘాల నేతల కిడ్నాప్ హేయం

**- మోహన్ బాబు, మంచు విష్ణు లను తక్షణం అరెస్టు చేయాలి**

**-అంగేరి పుల్లయ్య**



ప్రజా భూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి టౌన్
శ్రీవిద్యానికేతన్ లో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్ లపై యాజమాన్యం దాడికి దిగి కిడ్నాప్ చేయడం హేయమైన చర్యని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి, కిడ్నాప్ కు వ్యతిరేకంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యానికేతన్ లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లి, తండ్రులు ఆరోపిస్తున్నారని పుల్లయ్య తెలిపారు. ప్రశ్నిస్తే విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి సమస్యలపై ఆందోళన చేపట్టేందుకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసి కిడ్నాప్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఇందుకు విద్యానికేతన్ వ్యవస్థాపకుడు మోహన్ బాబును, మంచు విష్ణును బాధ్యులను చేస్తూ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటుగా విద్యానికేతన్ లో విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, వేణు, వెంకటేష్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా ఏపీ

**వచ్చే ఐదేళ్లలో 50 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం**
**త్వరలోనే రాష్ట్రమంతటా శిక్షణ తరగతులు**
**ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు**
**లంబసింగిలో కుంకుమ పువ్వు సాగుకు ప్రణాళికలు**
**వ్యవసాయం, అనుబంధ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



ప్రజాభూమి/ప్రతినిధి,అమరావతి:- ఏపీని అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు.. 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారని అన్నారు. దీనిని సమర్థవంతంగా అమలు చేస్తూ... 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులు, 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేపట్టేలా చూడాలని స్పష్టం చేశారు. వ్యవసాయం, అనుబంధ శాఖలపై అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్య మంత్రి రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, పంట ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుంద న్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తుల నాణ్యత తెలిసేలా సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సదుపాయం కల్పించాల న్నారు. అలాగే వ్యవసాయ విద్యార్థులు ప్రకృతి సాగు చేయడం ద్వారా దాని వల్ల వచ్చే ఫలితాలను స్వయంగా తెలుసుకునేలా చేయాలన్నారు. ప్రకృతి సాగుకు సంబంధించి ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ వంటివి ఈ ఏడాది ఏప్రిల్ కల్లా వచ్చేలా చూడాలని ఆదేశించారు. అలాగే జూన్ నాటికి రాష్ట్రమంతటా పూర్తి కావాలని ముఖ్యమంత్రి సూచించారు. సుభాష్ పాలేకర్‌తో రాష్ట్రమంతటా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగ తులు నిర్వహిస్తామని సీఎం చెప్పారు. అంతర్జా తీయ, జాతీయ మార్కెట్లో ఏపీ వ్యవసాయ ఉత్పత్తు ల వాటా అధికంగా ఉండేలా చూడాలన్నారు.

**ఎల్‌నినో ఎదుర్కొనేలా ప్రణాళికలు**

రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు నష్టపోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకో వాలని... వర్షాభావ పరిస్థితులు నెలకొనే ప్రాంతాల్లో సంప్రదాయ పంటల స్థానంలో ప్రత్యా మ్నాయ పంటలకు ప్రణాళికలు రూపొం దిం చాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచిం చారు. ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ 'భారత్ విస్తార్' వంటి వాటిని రాష్ట్రంలోనూ వినియోగించుకోవాల న్నారు. రాయలసీమలో ఒకప్పుడు నీటి సమస్య ఉండేది... సమర్ధ నీటి నిర్వహణతో ఈ ఏడాది ఆ సమస్యను తీర్చాం... అన్ని రిజర్వాయర్లు నింప డంతో సాగునీటికి లోటు లేకుండా చేశామ న్నారు. యూఏస్, ఈయూతో ట్రేడ్ ఒప్పందం నేపధ్యంలో రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు మరింత అవకాశం కలిగిందని అధికారులు వివరిం చగా..., అయితే నాణ్యతా ప్రమాణాలను కచ్చి తంగా పాటించేలా చూడాలని సీఎం అన్నారు.

**ఇకపై ఆక్వా సాగు నమోదు తప్పనిసరి**

ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కల్టివేషన్, ప్రాసెసింగ్, మార్కెటింగ్... ఇలా అన్ని అంశాలు అంతర్జాతీయ స్థాయిలో కోకో సిటీలో ఉండాలన్నారు. మామిడి, కోకో, జీడిమామిడి, కొబ్బరి తోటల్లో అం తర్ పంటల సాగుకు అవకాశాలు ఉన్నాయని... రైతుల్ని ఆ దిశగా ప్రోత్సహించాల న్నారు. అరటి ఉత్పత్తిలో దేశంలోనే రెండో స్థానంలో ఉన్నప్పటికీ... ఎగుమతుల విషయంలో వెనకబడ్డామని, ఎగుమతులపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, స్థానిక గిరిజనుల భాగస్వామ్యంతో పీపీపీ విధానంలో లంబసింగిలో పెద్దఎత్తున కుంకుమ పువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలన్నారు. ఆక్వా సాగు వివరాలను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకో వాలని ముఖ్య మంత్రి చెప్పారు. పౌల్ట్రీ రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్ట్‌ను రైతులకే ఇవ్వాలని సీఎం నిర్దేశించారు. వ్యవసా యం, అనుబంధం రంగాలకు సంబంధించి కేంద్ర పాలసీలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని చెప్పారు.

**పంటల ప్రాముఖ్యత తెలిసేలా ఫెస్టివల్స్**

ప్పంలో ఫ్లవర్ ఫెస్టివల్ నిర్వహించినట్టే మన పంటలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో పలు ఫెస్టివల్స్ నిర్వహణకు ఆలోచన చేయాలని, దీంతో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ విస్తృతం అవుతుందన్నారు. అవసరమైతే కేంద్రంతో మాట్లాడి మన వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైల్ బోగీలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. హార్టీకల్చర్, ఆక్వాకు ఏపీ గమ్యస్థానంగా ఉందని... ఈ పంట, శాటిలైట్ సమాచారం ద్వారా దిగుబడి అంచనా వేసి, అందుకు అనుగుణంగా మార్కెటింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఫ్రూట్ కవర్లతో మామిడికి మంచి నాణ్యత-ధర వచ్చిందని, జామ, దానిమ్మ వంటి పండ్ల తోటలకు ఈ విధానాన్ని అనుసరించేలా చూడాలని సీఎం చెప్పారు. ఫుడ్ క్లస్టర్ల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు ఎంవోయూ కుదుర్చుకున్న సంస్థలు త్వరితగతిన నెలకొల్పేలా సంప్రదింపులు జరపాల న్నారు. త్వరలో మామిడి ప్రాసెసింగ్ యజమాను లతో సమావేశం నిర్వహించి, వారి సమస్యలు పరిష్కరిద్దామని సీఎం చెప్పారు.

**పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్**

మార్కెట్ యార్డులు ఉన్నచోట రైతు బజార్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసర మైన చోట రైతు బజార్లను ఆధునీకరించాలన్నారు. విజయవాడలో పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. సమీక్షలో డిజి రైతు బజార్ యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా కూరగాయ లను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం కలుగుతుంది. అలాగే ఫార్మ్ మిషనరీ కోసం ఏపీఏఐఎంఎస్ యాప్‌ను, కిసాన్ డ్రోన్ యాప్‌ను ప్రారంభించారు. రైతులు తమకు అవసర మైన ట్రాక్టర్లు, డ్రోన్లు, గడ్డికోత మిషన్లు, పవర్ టిల్లర్లు, బేలర్లను బుక్ చేసుకుని సేవలు పొందవచ్చు. రాష్ట్రంలో మొత్తం 9,512 యంత్రపరి కరాలను ఇందుకు సిద్ధంగా ఉంచారు. ఇకపై రైతులే నేరుగా ఈ క్రాప్‌ను నమోదు చేసుకునే వెసులుబాటుపై వారికి అవగాహన కల్పించాలని, అలాగే వారి సందేహాలు నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.



## ధర్మవరంలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ : హరీష్ బాబు

ప్రజాభూమి, ధర్మవరం

జాతీయ అంధత్వ నివారణ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా 2025–2026 విద్యా సంవత్సరానికి గాను పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలు, కంటి అద్దముల పంపిణీ కార్యక్రమం ధర్మవరం పట్టణంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో భాగంగా ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో ఉన్న ఎంపీఎల్ బాలికల ఉన్నత పాఠశాల లో దృష్టిలోపంతో బాధపడుతున్న 27 మంది విద్యార్థినులను గుర్తించి, వారికి ఉచితంగా కంటి అద్దములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ము ఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థిలకు కంటి అద్దములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజారోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ముఖ్యంగా పేద కుటుం బాల పిల్లలు, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నా రని అన్నారు. చిన్న వయసులోనే కంటి సమస్యలను గుర్తించి, వైద్యుల సూచనల మేరకు ఉచి తంగా కళ్ల జోళ్లు అందించడం ద్వారా విద్యార్థుల చదువుపై పడే ప్రతికూల ప్రభావాన్ని నివారించవచ్చని తెలిపారు. విద్యార్థినుల దృష్టిలోపాలు తొలగితే వారు చదువులో మరింత శ్రద్ధగా ముందు కు సాగగలుగుతారని, విద్యాభి వృద్ధితో పాటు ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందని హరీష్ బాబు పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజారోగ్య కేంద్రిత పాలన వల్లే ఇలాంటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఫలితాలు ఇస్తున్నాయని, ఈ కార్యక్రమం విద్యార్థిను లు, తల్లిదండ్రుల్లో మంచి స్పందనను పొందిందని హరీష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయ రాంప్రసాద్, ఉపాధ్యాయ బృందం, డిపై డి.ఎం.హెచ్.ఓ చెన్నారెడ్డి, మెడికల్ ఆఫీసర్ ప్రియాంక, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డైరీ, రైతు లోకం పుస్తకాలు ఆవిష్కరణ



ప్రజాభూమి,పుట్లూరు

అనంతపురం జిల్లా పుట్లూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆద్వర్యంలో రైతులకు ఉఫయోగపడేఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డైరీ మరియు రైతు లోకం పుస్తకాలు ఆవిస్కరణ కార్యక్రమం మండల తహసీల్దార్ కార్యయాలం ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈకార్యక్రమంలో పుట్లూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ ఎస్సై సురేంద్రబాబు, మండల రెవెన్యూ ఆర్ ఐ మధనమోహన్ రెడ్డీ గారు అగ్రికల్చర్ ఆదికారి నాగిరెడ్డి ముఖ్య అతిథులు గా పాల్గొన్ని రైతు సంఘం డైరీ మరియు రైతు లోకం పుస్తకాలను వారిచేతుల మీదుగా ఆవిస్కరించడం జరిగినది మండల పోలీసు అధికారి ఎస్సై సురేంద్రబాబు గారు మాట్లాడుతూ రైతుల అవగాహన పెంచడంలో వ్యవసాయ రంగ అభివృద్ధిలో ఈ డైరీ మరియు రైతులకు పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అదేవిధంగా మండలంలోని రైతులు చిన్నపాటి మనస్పర్థలతో తగాదాలు పడి నేరాలకు పాల్పడకుండా ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తెలియ జేయాలని ఆయన తెలిపారు ఈకార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అద్యక్షులు వి.టి. రామాంజనేయులు గారు ముఖ్య నాయకులు గా హజరై రైతులకు మార్గదర్శక సూచనలు చేశారు. రైతు సంఘం మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి,గారు రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్ గోపాలకృష్ణ మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు బి చిన్నికృష్ణుడుయాదవ్, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి టి.ఓబులయ్య, రైతు సంఘం మండల నాయకులు ఎం.పూలరంగడు, డి ఓబుల్ రెడ్డి, టి.వీరయ్య, టి.పెద్ద ఓబులయ్య,ఏ.నాగయ్య, కే.హుస్సేన్ బాషా, జీరంగి.ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా బస్తాలు పంపిణీ

ప్రజాభూమి తొండూరు:

మండలంలోని మల్లేల,బూచుపల్లె,మడూరు గ్రామ రైతులకు మంగళవారం యూరియా బస్తాలను పంపిణీ చేశారు. మండల కేంద్రమైన తొండూరు రైతు భరోసా కేంద్రంలో ఏవో రాజు రైతులకు మొత్తం 43 టన్నుల యూరియా బస్తాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏవో రాజు మాట్లాడుతూ పోలీసుల సహకారంతో యూరియా పంపిణీలో ఎలాంటి ఘర్షణలు లేకుండా సజావుగా యూరియాను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## శేష వాహనంపై శ్రీ రంగనాథుడు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు భక్తులకు శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతులై దర్శనమిచ్చా రు. ఈ సందర్భంగా పులివెందుల ఆర్యవైశ్య సంఘం వారు అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యం లో స్వామివారికి ఉభయ దారులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు స్వామివారికి పుల్లగూర వెంకటసుబ్బయ్య కుమారుడు సుధాక ర్, భారతీ దంపతుల ఆధ్వర్యంలో ప్రసాదాన్ని భక్తులకు వితరణ కావించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ తేదీ రాత్రి బ్రాహ్మణపల్లి మహిళల తాళాల భజన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రెండవ తేదీ రాత్రి 9 గంటలకు ప్రమీల భాగవతా రించే హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె.వి రమణ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణం పై విజిలెన్స్ సేల్స్ టాక్స్ అధికారుల తనిఖీలు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం లో ఉన్న గురు బాలాజీ రైతు డిపో దుకాణం పై డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సేల్స్ టాక్స్ గీతా వాణి, విజిలెన్స్ సిఐ శివన్న, విజిలెన్స్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్ లు రెండవ రోజు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో పురుగుమందులకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయనందున రూ 10,19150 రూపాయల విలువగల పురుగుమందులు, వాటి అమ్మకాలను నిలుపుదల చేశారు. అదే విధంగా విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయనందున రూ 6,96200 రూపాయల విత్తనాల అమ్మకపు నిలుపుదలను చేయడం జరిగిందని వారు తెలిపారు అలాగే ఎరువుల దుకాణంలో కాలం చెల్లిన బయో ఫెర్టిలైజర్స్ ఆరు కేసులను గుర్తించి మండల వ్యవసాయ అధికారి స్వాధీనం చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కానిస్టేబుల్ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి పాల్గొన్నారు.





## ఘనంగా టిడిపి నేత సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె

టిడిపి నేత డివి. సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక పట్టణంలోని ఆయన మెడికల్ షాప్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్నేహితులు పాల్గొని సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివి.సుబ్బారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో, మంచి రాజకీయ భవిష్యత్తుతో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, పోతిరెడ్డి శివ, మహబూబ్ బాషా, అమర్నాథ్ రెడ్డి, గండి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటరమణ, రామ గంగిరెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పదవుల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలి

### – టిడిపి జిల్లా అధ్యక్షుడుని కలిసిన గంగాధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె





టిడిపి పార్టీకి చెందిన పదవుల్లో యువతకు కూడ ప్రాధాన్యత కల్పించి పదవులు కట్ట బెట్టాలని తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి లు కోరారు. మంగళవారం జమ్మలమడుగు లోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఉన్న టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డిని వేంపల్లెకు చెందిన తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అహమ్మద్ అలీ (సెట్) లు మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు. పార్టీలో ఉత్సాహం పెంచేందుకు యువతకు కూడ అవకాశాలు ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు యువత పార్టీ కోసం కృషి చేశారని తెలిపారు. ఉన్న అవకాశాలను యువతకు కూడ కల్పించి భాగస్వాములు చేయాలని కోరడం జరిగింది. పార్లమెంటరీ పదవుల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి పార్టీ పదవులు ఇవ్వడం జరుగుతుందని భూపేష్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. జిల్లా పదవులు పొందిన వారి ప్రమాణ స్వీకారం పూర్తి అయిన తర్వాత మిగిలిన పార్టీ పదవులను ఎక్కువ శాతం యువతకే కల్పిస్తామని చెప్పినట్లు తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి తెలిపారు.

## పౌల్ట్రీ రైతుల ఆవేదనను గూర్చి పార్లమెంట్ లో ప్రశ్నించిన వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పౌల్ట్రీ రైతుల ఆవేదన గురించి పార్లమెంట్ సమావేశాలలో ఎంపీ అవినాష్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు కోడి ధరలు, మటన్ ధరలను మించి పెరిగాయనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? రాష్ట్రంలోని పౌల్ట్రీ రైతులకు కేంద్ర వ్యాధి నియంత్రణ, బయో-సెక్యూరిటీ లేదా పౌల్ట్రీ బీమా చర్యలు ఏవైనా అమలు చేయబడ్డాయా? లేకపోతే దానికి గల కారణాలు ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. ఇందుకు మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్ర మల శాఖ మంత్రి లలన్ సింగ్ స్పందించారు. అవినాష్ రెడ్డి ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధా నమిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో నాటు కోడి ధరలు మటన్ ధరలను మించి పోలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ నుండి అందిన సమాచా రం ప్రకారం నాటు



కోడి ధర కిలోకు సుమారు రూ. 500 ఉండగా, మటన్ ధర కిలోకు సుమారు రూ. 900 గా ఉందని తెలిపారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తిని నియంత్రిం చడానికి, అరికట్టడానికి జంతు వ్యాధుల నియంత్రణ కోసం రాష్ట్రాలకు సహాయం (ఏఎస్‌సీఏడీ) కార్యక్రమం కింద కోళ్లను చంపడం, గుడ్లను, దాణాను నాశనం చేసినందుకు పరిహారం చెల్లించడానికి భారత ప్రభుత్వ పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ (డి ఎ హెచ్ డి ) రాష్ట్ర ప్రభుత్వాని కి 50 శాతం సహాయం అందిస్తోందని తెలిపా రు. పశుసంవ ర్ధక ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ కార్యక్ర మం కింద కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక, పాడిపరిశ్ర మల శాఖ ముఖ్యమైన పౌల్ట్రీ వ్యాధులకు టీకాలు వేయడానికి రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు సహాయం అందిస్తోందని కూడా కేంద్ర మంత్రి లలన్ సింగ్ తెలిపారు. పశుసంవ ర్ధక, పాడిపరిశ్రమల శాఖవ్యవస్థాపక అభివృద్ధి కింద వ్యక్తులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో), రైతు సహకార సంస్థ (ఎఫ్‌సీవో), జాయింట్ లయబిలిటీ గ్రూప్, స్వయం సహాయక బృందదాలు, సెక్షన్ 8 కంపెనీల ద్వారా పౌల్ట్రీ ఫారాలను స్థాపించడానికి జాతీయ పశుసంవర్ధక మిషన్ కింద రూ. 25 లక్షల వరకు 50 శాతం మూలధన సబ్సిడీని కూడా అందిస్తోందని చెప్పారు.


Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

### గురుశిష్య హస్త శిల్ప శిక్షణ కార్యక్రమం

# యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా పరిశ్రమలు సెంటరు జనరల్ మేనేజరు ఆర్.వెంకటరావు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

స్థానిక పెన్షన్ లైను కార్పెట్ ట్రైనింగు సెంటరులో మంగళవారం గురుశిష్య హస్త శిల్ప శిక్షణ కార్యక్రమం చేతిపనులు, చేతితో ముడి వేసి కార్పెట్ తయారీ కార్యక్రమాన్ని జిల్లా పరిశ్రమలు సెంటరు జనరల్ మేనేజరు ఆర్.వెంకటరావు ప్రారంభించారు. డెవలప్మెంటు కమిషనరు హస్తకళలు, కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి సహకారంతో, అపిటికో లిమిటెడ్ హైదరాబాదు వారిచే ప్రారంభించటం జరిగిందని తెలిపారు. అథిదులుగా మోమిన్ షరీఫ్, హస్తకళా సేవ కేంద్రం విజయవాడ సహాయ సంచాలకులు యన్.అపర్ణలక్ష్మీ, మెప్మా పిడి సుధీర్ కుమార్, డైరెక్టరు షేడ్ సంస్థ ప్రతినిధులు, పి.సౌజన్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమలు సెంటరు జనరల్ మేనేజరు ఆర్.వెంకటరావు మాట్లాడుతూ ఏలూరు కార్పెట్ కు పరిశ్రమకు పూర్వంవైభవం తెచ్చేందుకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచనలతో ఈ కార్యక్రమం ప్రారంభించిన డెవలప్మెంటు కమిషనేరు హస్తకళలు, కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం రెండు నెలలపాటు కొనసాగుతుందని, ముప్ఫయి మందికి శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని యువతీ, యువకులు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మెండుగా పొందాలని అన్నారు. జిల్లాలోని సంప్రదాయ హస్త శిల్ప కళలకు ప్రోత్సాహం కల్పించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అనుభవజ్ఞులైన కళాకారులు (గురువులు) తమ నైపుణ్యాలను శిష్యులకు ప్రత్యక్షంగా బోధించనున్నారని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమం వల్ల సంప్రదాయ హస్తకళలకు పునర్జీవనం కలగడమే కాకుండా, శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంత యువతీ,యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ముడి సరకులు, సాంకేతిక సహకారం, మార్కెటింగు సౌకర్యాలను వినియోగించుకుని ఏలూరు హస్తశిల్ప రంగంలో మంచి ఫలితాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అలీం, ఇంతియాజ్,మౌర్య, కార్పెటు సొసైటీ సంఘ ఉద్యోగులు, శిక్షణ తీసుకుంటున్న యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఏజెన్సీ ప్రాంత రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. మండలంలో పలు రహదారులకు మంగళవారం ఎమ్మెల్యే బాలరాజు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ క్రమంలో పందిరిమామిడిగూడెం నుండి గుబ్బల మంగమ్మ గుడి వరకు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డుకు, దొరమామిడి నుండి అలివేరు వరకు నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. అంతర్వేది గూడెంలో సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి రహదారులతోపాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యంత కీలకమని అన్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వం ఏజన్సీ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని బాలరాజు అన్నారు. ఈ రోడ్ల వల్ల ఏజన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, విద్య, వైద్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని, ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు తీసుకొస్తామని, పోలవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షుడు సరిపల్లి సత్యనారాయణ రాజు, తీగల గోపాలకృష్ణ, జి.ఎస్. నాయుడు, మనోహర్, పూనెం రాజా, ఏలేటి ఏడుకొండలు, దాసరి మాణిక్యాలరావు, గురజాల వెంకటేశ్వరరావు, తుష్టి చిన వెంకటేశ్వరరావు, కైగాల సూరిబాబు, మడివి నాగ దుర్గారావు, జోడే కృష్ణమూర్తి తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తోపుడు బండ్లు పంపిణి




ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

మండల కేంద్రమైన కుక్కునూరులో మండల అభివృద్ధి కార్యాలయం నందు తోపుడుబండ్లను సోమవారం నాడు ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తడి చెత్త ,పొడి చెత్త తోపుడుబండ్లను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వాటి గురించి అవగాహన కల్పించి స్వచ్ఛందంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులే ముందు వరుస వీరులని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుకునూర్ ఎంపీపీ గీతావాణి టిడిపి మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు జనసేన మండల అధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్ ఉపసర్పంచ్ పిచుక రాజు చుంచు సత్యనారాయణ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ ఎం వెంకన్న బ కార్మికుల పాల్గొన్నారు

## కలపర్రు టోల్గేట్ లో హెల్మెట్ వాడకంపై అవగాహన.

-పెదవేగి సిఐ సిహెచ్.రాజశేఖర్ పెదపాడు ఎస్ఐ ఆర్.శీను

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు




ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్, ఆదేశాలపై పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్, పెదపాడు ఎస్సై ఆర్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి రహదారి ప్రమాదాల నివారణ కొరకు కలపర్రు టోల్ గేట్ వద్ద ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేనటువంటి ద్విచక్ర వాహన దారులు హైవేలపై ప్రయాణం చేయడం చాలా ప్రమాద కరమని ఏదైనా ప్రమాదం జరిగితే అది ప్రాణానికి హాని అని తెలియజేస్తూ, హెల్మెట్ లేనటువంటి ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్లను అక్కడకక్కడే కొనుగోలు చేయించి వారికి హెల్మెట్లు ధరించడం గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చిన పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్, పెదపాడు ఎస్సై ఆర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ కారులో ప్రయాణం చేసేటటు వంటి వారు సీట్ బెల్ట్ లు తప్పక ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ల కలిగి ఉండాలన్నారు.రహదారి నియమ నిబంధనలను పాటిస్తూ గబ్యస్థానాలకు సురక్షితంగా చేరాలని మీ కొరకు మీ కుటుంబం ఎదురు చూస్తూ ఉంటుందని అశ్రద్ధ నిర్లక్ష్యం ద్వారా వాహనాలు నడిపితే మీకే కాకుండా ఎదుటి వారికి కూడా ప్రాణహాని కలుగుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడండి

## పట్టిసంలో నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పోలవరం మండలం పట్టిసం క్షేత్రంలోని శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. పట్టిసీమ మహా శివరాత్రి ఉత్సవాల నిర్వహణపై మంగళవారం పట్టిసీమలో అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ పట్టిసం ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 14వ తేదీ నుండి మూడు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవంలో సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిచ్చే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారీగా నిర్దేశించిన పనులు ఏ మేర పూర్తయింది సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. వాహన పార్కింగ్ నకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. అవసరమైన చోట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్ టిసి అదనపు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పట్టిసీమ పెర్రీ నుండి భక్తులు నది దాటేందుకు భక్తుల సంఖ్యకు తగిన విధంగా బోట్లు ఏర్పాటు చేయాలన్నారు.

అత్యవసర సేవలు అందిం చేందుకు ఎమర్జెన్సీ బోట్లను సిద్ధం చేయాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతోపాటు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని, 108, 104 సిబ్బందిని మూడు షిఫ్టుల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూడు రోజులుపాటు పట్టిసం క్షేత్రం పరిధిలో మద్యం షాపులను మూసివేసి ఉంచడంతోపాటు ఎక్కడా బయట మద్యం విక్రయాలకు తావులేకుండా గట్టి నిఘా ఉంచాలని ఎక్సైజ్ అధికారులను జేసి ఆదేశించారు. ఇసుకతెన్నులపై చలువ పందిళ్లు, స్నాన ఘట్టాల వద్ద మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకొనేందుకు నిర్మించిన తాటాకు గదులను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఐటిడిఏ పీఓ రాములు నాయక్, ఆర్డీఓ రమణ, ఆర్టీసీ ఆర్ ఎం షబ్నమ్, దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతులు కల్పించారు

### 660 మందికి జీతాలు మాత్రం మరిచారు

### తక్షణమే చెల్లించాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఏపీ రాష్ట్రవ్యాప్తంగా గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న 660 మంది గ్రామ కార్యదర్శులకు వార్డు సచివాల యాల పర్యవేక్షణ కోసం డిప్యూటీ ఎంపీడీవోల హోదాలో పదోన్నతులు కల్పించారు. ఇది జరిగి రెండు నెలలకు పైబడి అవుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన సంస్కరణలో భాగంగా ఈ పదోన్నతులు లభించినట్లు తెలుస్తోంది. అయితే పదోన్నతులు ఇచ్చారే గాని వీరందరికీ జీతాలు ఇవ్వడం మర్చిపోయారు. ఇంకా ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. పదోన్నతులు ఇచ్చిన వెంటనే జీతాలుకు సంబంధించి ఏర్పాట్లు కూడా చేయాల్సి ఉండగా జీతాలు చెల్లించడం లో జాప్యం చేయడం దురదృష్టకరమైన పలువురు విమర్శిస్తున్నట్లు తెలిసింది. కొందరికి ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు నిర్వహించడంతో వారికి మరింత భారంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సచివాలయం ఉద్యోగులు సర్వేలు, ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబించడంతో సూపర్వైజర్లు గా వచ్చిన డిప్యూటీ ఎంపీడీవోలు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొన్నట్లు తెలిసింది. ఒకవైపు జీతాలు సకాలంలో రాకపోవడం మరోవైపు సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఉన్నత అధికారులు ఒత్తిడి తో సతమతమవుతున్నట్లు తెలుస్తోంది. గ్రామపంచాయతీలో సమస్యల బెడద ఎక్కువ కావడంతో ఎంతో కొంత మానసిక ప్రశాంతతో ఉద్యోగాలు చేసుకుందామని డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతి పై సచివాలయాలకు వస్తే జీతాలు నిలిచి పోవడం, సచివాలయం ఉద్యోగుల నుంచి తలపోట్లు ఎక్కువ కావడం మరింత ఇబ్బందికరంగా మారిందని కొందరు మానసికంగా ఎవరికీ చెప్పుకోలేక బాధపడుతున్నట్లు తెలుస్తోంది. కావున ఎప్పటికైనా ఆలస్యం కాకుండా వెంటనే జీతాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవోలు కోరుతున్నారు.

## ఆదరణ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి-పోతవరప్పాడు

మండలం లోని పోతవరప్పాడు గ్రామంలో గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదరణ వృద్ధుల ఆశ్రమాన్ని నూజివీడు సబ్ కలెక్టర్ సందర్శించి, వృద్ధులకు అందచేయబడుచున్న ఆహారం, వసతులు ఇతర సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత అంశాలకు ప్రాధా న్యం ఇవ్వాలని సూచించారు. నాణ్యమైన వసతి, భోజన సదుపాయాలు నిరంతరం కొనసాగిం చాలని, వృద్ధుల మానసిక శ్రేయస్సుకు దోహదపడే కార్యక్రమాలు కూడా నిర్వహించాలని చేయాలని ఆశ్రమ నిర్వాహకులు పాల్ రమేష్‌కు సూచించారు. అనంతరం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను కూడా పరిశీలించారు.అనాధ బాలలకు మరియు ఇతర అణగారిన వర్గాలకు గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ ద్వారా సేవలందిస్తున్న సొసైటీ డైరెక్టర్ కోలేటి పాల్ రమేష్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శారద, వృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి. రామ్ కుమార్, ఆగిరిపల్లి తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐ యునెస్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నూనెలు తయారు చేసే స్థావరాలపై విజిలెన్స్ కేసులు నమోదు

- కల్తీ నూనెలు, పశువుల కొవ్వు , వ్యర్థాలు స్వాధీనశీ.
- పశువుల కొవ్వు నుంచి నూనెలు తయారు చేస్తున్నట్టుగా గుర్తింపు.
- కంపెనీ బ్రాండ్ ఉన్న డబ్బాల్లో నిల్వ ఉంచి విక్రయాలు.
- ప్రజల ఆహార భద్రతకు తీవ్ర విఘాతం.
- చుట్టుపక్కల ఉన్న హోటళ్లలో తినే చారువాలో ఎక్కువగా ఉపయోగిస్తున్నారన్న సమాచారం సేకరించి అధికారులు.
- జిల్లాలో ఆహార భద్రత అధికారులు ఏం చేస్తున్నారు.
- హోటల్లో తినుబండారులపై నిఘా శూన్యం.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా విజిలెన్స్ ఎస్పి కె.నాగేశ్వరావు కు అందిన సమాచారం మేరకు ఏలూరు శనివారంపేట, తంగేళ్లమూడి ప్రాంతాల్లో స్థానిక నివాస సముదాయాల్లో మాంస వ్యర్థాలు నుంచి కల్తీ నూనెలు తయారు చేసే స్థావరాలపై జిల్లా విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న వ్యవహారం ఒక్కసారే అధికారులు రావడంతో బట్టబయలు అయిపోయింది. నిర్వాహకులు స్థానిక కబేలాల దగ్గర నుంచి పశువుల పచ్చి కొవ్వును, సేకరించి వాటి ద్వారా నూనెలు తయారుచేసి విక్రయించే ముఠాల పై విజిలెన్స్ అధికారులు కేసులు నమోదు చేశారు. జిల్లా విజిలెన్స్ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం జంతువుల పచ్చికొవ్వును సేకరించి వాటిని కాచి కంపెనీ బ్రాండ్లు ఉన్న మంచి నూనె కాళీ టిన్నులు సేకరించి, వాటిలో నిల్వ ఉంచి విక్రయించే ముఠాను విజిలెన్స్ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఏలూరు కబేళాలో పనిచేసే బయ్యారపు జయన్న, ఎస్.కె శాకత్ ఇరువురు కలిసి మాంసం నుంచి వచ్చిన పచ్చికొవ్వును సేకరించి తన ఇంటి దగ్గర కాచి కంపెనీ బ్రాండ్లు ఉన్న ఖాళీ నుండి విక్రయిస్తున్నాడని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ గంగాభవాని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ గంగాభవాని మాట్లాడుతూ ఏలూరు పరిసర ప్రాంతాల్లో కబేళాల్లో ఉన్న పచ్చి కొవ్వును సేకరించి ఇటువంటి వ్యాపారం నిర్వహిస్తున్న వారి పైన తగిన చర్యలు తీసుకుంటామని సందర్భంగా తెలిపారు. ఏలూరు పరిసర ప్రాంతాల్లో మాంసం వ్యాపారం చేసే ప్రాంతాలను తనిఖీ చేసి వివరాలు చేపిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఇట్లా తయారు చేసిన కల్తీ నూనెను వారిపై తగిన చర్య తీసుకుంటామని తెలిపారు. కల్తీ నూనెలు తయారు చేసే విక్రయించే వారిపై తగిలి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి కల్తీ నూనెలు మానవులు తినే ఆహార పదార్థాల్లో కలపడం వల్ల అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయని తెలిపారు. కొన్ని ప్రాంతాలు జరిపిన తనిఖీలలో నిర్వాహకులు ఏలూరు ప్రాంతాల్లో అనేకమంది హోటల్ వాళ్ళు చారువా లాంటి ఆహార పదార్థాల్లో కూడా కలపడానికి ఈ కొవ్వూను వినియోగిస్తారని తెలిపినట్లు సిఐ తెలిపారు. జంతు మాంస వ్యర్థాల నుంచి నూనెలు తయారు చేసేటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జరిపిన సోదరులలో 15 లీటర్లు కలిగిన 26 లో నిలవంచిన 390 లీటర్ల నూనెను, నూనెలు తయారు చేయడానికి ఉపయోగించే పశువుల మాంస వ్యర్థాలు, నిల్వ ఉంచిన నూనెలను స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు . మానవుని ఆరోగ్యానికి ఆపాయం కలిగించేటటువంటి వాటిపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మానవుని ఆహార భద్రత సంబంధించి ఇటువంటి దూలలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆహార భద్రతకు దుష్పరిణామాలు కల్పించేటువంటివి ప్రజల నివాస ప్రాంతాల్లో అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు గుర్తిస్తే తగిన సమాచారాన్ని జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగానికి తెలియపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ డి.ప్రసాద్ కుమార్, గంగాభవాని. ఎస్ ఐ కే.నాగరాజు, ఆహారతనికి అధికారులు వెంకటరత్నం రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 4, ఫిబ్రవరి 2026


## వసంత వాడలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు.

రైతులకు ఎక్కడ ఏ సమస్య రాకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ అన్నారు. మంగళవారం ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంత వాడ గ్రామంలో జరిగిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను ఆర్డీవో అందించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్ మాట్లాడుతూ రీ సర్వే అనంతపురం సవరించిన భూమి వివరాలు క్యూ ఆర్ కోడ్ రాజ్యముతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా మండల, గ్రామస్థాయిలో రెవెన్యూ సిబ్బంది పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే.కృష్ణ జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ బత్తుల దుర్గారావు, విఆర్ఓ మురళి, గోగుంట సొసైటీ అధ్యక్షులు ఎంవిఎస్ కుటుంబ శాస్త్రి, గ్రామ తెలుగుదేశం నాయకులు, పోలుపర్తి కన్నారావు, పులవర్తి శ్రీనివాసరావు, గుండి మెడ మారుతి ప్రసాద్, గ్రామ టిడిపి అధ్యక్షులు సబ్బాని వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం వాగు డైవర్షన్ బ్రిడ్జ్ పనులకు శ్రీకారం



ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అన్నవరం వాగుపై డైవర్షన్ బ్రిడ్జ్ లేకపోవడంతో సుమారు 30కు పైగా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి చొరవతో సుమారు ఒక కోటి రూపాయల వ్యయంతో డైవర్షన్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆదివాసీ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి డైవర్షన్ బ్రిడ్జ్‌కు మంజూరు తీసుకువచ్చిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, రంపచోడవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధు, వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరకా సూర్యప్రకాశ్ రావు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సవలం రాజేంద్రప్రసాద్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గోలి సత్తిబాబు, నాయకులు మామిడి రాజు, పెడపెట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఉత్తర్వులు జారీచేసిన కూటమి ప్రభుత్వం
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.105 కోట్లు మంజూరు
- ఈ నిధులతో బీసీ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధి
- బీసీ బిడ్డలకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్యే లక్ష్యం
- నేడు సీఎం చంద్రబాబుతో బీసీ సంక్షేమ శాఖపై సమీక్ష : మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్య అందించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరు చేశామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. రాజధాని అమరావతి రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మరికొద్ది రోజుల్లో 2026–27 బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టబోతున్న పథకాలు, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధులు రాబట్టడంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, 2025–26కు సంబంధించి రూ.20 కోట్ల మేర సాస్కి నిధులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేసిందన్నారు. ఈ నిధులను రాష్ట్రంలో 238 హాస్టళ్లలో మరమ్మతులకు వినియోగించనున్నట్లు తెలిపారు. రెండు నెలల కిందట రూ.60 కోట్ల సాస్కి నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలోనూ రూ.25 కోట్లను హాస్టళ్ల మరమ్మతుల కోసం విడుదల చేశామని, ఇలా ఏడాదిలో రూ.105 కోట్లను హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి వెచ్చించామన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ రుచికరంగా అందించాలనే ఉద్దేశంతో ఇటీవల కుక్ లు, కమాటీలను నియమించామన్నారు. సన్న బియ్యంతో బీసీ బిడ్డలకు రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు. బీసీ విద్యార్థులకు ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**నేడు సీఎం చంద్రబాబుతో సమీక్షా సమావేశం**

రాబోయే బడ్జెట్ నేపథ్యంలో సీఎం చంద్రబాబుతో బీసీ సంక్షేమ శాఖ పరిధిలో పథకాల అమలు, అభివృద్ధి పనులపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో బీసీల అభ్యున్నతికి అవసరమైన నిధులు రాబట్టడానికి కృషి చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో నెల రోజుల సమయం ఉందని, ఈ ఏడాది నిధుల విడుదల విషయమై సీఎం చంద్రబాబుకు వివరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బీసీ సంక్షేమానికి అమలు చేసిన పథకాలను, బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు వివరించనున్నట్లు తెలిపారు.

## వైసిపి పార్టీని ఆ ఏడుకొండలు వాడు కూడా క్షమించడు

### శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

ఆ ఏడుకొండలవాడు వైసిపి పార్టీని క్షమించడని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. బర్రింకలపాడు పార్టీ కార్యాలయంలో టిటిడి తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన కల్తీ నెయ్యి ఘటనను డైవర్ట్ చేయాలనే ఉద్దేశంతో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీవ్రంగా విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఒక్క చుక్క పాలు కూడా ఉపయోగించకుండా, సిండిగేట్ పాలతో నెయ్యి తయారు చేసి స్వామివారి ప్రసాదాల్లో ఉపయోగించడం ద్వారా హిందువుల



మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారని ఆయన ఆరోపించారు. డబ్బు సంపాదనే లక్ష్యంగా ప్రజల విశ్వాసాన్ని, హిందువుల ఆధ్యాత్మిక భావాలను తాకట్టు పెట్టే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరించిందని అన్నారు. తమ తప్పులను దాచి పెట్టేందుకు, వారు చేసిన అపరాధాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై మోపేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అంశంపై సిట్ ఇచ్చిన నివేదికను ప్రజల్లోకి, ముఖ్యంగా హిందువుల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నెయ్యిలో కల్తీ జరిగిందని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి నిజాలు వెల్లడిస్తుంటే, కొందరు నాయకులు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని విమర్శించారు. మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ఈ పార్టీ యొక్క ప్రమాదకర ఆలోచనలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు మా సాయిశక్తుల కృషి చేస్తామని తెలిపారు. కల్తీ నెయ్యి అంశంపై హిందువులందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడి, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా శిక్ష పడే వరకు ఉద్యమం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## లొల్ల గ్రామ చెట్టు-పట్టా లబ్ధిదారుల కొబ్బరి చెట్లకు రక్షణ కల్పించాలి



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలోని ఇరిగేషన్ కాలువ గట్టుపై 1987--88 సంవత్సరంలో చెట్టు-పట్టా పథకం కింద దళిత లబ్ధిదారులకు మంజూరు చేసిన కొబ్బరి చెట్లకు తగిన రక్షణ కల్పించాలని లబ్ధిదారులు కోరారు. ఈ మేరకు తమ వివరాలను మంగళవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రంలో సమర్పించారు. ప్రభుత్వం జీవనోపాధి కల్పన లక్ష్యంగా ఎనిమిది మంది దళిత లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 60 కొబ్బరి మొక్కల చొప్పున మంజూరు చేసిందని, ఈ మొక్కలు ద్వారానే తమ కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని, ప్రస్తుతం వాటి సంరక్షణకు ప్రభుత్వ పరంగా చర్యలు అవసరమని లబ్ధిదారులు తెలిపారు. చెట్టు-పట్టా లబ్ధిదారులుగా దువ్వ స్వామయ్య, రాయి నాగేష్, గాలంకి నాగేశ్వరరావు, తానేటి అమృతరావు (మరణించారు) వారసుడు తానేటి విజయ మనోహర్, గాలంకి పేద సుబ్బారావు (మరణించారు) వారసురాలు గాలంకి నాగమణి, సవరపు యోసేబు, పసల కొండమ్మ, దిగుమర్తి మేరి ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చిన చెట్టు పట్టాల పరిరక్షణకు చర్యలు తీసుకుని, తమ జీవనాధారమైన కొబ్బరి చెట్లుకు భద్రత కల్పించాలని లబ్ధిదారులు అధికారులను కోరారు.

## ఐసిడిఎస్ బడ్జెట్ పెంచి అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు

బడ్జెట్ పెంచి అంగన్వాడీలకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చట్టం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నాడు ఐసిడిఎస్ కి బడ్జెట్ పెంచాలని అంగన్వా డీలు సిఐటియు ఆధ్వర్యంలో ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సాయి కిరణ్ మాట్లాడుతూ 2026- 27 కేంద్ర బడ్జెట్ లో 26 లక్షల మంది అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ సహా దాదాపు ఒక కోటి మంది స్కీం వర్కర్లు దుస్థితి మరియు హక్కులపై మాట్లాడకపోవడం అన్యాయం ఐసిడిఎస్ ఇతర స్కీం వర్కర్లకు ప్రాథమిక సేవలు పథకాలను మౌలిక సదుపాయాలు




మరియు సేవల నాణ్యత పై బడ్జెట్ మౌనంగా ఉందని అన్నారు కేటాయింపులలో ఎటువంటి పరుగదలు లేదని బడ్జెట్ మరియు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు కార్మిక చట్టాల ద్వారా అన్ని కార్మికులకు కనీస వేతనాలు అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న భారత ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు నేలకు కేవలం 2700 రూపాయలుమరియు అంగన్వాడి సహాయకులకు నెలకు 1350 రూపాయలు వేతనంగా చెల్లిస్తుంది. 2022లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా ప్రభుత్వ ఇంకా అమలు చేయలేదు అయితే అంగన్వాడీలు ఉద్యోగులకు కూడా గ్రాట్యుటీ మంజూరు చేస్తున్నట్లు చెప్పి బడ్జెట్ కేటాయింపులు లేవని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఐసిడిఎస్ కి బడ్జెట్ పెంచి అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలని అంగన్వాడి సమస్యలు అన్ని పరిష్కరించాలని లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ ధర్నాలో ప్రాజెక్టు అధ్యక్షులు కే నాగలక్ష్మి కార్యదర్శి లత ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పి వెంకటేశ్వర్లు అంగన్వాడీలు అన్నపూర్ణ మంగ వరలక్ష్మి పున్నమ్మ లక్ష్మి సుజాత జ్యోతి శ్యామల తదితరులు పాల్గొన్నారుద.

## వైభవంగా ముగిసిన శ్రీ భీమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు

- చివరిరోజు భక్తులతో కిటకిటలాడిన వేదిక ప్రాంగణం.
- వైభవంగా భీమేశ్వర స్వామి వారి శ్రీ పుష్పోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

పంచారామ క్షేత్రాలలో రెండవ క్షేత్రంగా, త్రిలింగ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన, అష్టదశ శక్తిపీఠాలలో 12వ శక్తిపీఠంగా వెలుగొందుతున్న దక్షిణ కాశి ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలలో భాగంగా కళ్యాణ వేదిక వద్ద శ్రీ పుష్పోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏక కాలంలో శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామి వార్ల, లక్ష్మీ సమేత నారాయణ స్వామి వార్ల, చండికా సమేత సుర్యేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు దేవస్థానం బ్రహ్మ దేవులపల్లి ఫణి రామకృష్ణ, ఆలయ అర్చకులు, వైదిక సిబ్బంది మంత్రోచ్చారణలతో మంగళవారం రాత్రి 7.05 ని.లకు ఏర్పాటు చేసిన శ్రీ పుష్పోత్సవ కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. దీంతో వారంరోజుల పాటు జరిగిన శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవ కార్యాక్రమాలు అత్యంత వైభవంగా ముగిసాయి.

మంగళవారం స్వామి వారి పుష్పోత్సవ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు తరలిరావడంతో వేదిక ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నయ్య పేట గ్రామానికి చెందిన, కాకినాడ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తాడాల వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి) దంపతులు అల్పాహార ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ వార్షిక ఉత్సవాలలో ముఖ్యమైన స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి సహకరించిన భక్తులకు, పోలీసు సిబ్బందికి, గ్రామస్తులకు, అర్చకులకు, వైదిక సిబ్బందికి, పండితులకు, ఆలయ సిబ్బందికి ఆలయ సహాయ కమిషనర్, ఈఓ అల్లు వెంకట దుర్గా భవాని కృతజ్ఞతలు తెలియజేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయితే టీడీపీ పార్టీ క్రింద స్థాయి నుండి పటిష్టమవుతుందని, దాని కోసం, ఎమ్మెల్యే ఎన్నికల్లోపని చేసినట్లే స్థానిక ఎన్నికల్లో కలిసి పనిచేయలని నియోజకవర్గ టీడీపీ నాయకులు పెండ్యాల అచ్చిబాబు టీడీపీ కేడర్ ను కోరారు. తాళ్లపూడి లో టీడీపీ కార్యకర్తలతో మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి అచ్చిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ ఈ దఫా మరో సారి ఎన్డీయే ప్రభుత్వం వస్తే నే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు కూడా నియోజక అభివృద్ధికి అవసరమైన అన్ని ఆలోచనలు చేస్తున్నారని, టీడీపీ లో ఉన్న



వారందరు విభేదాలకు అవకాశం లేకుండా పని చేస్తే నే వైకాపా కుయుక్తులను ఎదుర్కోగలం అని ఆయన అన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమని రామకృష్ణ సమావేశాన్ని నిర్వహించ గా, పలువురు నాయకులు మాట్లాడారు. కొవ్వూరు ఏ.ఎం.సి నాదెళ్ల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రం లో వైకాపా అరాచకాల ను వాట్సాప్, సోషల్ మీడియా లో త్రిప్పి కొట్టాలని టీడీపీ వర్గియులకు సూచించారు. ద్వి సభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతున్నాయని, సమస్యలుంటే సర్దుబాటు చేసుకోవాలని అన్నారు. సీనియర్ నాయకులు కైగాల శ్రీను మాట్లాడుతూ వైకాపా పరిపాలనలో వెనుకబడ్డ రాష్ట్రం చంద్రబాబు నాయుడు పరిపాలన లో ముందుకు వెళుతోందన్న విషయాన్ని గుర్తించి ఇంకా కష్టపడి పనిచేయాలని అన్నారు. మాజీ ఎంపిటిసి రేకపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ అచ్చిబాబు నేతృత్వం లో నియోజక వర్గాన్ని ముందుకు నడిచేందుకు కృషి చేయాలని అన్నారు. యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర మాట్లాడుతూ, కార్యకర్తలంతా మునుపటి కంటే ఉత్సాహం తో స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం వైపు సాగాలని పిలుపునిచ్చారు. కొవ్వూరు వైస్ ఏ.ఎం.సి రేకపల్లి మంగా మణి, పైడిమెట్ట ఎత్తిపోతల అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీ రామచంద్రమూర్తి, మండలం లోని పలు గ్రామాల టీడీపీ నాయకులు, గ్రామ కమిటీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయి

### ఆప్కాబ్ వైస్ చైర్మన్ కె. రంగారావు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టిని సాధించాలని ఆప్ కబ్ వైస్ చైర్మన్ కే రంగారావు సూచించారు. మంగళవారం ఏలేరు జలాశయం లోని నాలుగు లక్షల నలభై వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు ఏలేరు జలాశయం 5936 హెక్టార్ల విస్తీర్ణంతో ఐదు మండలాలకు విస్తరించి ఉందన్నారు. దీని క్యాచ్ మెంట్ ఏరియా ల్ 2,23,200 హెక్టార్లు వైశాల్యం కలిగి ఉందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా బీసీ మత్స్యకారులకు 40 శాతం సబ్సిడీతో నాలుగు లక్షల 40 వేల మేలు జాతి నాణ్యమైన కట్ల, రాగండి, మ్రగాల వంటి చాప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ చేప పిల్లలు విడుదలతో మత్స్యకారులకు మస్తు సంపదని సమకూర్చడం ద్వారా వారి ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. ఏలూరు ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 400 మంది అనుమతి పొందిన మత్స్యకారు కుటుంబాలు జీవనోపాధి పొందుతున్న అన్నారు ఏలేరు జలాశయం పరిసర ప్రాంతాలకు మంచి నాణ్యమైన ప్రోటీన్లు అధికంగా గల సిద్ధంగా పెరిగే చేప పిల్లలను ఆహారంగా అందించవచ్చని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేదికపై జిల్లా మత్స్యశాఖ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొని మత్స్యకారులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వ ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం



జరుగుతుందని దీనిలో ప్రధానంగా వేట సమయములో ప్రమాదవశాత్తు మృత్యువాత పడిన మత్స్యకారులకు బీమా సదుపాయం కల్పించడం ద్వారా వారి కుటుంబాలకి కేంద్రప్రభుత్వం ఐదు లక్షల బీమా సౌకర్యం చెల్లించగా రాష్ట్ర ప్రభుత్వం మరో ఐదు లక్షలు ఇస్తుందన్నారు. అలాగే మత్స్యకారులు వేటకు వినియోగించే మరుబోట్లు 40,60 శాతం సబ్సిడీతో మరో బోర్డులు వలలు వంటివి అందించడం జరుగుతుందన్నారు. అలాగే వ్యాపారాలకు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మత్స్య సంపదని తరలించేందుకు అవసరమయ్యే వాహనాలను ప్రభుత్వము ద్వారా పొందుతున్నారు. ఆటోలు వ్యాన్లు, మోపెడ్ బళ్ళు వంటి వాహనాలను సబ్సిడీపై పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ చైర్మన్ బసవ వీరబాబు, మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి ఉపాధ్యక్షులు చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు పసలసూరిబాబు, సీనియర్ నాయకులు అలకరాజు, నూకతాటి ఈశ్వరరావు, పెంటపాడు శ్రీధర్, సూదిబాబులు పెంటకోట సత్తిబాబు, ప్రత్యేక పర్యవేక్షణ అధికారి నాగయ్య, ఏడి లావణ్య తదితరులు పాల్గొన్నారు.